ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -124 పేజీలు - 15 వెల - 03/- శనివారం16 ఆగస్టు 2025

# మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యమే లక్ష్యం

## స్త్రీశక్తి పథకానికి జెండా ఊపిన సీఎం చంద్రబాబు

### సూపర్ సిక్స్ ..సూపర్ హిట్

హామీలన్నీ అమలు చేస్తున్నాం

అడబిడ్డల గౌరవం పెంచేలా చర్యలు

ఉచిత బస్సుతో మహిళలు ఎక్కడైనా ప్రయాణించే వీలు



విజయవాడ,**ఆగస్టు 15(, రిపబ్లిక్ న్యూస్)**
'సూపర్ సిక్స్' హామీల్లో భాగంగా ఏపీలో కూటమి ప్రభుత్వం మరో కీలక హామీని నెరవేర్చింది. విజయవాడలోని పండిట్ నెహ్రూ బస్టాండ్ వద్ద ఏర్పాటు- చేసిన కార్యక్రమంలో 'స్త్రీశక్తి' పథకాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించారు. విజయవాడలో స్త్రీ శక్తి పథకంలో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణాన్ని సీఎం చంద్రబాబు జెండా ఊపి ప్రారంభించే ముందు మాట్లాడారు. మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యమే తమ లక్ష్యమన్నారు. ఆడబిడ్డల గౌరవం పెంచేందుకు ఎన్డీయే ప్రభుత్వం పని చేస్తోందని స్పష్టం చేశారు. ఆడబిడ్డలకు మంచి చేశామనే తృప్తి కలుగుతోందన్నారు. రాష్ట్రమంతా మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చని చెప్పారు. మిగతాది 2లో...

# దేశ రక్షణకు 'సుదర్శన చక్రం'



- ఎర్రకోట నుంచి ప్రధాని మోదీ ప్రకటన
- 2035 నాటికి అత్యాధునిక ఆయుధ వ్యవస్థ అభివృద్ధి లక్ష్యం
- కీలక ప్రాంతాలకు పటిష్ఠమైన భద్రతా కవచం ఏర్పాటు
- శ్రీకృష్ణుడి ఆయుధం స్ఫూర్తితో ఈ మిషన్‌కు నామకరణం
- యువతకు పిఎం వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన
- దీపావళి నుంచి జిఎస్టీ సవరణలు అమలు
- ఎర్రకోటపై జెండా ఆవిష్కరించి..ప్రసంగించిన ప్రధాని మోడీ

2లో.



# ట్రంప్-పుతిన్ సమావేశం..

2లో.

## కనీవినీ ఎరుగని భద్రత!

ట్రంప్-పుతిన్ కీలక భేటీకి వేదికగా అలస్కా

వారం రోజుల వ్యవధిలోనే హడావుడిగా ఏర్పాట్లు

ఒకరికి మించి ఒకరు.. అమెరికా-రష్యా ఏజెంట్ల మధ్య నువ్వానేనా అన్నట్టు ఏర్పాట్లు

# గుడ్ గవర్నెన్స్‌తో పట్టాలపైకెక్కిస్తున్నాం

- ఎగువ నుంచి వరదను,బురదను భరిస్తున్నాం
- వృధానీటిని వాడుకుంటే తప్పేంటి
- రాయలసీమను సస్యశ్యామలం చేస్తాం
- బనకచర్లతో ఎవరికీ నష్టం లేదన్న చంద్రబాబు
- రాష్ట్రాన్ని పునర్నిర్మించాలనే ఏకైక లక్ష్యం
- ఎపికి పెట్టుబడుల వెల్లువ

విజయవాడ,**ఆగస్టు 15(, రిపబ్లిక్ న్యూస్)** : గత వైకాపా ప్రభుత్వం ఏపీ బ్రాండ్‌ను నాశనం చేసింది. వ్యవస్థను నిర్వీర్యం చేసింది. దీంతో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి పోయింది. రూ.10 లక్షల కోట్ల అప్పులు, బకాయిలతో ఆర్థిక విధ్వంసం చేశారు. ఆ ఐదేళ్లు ఎక్కడా అభివృద్ధి జరగలేదని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు.మిగతాది 2లో...



# రాజ్‌భవన్‌లో ఎట్ హోమ్..

## హాజరైన సీఎం, డిప్యూటీ సీఎం దంపతులు



విజయవాడ, ఆగస్టు 15: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విజయవాడలోని రాజ్ భవన్‌లో గురువారం నాడు ఎట్ హోమ్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, భువనేశ్వరి దంపతులు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తోపాటు ఆయన భార్య అన్నా లేజినోవా దంపతులు హాజరయ్యారుమిగతాది 2లో...

# మళ్లీ మూడు రోజుల పాటు వర్షాలు..



విశాఖపట్నం, ఆగస్టు 15: బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. అది దక్షిణ ఒడిశా, ఉత్తర కోస్తా తీరాలు, వాయువ్య, పశ్చిమ మధ్య బంగాళాఖాతం ఆనుకుని ఉన్న ప్రాంతాలలో కొనసాగుతోందని విశాఖపట్నం తుఫాన్ హెచ్చరిక కేంద్రం అధికారి నాగభూషణం వెల్లడించారు. వీటి ప్రభావంతో రాగల మూడు రోజులు రాష్ట్రంలో తేలికపాటి నుంచి ఒక మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. అయితే శుక్రవారం శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి జిల్లాల్లో ఒకటి రెండు చోట్ల భారీ వర్షాలు పడే అవకాశముందని చెప్పారు. ఈ నేపథ్యంలో తీరం వెంబడి గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని పేర్కొన్నారు. అలాగే కోస్తా తీర ప్రాంతంలోని అన్ని ప్రధాన పోర్టులలో మూడవ నెంబర్ ప్రమాద హెచ్చరిక ఇప్పటికే జారీ చేశారని వివరించారు. చేపల వేటకు సముద్రంలోకి వెళ్లవద్దంటూ మత్స్యకారులకు సూచించారు.

# నీటి వాటాలలో రాజీలేదు

- కృష్ణ,గోదావరి జలాలను పూర్తిగా వినియోగిస్తాం
- హైడ్రాతోనే హైదరాబాద్‌కు రక్షణ
- కాళేశ్వరంతో అప్పలకుప్ప చేసిన గత ప్రభుత్వం
- గోల్కొండ నుంచి సిఎం రేవంత్ ప్రసంగం

హైదరాబాద్,**ఆగస్టు 15(, రిపబ్లిక్ న్యూస్)**
కృష్ణా గోదావరి జలాల్లో మన వాటాల సాధనలో రాజీ పడబోమని సిఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గత పాలకుల నిర్లక్ష్యంతో జరిగిన నష్టాన్ని భర్తీ చేస్తూనే.. శాశ్వత హక్కుల సాధనలో విజయం సాధించేలా ప్రభుత్వం వ్యూహాత్మక ప్రణాళికతో పని చేస్తుందన్నారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా గోల్కొండ కోటలో జాతీయ పతాకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు రావాల్సిన వాటా విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.మిగతాది 2లో...





# గెలిస్తే న్యాయం.. ఓడిపోతే అన్యాయమా?

- ఆంధ్రప్రదేశ్ కు అది డార్క్ సమయం.. వైసీపీ పాలనపై పవన్ విమర్శ
- కాకినాడలో స్వాతంత్ర్య దినోత్సవంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం
- స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో కూటమి పాలన
- వైసీపీ హయాంలో గొంతెత్తితే దాడులు జరిగేవని ఆరోపణ

2లో.

# గుడ్ గవర్నెన్స్‌తో పట్టాలపైకెక్కిస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)
అవకతవకలు వెలుగుచూస్తున్నాయి. పోలవరం నిలిచిపోయింది. అవరావతి ఆగిపోయింది. పెట్టుబడులు తరలిపోయాయని అన్నారు. విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జాతీయజెండాను ఆవిష్కరించారు.పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ... 2014లో ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత నవ్యాంధ్రప్రదేశ్‌కు మొదటి ముఖ్యమంత్రిగా ప్రజలు తనకు అవకాశం కల్పించారని చంద్రబాబు తెలిపారు. అనుభవం, ప్రజల సహకారంతో కష్టపడి దేశంలో టాప్ 3 రాష్ట్రాల్లో ఒకటిగా ఏపీని నిలిపామన్నారు. 019లో వచ్చిన ప్రభుత్వం 5 సంవత్సరాల పాటు– రాష్ట్రాన్ని విధ్వంసం చేసింది. 2024 ఎన్నికల్లో ప్రజలు గెలవాలి, రాష్ట్రం నిలవాలి అనే ఎన్డీయే నినాదాన్ని ప్రజలు నమ్మి చరిత్రాత్మక తీర్పునిచ్చారు. నిశ్శబ్ద విప్లవాన్ని సృష్టించారు. 94 శాతం ÷–స్ట్రైక్ రేట్, 57 శాతం ఓట్ షేర్‌తో కూటమిని దీవించారు. రాష్ట్రాన్ని పునర్నిర్మించాలనే ఏకైక లక్ష్యంతో పాలన ప్రారంభించాం. మేం అధికారాన్ని చేపట్టిన ఏడాదిలో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా, భవిష్యత్తుకు బాటలు వేసేలా పని చేశాం. తొలి సంతకం నుంచి సుపరిపాలన వైపు అడుగు వేశాం. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో సాగిన ఏడాది పాలన ఎంతో సంతృప్తిని ఇచ్చింది. ప్రజల మద్దతు, మా సంకల్పం, దేవుడి దయతో విధ్వంసం నుంచి వికాసం వైపు ప్రయాణం చేస్తున్నాం. నేను ఈరోజు సవినయంగా, సగర్వంగా చెబుతున్నా కూటమి ప్రభుత్వంలో సంక్షేమానికి సాటి లేదు.. అభివృద్ధికి అడ్డు లేదు.. సుపరిపాలనకు పోటీలేదు. ఇది రికార్డు.. ఇదే ఆల్–టైమ్ రికార్డు అని మరోసారి చెబుతున్నా. కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వం. బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి రూ.వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం అని అన్నారు. పేదల సేవలో' కార్యక్రమంలో భాగంగా 64 లక్షల మందికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందించాం. పంద్రాగస్టు వేడుకల్లో బనకచర్లపై సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. బనకచర్లతో ఏ రాష్ట్రానికీ అన్యాయం జరగదని స్పష్టం చేశారు. బనకచర్లపై ఎవరూ అభ్యంతరం చెప్పాల్సిన అవసరం లేదని.. సముద్రంలోకి వృథాగా పోయే నీటినే వాడుకుంటాం అని అన్నారు. విజయవాడలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లోమాట్లాడుత..ఎగువ రాష్ట్రాల వరద నీటితో నష్టాలనూ భరిస్తున్నామని.. అదే వరద నీటిని వాడుకుంటామంటే అభ్యంతరమేంటి? అని పరోక్షంగా తెలంగాణ సర్కార్‌కు ప్రశ్నను సంధించారు. వరదను భరించాలి కానీ ఆ నీటిని వాడుకోవద్దా? అని నిలదీశారు. కాగా రాయలసీమను నీటితో



సశ్యశామలంగా చేసేందుకు బనకచర్ల ప్రాజెక్ట్ ను నిర్మిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. అయితే దీనికి తెలంగాణ సర్కార్ నో చెప్పడంతో వివాదం రాజుకుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తలపెట్టిన బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ–ఆంధప్రదేశ్ రాష్ట్రాల మధ్య వివాదం నడుస్తూనే ఉంది.. అయితే, స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు సీఎం చంద్రబాబు నాయుడు.. బనకచర్లతో ఎవరికీ నష్టం జరగదు.. గోదావరి వృథా జలాలతో రాయలసీమను సస్యశ్యామలం చేస్తాం.. బనకచర్ల ద్వారా గోదావరి వృథా జలాలు రాయలసీమకు మళ్లించాలని నిర్ణయించాం అన్నారు.. సముద్రంలోకి వృథాగా పోయే నీటినే వినియోగిస్తాం.. ఎవరూ అభ్యంతరం చెప్పాల్సిన అవసరం లేదన్నారు.. సముద్రంలోకి వృథా అవుతున్న నీటిని బనకచర్ల ప్రాజెక్ట్ ద్వారా వినియోగించుకుంటే తెలంగాణకి అభ్యంతరం ఏంటని ప్రశ్నించారు. వరదలు వచ్చినప్పుడు ఎగువ రాష్ట్రాలు నీటిని విడుదల చేస్తే కష్టనష్టాలు భరిస్తున్నాం. దిగువ రాష్ట్రంగా అదే వరద నీటిని వాడుకుంటామంటే అభ్యంతరాలెందుకు? 2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తాం.
2027 డిసెంబర్ నాటికి పోలవరం పూర్తిచేసి జాతికి అంకితం చేస్తామని చెప్పారు. రాయలసీమలో సాగునీరు అందించే ఐకాపై గత ప్రభుత్వ నాటకం ఆడిందని మండిపడ్డారు. తాము అధికారంలోకి రాగానే 3,850 క్యూసెక్కుల నీటిని విడుదల చేశామన్నారు. వెలిగొండ ప్రాజెక్టుకు ప్రాధాన్యం ఇస్తూ 2026 జులై నాటికి నీరు ఇస్తామని తెలిపారు. రాయలసీమను సస్యశ్యామలం చేసేందుకు పోలవరం నుంచి బనకచర్లకు నీరు అందిస్తాం అని ప్రకటన చేశారు. మిగులు జలాలను, వరద నీటిని ఉపయోగించుకుంటామని.. వరదను బరించాలి అయితే వాటిని వాడకూడదు అంటే ఎలా అని ప్రశ్నించారు. 785టిఎంసి నీళ్లు వివిధ రిజర్వాయర్ లలో నిల్వ ఉన్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రూ.12,157 కోట్ల నిధులు విడుదల చేసింది. నిధుల విడుదలతో సకాలంలో పనులకు కేంద్రం సహకరించింది. 2028 నాటికి 'జల జీవన్ మిషన్' కింద ప్రతి గడపకు సురక్షిత తాగునీరు అందిస్తాం. గ్రామీణ ప్రాంతాల్లో 4 వేల కి.మీ సీసీ రోడ్లు, 250 కి.మీ బీటీ– రోడ్లు నిర్మించాం. ఆరోగ్యాంధ్రప్రదేశ్ విధానంతో వైద్య శాఖను తీర్చిదిద్దాం. సీఎం సహాయనిధి నుంచి ఇప్పటి వరకూ రూ.552 కోట్లు– అందించాం. భవన నిర్మాణాలకు అనుమతులు సులభతరం చేశాం. వంద గజాల్లోపు స్థలాల్లో ఎలాంటి బిల్డింగ్ ప్లాన్ లేకుండానే ఇంటి నిర్మాణలకు అవకాశం కల్పించాం అని అన్నారు.

# అడబిడ్డల గౌరవం పెంచేలా చర్యలు






(మొదటి పేజీ తరువాయి)ఈ పథకం ద్వారా 2.64 కోట్ల మంది మహిళలకు లబ్ధి చేకూరుతుందన్నారు. ప్రజల ఆశీర్వాదం ఉన్నంత కాలం దూసుకెళ్తామన్నారు. ఈరోజు గర్వంగా చెబుతున్నా సూపర్ సిక్స్.. సూపర్ హిట్ అయ్యింది. రాష్ట్ర పునర్నిర్మాణం దిశగా వేగంగా అడుగులు వేస్తున్నాం. వైకాపా పాలనలో ప్రజలు ఐదేళ్ల పాటు–నవ్వడమే మరిచిపోయారు. ఇంటా, బయట ప్రజలకు ఆనందం లేకుండా పోయింది. ఆడ బిడ్డలకు మహర్దశ వచ్చే వరకు అండగా ఉంటాం అన్నారు. స్వాతంత్య్ర దినోత్సవం రోజు స్త్రీ శక్తి పథకానికి శ్రీకారం చుట్టాం. మహిళలకు మేలు చేస్తున్నామన్న తృప్తి కలుగుతోంది. రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పించాం. మహిళా సాధికారిత కోసమే డ్వాక్రా, మెప్మా సంఘాలు ఏర్పాటు– చేశాం. ఆర్టీసీ కండక్టర్లుగా తొలుత మహిళలను తీసుకున్నది మేమే. మహిళలు త్వరలో ఆర్టీసీ డ్రైవర్లుగా కూడా రావాలని కోరుకుంటున్నామని అన్నారు. ఉచిత బస్సు వల్ల 2.62 కోట్ల మంది మహిళలకు లబ్ధి కలుగుతుంది. రాష్ట్రంలో 64 లక్షల మందికి పింఛను ఇస్తున్నాం. ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి 'తల్లికి వందనం' ఇస్తున్నాం. ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నాం. మనసుంటే మార్గం ఉంటుందని నిరూపించామని సీఎం చంద్రబాబు అన్నారు. విద్య, వైద్యం, ఉద్యోగం, వ్యాపారం, ఆలయ దర్శనం.. ఇలా ఏ పనిమీద అయినా మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఇకపై ఉచితంగా ప్రయాణించవచ్చు. ఐదు రకాల బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించే స్త్రీశక్తి పథకం ఇవాళ్టి నుంచి అమల్లోకి వచ్చిందన్నారు. స్త్రీశక్తి పథకం..పేద, దిగువ మధ్యతరగతి, మధ్యతరగతి కుటు–ంబాలకు ఆర్థికంగా మేలు చేయనుంది. నిత్యం ఉద్యోగాలు, ఉపాధి నిమిత్తం బస్సుల్లో రాకపోకలు జరిపే మహిళలకు ఇకపై ఛార్జీల భారం ఉండదు. ఇంటర్మీడియట్ నుంచి ఉన్నత విద్య వరకు చదువుకునే విద్యార్థినులు బస్ పాస్‌లు కొనాల్సిన అవసరం లేకుండానే బస్సుల్లో రాకపోకలు సాగించవచ్చు. మహిళా రైతులు, వ్యాపారులు, కూలీ చేసుకునేవారు.. తమ గ్రామాల నుంచి దగ్గరలోని పట్టణాలకు ఉచితంగా ప్రయాణించడం ద్వారా ఛార్జీల రూపంలో ఖర్చు మిగులుతుంది. తిరుపతి, అన్నవరం, శ్రీశైలం, సింహాచలం, ద్వారకాతిరుమల, శ్రీకాళహస్తి. విజయవాడ కనకదుర్గమ్మ వంటి ప్రధాన ఆలయాలకు వెళ్లాలనుకున్నా బస్‌ఛార్జీల భారం కారణంగా వెళ్లలేనివారే అధికం. ఇకపై ఇటు–వంటి కుటు–ంబాల్లో మహిళలకు బస్‌ఛార్జీల భారం లేకపోవడంతో.. తక్కువ ఖర్చుతో ఆలయాలకు వెళ్లివచ్చేందుకు అవకాశం ఏర్పడుతోంది. మొత్తంగా స్త్రీశక్తి పథకం ద్వారా ఒక్కో కుటుంబానికి నెలకు సగటున రూ.4 వేల వరకు ఆర్థికంగా మేలు కలుగుతుందని అంచనా. ఐదు రకాల బస్సుల్లో శుక్రవారం సాయంత్రం నుంచి స్త్రీశక్తి పథకం అమల్లోకి వస్తుంది. అప్పటి నుంచి మహిళలకు జీరో ఫేర్ టికెట్లు– జారీచేస్తారు. మహిళలకు ఇచ్చే టికెట్లపై స్త్రీశక్తి పథకం అని ఉంటుంది. ఎక్కడి నుంచి ఎక్కడికి ప్రయాణిస్తున్నారు.. ప్రయాణ ఛార్జీ ఎంతో ఉంటుంది. ఆ సొమ్మును ప్రభుత్వం రాయితీగా ఇస్తుందని.. ప్రయాణికురాలు చెల్లించాల్సింది సున్నా అని ఉంటుంది. పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ– ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలు ఉచిత ప్రయాణం చేయవచ్చు. కార్యక్రమంలో డిప్యూటీ–సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ, ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# దేశ రక్షణకు 'సుదర్శన చక్రం'

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతినుద్దేశించి ప్రసంగించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, దేశ రక్షణ రంగంలో ఒక చరిత్రాత్మక ప్రకటన చేశారు. భవిష్యత్తులో ఎదురయ్యే ఎలాంటి ముప్పునైనా ఎదుర్కొనేందుకు 2035 నాటికి 'సుదర్శన చక్ర' పేరుతో ఒక అత్యాధునిక ఆయుధ వ్యవస్థను అభివృద్ధి చేయనున్నట్టు ఎర్రకోట వేదికగా వెల్లడించారు. ఈ శక్తిమంతమైన సాంకేతిక రక్షణ కవచం దేశంలోని అన్ని కీలక ప్రాంతాలకు పూర్తి భద్రత కల్పిస్తుందని ఆయన స్పష్టం చేశారు.శ్రీకృష్ణుడి ఆయుధమైన సుదర్శన చక్రం స్ఫూర్తితో ఈ మిషన్‌కు పేరు పెట్టినట్టు ప్రధాని తెలిపారు. ఇది భారత రక్షణ వ్యూహంలో ఒక సాహసోపేతమైన మార్పుగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. "మారుతున్న యుద్ధ తంత్రాలకు అనుగుణంగా, వచ్చే పదేళ్లలో దేశానికి ఒక పటిష్ఠమైన సుదర్శన చక్ర కవచాన్ని నిర్మించేందుకు మేము కట్టుబడి ఉన్నాము. 2035 నాటికి ఈ జాతీయ భద్రతా కవచాన్ని విస్తరించి, బలోపేతం చేసి, ఆధునికీకరిస్తాం. ఇందుకోసం దేశం 'సుదర్శన చక్ర మిషన్'ను ప్రారంభిస్తుంది" అని ప్రధాని మోదీ తన ప్రసంగంలో పేర్కొన్నారు.
ఈ మిషన్‌లో భాగంగా శత్రువుల దూకుడును అడ్డుకోవడమే కాకుండా, శక్తిమంతమైన ప్రతిదాడి చేసేందుకు వీలుగా కచ్చితమైన లక్ష్యాలను ఛేదించే వ్యవస్థ, అత్యాధునిక ఆయుధ సంపత్తిని సమకూర్చుకోనున్నట్టు ఆయన వివరించారు. రైల్వే స్టేషన్లు, ఆసుపత్రులు, ప్రార్థనా మందిరాలతో సహా దేశవ్యాప్తంగా ఉన్న ముఖ్యమైన ప్రదేశాలన్నింటినీ ఈ జాతీయ భద్రతా కవచం కిందకు తీసుకువస్తామని తెలిపారు.గత పదేళ్లలో అభివృద్ధి చేసిన టెక్నాలజీతో 'ఆపరేషన్ సిందూర్' ద్వారా పాకిస్థాన్ నుంచి వచ్చిన క్షిపణులు, డ్రోన్ల దాడులను భారత్ సమర్థవంతంగా నిలువరించిందని ప్రధాని గుర్తుచేశారు. యుద్ధ రంగంలో టెక్నాలజీ ప్రాధాన్యం పెరుగుతున్న నేపథ్యంలో, భారత సైనిక శక్తిని నిరంతరం మెరుగుపరుస్తామని ఆయన హామీ ఇచ్చారు.

# గెలిస్తే న్యాయం.. ఓడిపోతే అన్యాయమా?

**● ఆంధ్రప్రదేశ్ కు అది డార్క్ సమయం.. వైసీపీ పాలనపై పవన్ విమర్శ**

2019 నుంచి 2024 వరకు ఆంధ్రప్రదేశ్ లో చీకటి పాలన కొనసాగిందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆరోపించారు. బ్రిటీష్ పాలన మాదిరిగా నాటి వైసీపీ పాలన సాగిందని అన్నారు. ఈ మేరకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కాకినాడలో జరిగిన వేడుకల్లో పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఎంతోమంది మహానుభావుల త్యాగఫలమే స్వాతంత్ర్యం అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు.
స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తిగా కూటమి ప్రభుత్వ పాలన కొనసాగుతోందని వివరించారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, పెట్టుబడులు రావాలన్నా శాంతి భద్రతలు బలంగా ఉండాలని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజలు ప్రశాంతంగా, నిర్భయంగా, స్వేచ్ఛగా జీవిస్తున్నారని చెప్పారు. తమ ప్రభుత్వంలో మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యత కల్పిస్తున్నామని తెలిపారు. స్త్రీ శక్తి ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం ప్రారంభించినట్లు పేర్కొన్నారు.

**గెలిస్తే న్యాయం.. ఓడిపోతే అన్యాయమా?**

ప్రతిపక్ష నాయకుల తీరు ఎన్నికల్లో గెలిచినప్పుడు ఒకలా, ఓటమి పాలైతే మరోలా ఉంటుందని పవన్ కల్యాణ్ విమర్శించారు. 'ఓడిపోతే ఓటు చోరీ అంటున్నారు.. గెలిచినప్పుడు ఒక న్యాయం.. ఓడినప్పుడు మరో న్యాయమా?' అని నిలదీశారు. గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో ఎవరైనా గొంతెత్తితే దాడులు జరిగేవని ఆరోపించారు. అవినీతికి అలవాటుపడిన వాళ్లు ఏమైనా చేస్తారు, ఎంతకైనా తెగిస్తారని పవన్ కల్యాణ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

# నీటి వాటాలలో రాజీలేదు

(మొదటి పేజీ తరువాయి)
నీటి కోసమే ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నామని కృష్ణా, గోదావరి నదుల్లో తెలంగాణ వాటాలోని ప్రతి చుక్కా నీటిని తీసుకుంటామని పేర్కొన్నారు. ఎవరి ఒత్తిడికి లొంగేది లేదు.. బెదిరేది లేదని.. కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు రావాల్సిన వాటాను తీసుకుని తీరుతామని తేల్చి చెప్పారు. 4 కోట్ల ప్రజల పక్షాన తెలంగాణ హక్కులను సాధించుకుంటామన్నారు. తెలంగాణకు నీరు ఇచ్చాకే మిగితా ఎవరి–కై–నా ఇచ్చేదన్నారు. ఎవరెన్నీ కుట్రలు చేసిన తిప్పికొట్టే బాధ్యత మాదని అన్నారు. హైదరాబాద్ తెలంగాణకు బలమని.. రాష్ట్ర రాజధానిలో సగర్వంగా మిస్ వరల్డ్ కాంపిటీషన్ నిర్వహించుకున్నామని గుర్తు చేశారు. ప్రపంచ నగరాలతో పోటీ– పడేలా హైదరాబాద్‌ను మరింత తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. తెలంగాణ గొప్పతనాన్ని ప్రపంచానికి తెలియజేయాలని.. ఇందు కోసం తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంటరీని రూపొందిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంటరీని ఈ ఏడాది డిసెంబర్ కల్లా రిలీజ్ చేసి జాతికి అంకితమిస్తామని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.లక్ష కోట్లు ఖర్చు పెట్టిన కాళేశ్వరం గోదావరిలో కలిసిపోయిందని విమర్శించారు. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రతిపక్షాలు హైడ్రాను అస్త్రంగా వాడుకుంటున్నాయని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. హైదరాబాద్ నగరంలో భారీ వర్షాలు కురుసినప్పుడు గతంలో పరిస్థితికి, ఇప్పటి పరిస్థితికి భేరీజు వేడుకోండన్నారు. ఎంత భారీ వర్షం పడినా గంటా, రెండు గంటల వ్యవధిలోనే ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించి.. వరద నీటిని మళ్లించడంలో హైడ్రా బాగా పని చేస్తోందని ప్రశంసించారు. అక్రమ నిర్మాణాల విషయంలో చర్యలు తీసుకోవడం, చెరువుల పునరుద్ధరణలో హైడ్రా సమర్థవంతంగా పని చేస్తోందన్నారు. హైడ్రా అవసరాన్ని హైదరాబాద్ గుర్తిస్తోందని, హైడ్రాను బూచిగా చూపి రాజకీయ లబ్ధి పొందాలనుకోవడం దుర్మార్గం అని విమర్శించారు. పేదలు మురికి కూపంలో జీవితాలు వెల్లదీయాలని సంకుచితంగా ఆలోచించే వాళ్లే హైడ్రాను వ్యతిరేకిస్తూ దానిని ఒక బూచిగా చూపిస్తూ పేదల్లో అలజడి సృష్టించే ప్రయత్నాలు చేస్తున్నారని సీఎం మండిపడ్డారు. ఇప్పటి వరకు హైడ్రా 13 పార్కులు, 20 సరస్సులను ఆక్రమణల నుంచి రక్షించింది. అంబర్ పేట బతుకమ్మ కుంటను పునరుద్ధరించింది. 30 వేల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను కాపాడింది. ఈరోజు సామాన్య ప్రజలు హైడ్రాకు పాలాభిషేకం చేస్తున్నారు. మేం అధికారం చేపట్టే నాటికి వారసత్వంగా 8 లక్షల 21 వేల 651 కోట్ల అప్పులు, బకాయిలుగా మిగిల్చి వెళ్లారు. దీనిలో 6 లక్షల 71 వేల 757 కోట్ల అప్పులు.. ఉద్యోగుల, ఇతర పథకాలకు సంబంధించిన బకాయిలు 40 వేల 154 కోట్లు–. ఎస్సీ, ఎస్టీ సబ్ ఎ÷–లాన్, సింగరేణి, విద్యుత్ ఇతర విభాగాలకు చెల్లించాల్సిన బకాయిలు లక్షా 9 వేల 740 కోట్లు–. గత పాలకులు చేసిన అప్పును సర్వీస్ చేయడానికి ఇప్పటి దాకా అసలు రూపేణా లక్షా 32 వేల 498 కోట్లు–, వడ్డీలకు 88 వేల 178 కోట్లు– అలిసి మొత్తం 2 లక్షల 20 వేల 676 కోట్ల డేట్ సర్వీసింగ్ చేశాం' అని సీఎం చెప్పారు.

# రాజ్‌భవన్‌లో ఎట్ హోమ్.

.(మొదటి పేజీ తరువాయి)
అలాగే ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేష్‌తోపాటు పలువురు మంత్రులు పాల్గొన్నారు. పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతోపాటు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్.. అతిథుల వద్దకు స్వయంగా వెళ్లి వారిని ఆత్మీయంగా పలకరించారు.



# ట్రంప్-పుతిన్ సమావేశం..

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య శుక్రవారం జరగనున్న అత్యంత కీలక సమావేశానికి అలస్కాలోని యాంకరేజ్ నగరం వేదికైంది. కేవలం వారం రోజుల వ్యవధిలోనే ఈ భేటీని ప్రకటించడంతో ఏర్పాట్ల కోసం అమెరికా అధికారులు యుద్ధప్రాతిపదికన పనిచేస్తున్నారు. వందలాది మంది సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు, భద్రతా సిబ్బందితో యాంకరేజ్ నగరం ఒక శత్రు దుర్భేద్యమైన కోటలా మారిపోయింది.ప్రస్తుతం అలస్కాలో పర్యాటక సీజన్ కావడంతో ఈ ఏర్పాట్లు అధికారులకు పెను సవాలుగా మారాయి. నగరంలోని హోటళ్లన్నీ నిండిపోవడం, అద్దెకు కార్లు దొరక్కపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ సమస్యను అధిగమించేందుకు ఇతర రాష్ట్రాల నుంచి కార్గో విమానాల్లో ప్రత్యేక వాహనాలను, కమ్యూనికేషన్ పరికరాలను, వైద్య సామాగ్రిని యాంకరేజ్‌కు తరలిస్తున్నారు. వందలాది మంది ఏజెంట్లు, సిబ్బంది నగరంలో మోహరించారు.ఈ శిఖరాగ్ర సమావేశం యాంకరేజ్‌లోని అతిపెద్ద సైనిక స్థావరమైన "జాయింట్ బేస్ ఎల్మెన్‌డార్ఫ్–రిచర్డ్‌సన్"లో జరగనుంది. ఈ సైనిక స్థావరానికి పటిష్టమైన భద్రత, నియంత్రిత గగనతలం ఉండటంతో పాటు, ప్రజలకు ప్రవేశం లేకపోవడం భద్రతాపరంగా కలిసివచ్చే అంశమని అధికారులు భావిస్తున్నారు. "ఇది పర్యాటక సీజన్ కావడంతో హోటళ్లు, కార్లకు కొరత ఉంది. సమావేశాన్ని సైనిక స్థావరంలో నిర్వహించడం వల్ల చాలా సమస్యలు తీరాయి" అని అలస్కా గవర్నర్ మైక్ డన్లీవీ తెలిపారు.ఈ సమావేశంలో భద్రతా ఏర్పాట్లు అత్యంత క్లిష్టంగా మారాయి. ఇద్దరు అగ్రనేతలకు వారి వారి దేశాల భద్రతా సిబ్బంది రక్షణగా ఉంటారు. అమెరికా గడ్డపై సమావేశం జరుగుతున్నందున, రష్యా భద్రతా సిబ్బందికి సమానంగా అమెరికా సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు ఉంటారు. "ఒకరి తలుపు మరొకరు తెరవరు, ఒకరి వాహనంలో మరొకరు ప్రయాణించరు. సమావేశ గది బయట 10 మంది అమెరికన్ ఏజెంట్లు ఉంటే, మరోవైపు 10 మంది రష్యా ఏజెంట్లు ఉంటారు.

## 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనముగా నిర్వహించిన మున్సిపల్ కమిషనర్ జి.లోవరాజు



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, ఆగస్టు15 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ పురపాలక సంఘ కార్యాలయములో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనముగా నిర్వహించారు. ముందుగా జాతీయ పతాకాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ మండవ క్రిష్ణ కుమారి ఆవిష్కరించారు. అదేవిధంగా స్వాతంత్ర సాధనకు ప్రాణాలను పణంగా పెట్టి పోరాడి అసువులు బాసిన జాతీయ నాయకులను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని, బ్రిటిష్ వారిపై పోరాడి సాధించుకున్న స్వేచ్ఛా, సమానత్వాలను మన రాజ్యాంగం కల్పించింది అని తెలిపారు. ఈ కార్యక్రమములో మున్సిపల్ కమిషనర్ జి.లోవరాజు మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది సచివాలయ సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొనడం జరిగినది.

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి,






**.సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 16రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గం భారత రాష్ట్ర సమితి కార్యాలయంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి,జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ..స్వాతంత్ర్య సమరయోధుల పోరాట బలం.... అమర వీరుల త్యాగఫలం.. బ్రిటిష్ పాలకులపై తిరుగులేని విజయం.. మన స్వాతంత్య దినోత్సవం.... సామ్రాజ్యవాదుల సంకెళ్ళు తెంచుకుని భరతజాతి విముక్తి పొందిన చరిత్రాత్మకమైన రోజు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు,కార్యకర్తలు, యువ నాయకులు, సోషల్ మీడియా వారియర్స్, అభిమానులు ప్రజలు తదితరులు ఉన్నారు.

## 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన రెవెన్యూ అధికారి కె.బాలకృష్ణ





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, ఆగస్టు15 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ రెవెన్యూ డివిజనల్ అధికారి కె. బాలకృష్ణ తమ కార్యాలయ ప్రాంగణంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ను ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, అందరితో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం స్వాతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. తన ప్రసంగంలో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుని, దేశ భవిష్యత్తు నిర్మాణంలో ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలనే పిలుపునిచ్చారు. ప్రజా సేవలో నిజాయితీ, కర్తవ్యనిబద్ధత, సేవాస్ఫూర్తి అవసరాన్ని ఆయన ప్రస్తావించారు. తరువాత, రెవెన్యూ డివిజన్ పరిధిలో కృషి, ప్రతిభ, మరియు నిబద్ధతతో సేవలందించిన ఉత్తమ ప్రభుత్వ ఉద్యోగులను ప్రశంసా పత్రాలు మరియు జ్ఞాపికలు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నందిగామ ను సురేష్ బాబు %=ఙూ% కార్యాలయ %ఙూ% కే రామకృష్ణ, %ణ×ూ% వెంకట స్వామి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించిన నెట్టెం రఘురాం







**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, ఆగస్టు15 (రిపబ్లిక్ న్యూస్)**
ఈరోజు జిల్లా పార్టీ కార్యాలయం ఆటోనగర్ నందు 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత మహాత్మా గాంధీ చిత్రపటానికి ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం, రాష్ట్ర పార్టీ కార్యదర్శి గన్నే ప్రసాద్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఆనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురాం మాట్లాడుతూ మనం 78 సంవత్సరాలు పూర్తి చేసుకుని 79వ భారత స్వాతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నాము, 8 దశాబ్దాలుగా భారతదేశం స్వేచ్ఛ వాయువుల్ని పిలుస్తా ఉన్నది, భారత జాతీయ ఉద్యమ నాయకుల స్ఫూర్తితో మనం ఒక భవిష్యత్తు భారతాన్ని నిర్మించుకుంటూ ముందుకెళ్తున్నాం, ఈరోజు అటు కేంద్రం ఇటు రాష్ట్ర ప్రభుత్వం వికసిత్ భారత్ అనే నినాదంతో, చంద్రబాబు స్వర్ణాంధ్ర అనే నినాదంతో అభివృద్ధి దిశగా ముందుకు దూసుకెళ్తున్నాం అన్నారు. ఇదే సమయంలో భారతదేశానికి బయట శక్తులు సవాళ్లు విసురుతున్న పరిస్థితి కనబడుతుంది ఎప్పుడైనా సరే భారత జాతి మొత్తం ఐక్యంగా ఉంటే ఈ ప్రపంచంలో ఏ శక్తి కూడా మనల్ని ఏమీ చేయలేదు అనే ధైర్యంతో మనం ముందు కెళ్లాల్సిన అవసరం ఉంది
భారత జాతి సమైక్యత కోసం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించి ఇచ్చిన భారత రాజ్యాంగం, రాజ్యాంగ సూత్రాలకు అనుగుణంగా ఈ జాతిని సమైక్యపరుస్తూ మనందరం ముందుకెళ్లాలి
70-80 ఏళ్ల ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ లేనంత విధ్వంసాన్ని చవిచూసింది ఈ తెలుగు జాతి, ఇప్పుడే దాన్నుంచి మేలుకొని మన కూటమి ప్రభుత్వం మొదటి సంవత్సరం పూర్తిచేసుకుని రెండో సంవత్సరంలోకి వచ్చింది, ఇప్పుడు మన రాష్ట్రంలో అభివృద్ధి దూసుకెళు_ంది, సంక్షేమం కొత్త పుంతలు తొక్కుతుంది, ప్రజలందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు ఇటీవలే సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని వాడవాడల ఇంటింటా చేపట్టామన్నారు, 2047 కల్లా భారతదేశం 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుంది, ప్రపంచంలో భారతదేశం ఒక అగ్ర దేశంగా, భారతదేశంలో ఆంధ్ర రాష్ట్రం అగ్రగామి రాష్ట్రంగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలందరికీ 79వ భారత స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్, కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి, రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎస్ఎం పైజాన్, నాయకులు పామర్తి కిషోర్ బాబు, గొల్లపూడి నాగేశ్వరావు, బత్తుల దుర్గారావు, కోడూరు ఆంజనేయ వాసు, బోయిన సుబ్రహ్మణ్యం, వాకా వెంకటేశ్వరరావు గౌడ్, చిట్టా నిర్మల, జాస్తి సురేష్,అబీద్ హుస్సేన్, పాలడుగు దుర్గాప్రసాద్, తెల్ల గొర్ల వెంకటేశ్వర యాదవ్, యార్లగడ్డ రమేష్, గుమ్మడి వెంకటేశ్వరరావు మల్లెల విజయకుమార్, మన్నెం పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

## 79వ స్వాతంత్ర దినోత్సవ జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, ఆగస్టు15 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ పట్టణంలోని పదవ వార్డులో జైహింద్ హాస్పిటల్ వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం అత్యంత ఉత్సాహంతో జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ హృదయస్పర్శిగా మాట్లాడారు.
తంగిరాల సౌమ్య మాట్లాడుతూ "ఈ రోజు మనం స్వేచ్ఛగా శ్వాసిస్తున్నామంటే, అది మన స్వాతంత్ర సమరయోధుల త్యాగాల ఫలితం. మహాత్మా గాంధీ, భగత్ సింగ్, సుభాష్ చంద్ర బోస్, సర్దార్ వల్లభాయ్ పటేల్ వంటి అనేక మంది వీరులు తమ ప్రాణాలను అర్పించి, బ్రిటిష్ పాలన నుంచి భారతదేశాన్ని విముక్తి చేశారు. వారి



ఆశయాలను స్మరించుకుంటూ, మనం ఈ స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవాలి దేశాభివృద్ధికి కృషి చేయాలి," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, హాస్పిటల్ సిబ్బంది, యువత విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు."స్వాతంత్ర్యం అనేది కేవలం రాజకీయ స్వేచ్ఛ మాత్రమే కాదు, సమాజంలో సమానత్వం, విద్య, ఆరోగ్యం ఆర్థిక స్వావలంబనను సాధించడం కూడా. మనం అందరం కలిసి ఒక బలమైన, సమృద్ధమైన భారతదేశాన్ని నిర్మించే దిశగా పనిచేయాలి," అని ఉద్ఘాటించారు. జైహింద్ హాస్పిటల్ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమం, స్థానిక సమాజంలో దేశభక్తి సామాజిక బాధ్యతలపై అవగాహన కల్పించడంలో కీలక పాత్ర పోషించింది. చివరగా తంగిరాల సౌమ్య అందరినీ జాతీయ జెండాను గౌరవించాలని, దేశాభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని కోరారు. "జై హింద్!" అనే నినాదంతో కార్యక్రమం ఘనంగా ముగిసింది. కార్యక్రమంలో విద్యార్థులు, స్థానిక ప్రజానీకం, కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు







**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, ఆగస్టు15 (రిపబ్లిక్ న్యూస్)**
పార్టీ కార్యాలయంలో పాత KVR బస్టాండ్ సెంటర్ లో పార్టీ నాయకులు మాబుసుభాని ఏర్పాటు చేసిన స్వతంత్ర దినోత్సవ వేడుకలలో నాయకులతో కలిసి పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగఫలమే నేటి మన స్వతంత్రం అని పేర్కొన్నారు. స్వేచ్ఛ, స్వతంత్రాల కోసం నాటి సమరయోధులు బ్రిటిష్ వారిపై పోరాటం చేసి హక్కులను సాధించి స్వతంత్రం పొందారని అన్నారు. ప్రతి మనిషికి స్వేచ్ఛ, స్వతంత్రం వాక్ స్వతంత్రం రాజ్యాంగం కల్పించిన హక్కు అని కానీ నేడు అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం ప్రపంచ మేధావి అంబేద్కర్ రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తూ రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. నాటి స్వతంత్ర సమరయోధుల వలె నేటి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కూడా తమ హక్కుల కోసం పోరాటం చేయాలని కోరారు. నందిగామ నుండి పులివెందుల వరకు అరాచక పాలన సాగిస్తు అక్రమ కేసులు పెడుతున్న ఈ కూటమి ప్రభుత్వానికి చరమగీతం పాడే రోజులు దగ్గరలోనే ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మొహమ్మద్ మస్తాన్, కౌన్సిలర్లు, ఎంపీపీ, జడ్పీటీసీ లు వివిధ హోదాలలో ఉన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### జాతీయ పతాకావిష్కరణ చేసిన ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ









**అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 15,(రిపబ్లిక్ న్యూస్):**
నగరంలోని కలెక్టరేట్ ప్రాంగణంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ జాతీయ పతాకావిష్కరణ చేసి.. జాతీయ గీతాలాపన చేశారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఆ తరువాత ఇంచార్జి జిల్లా కలెక్టర్, అసిస్టెంట్ కలెక్టర్, డిఆర్ఓ, తదితరులు జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆ తరువాత అధికారులు, సిబ్బందితో గ్రూప్ ఫోటో దిగారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, డిఆర్ఓ ఏ.మలోల, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు వసంతలత, రియాజుద్దీన్, యుగేశ్వరిదేవి, కెఆర్పిసి ఇన్చార్జి తహసీల్దార్ జయశ్రీ, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, సర్వే ఎడి రూప్లనాయక్, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్ కనకరాజ్, కలెక్టరేట్ కార్యాలయం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## యువత భవిష్యత్ భారత నిర్మాణానికి బలమైన మూల స్తంభాలు కావాలి

### :ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య





**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, ఆగస్టు15 (రిపబ్లిక్ న్యూస్)** జగ్గయ్యపేట పట్టణం బలుసుపాడు రోడ్డులో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల నందు 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మన దేశ స్వాతంత్ర్యం అనేది మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, సుభాష్ చంద్ర బోస్, భగత్ సింగ్, అల్లూరి సీతారామ రాజు, రామమూర్తి పంతులు, టంగుటూరి ప్రకాశం పంతులు వంటి లక్షలాది మంది స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితం అని గుర్తు చేసుకున్నారు. యువత భవిష్యత్ భారత నిర్మాణానికి బలమైన స్తంభాలు కావాలని, అందుకోసం విద్యలోనే కాకుండా, నైతిక విలువల్లోను, క్రమశిక్షణలోను ముందుండాలని పిలుపునిచ్చారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకొని, గ్రామీణాభివృద్ధి, పర్యావరణ సంరక్షణ, దేశ ప్రగతి కోసం కృషి చేయాలని సూచించారు. మన తరం కష్టపడి సాధించిన స్వేచ్ఛను, మీరు కాపాడుకోవడం మాత్రమే కాక, మరింత బలోపేతం చేయాలని, దేశాభిమానం ఎప్పుడూ మన హృదయంలో ఉండాలని ప్రేరణ నిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మైనేని రాధాకృష్ణ, ధూళిపాళ్ల లక్ష్మణరావు, పేరం సైదేశ్వర రావు, కటికల అనిల్, దువ్వల రామకృష్ణ, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రాజు, ట్రైనింగ్ ఎస్సై భారతి, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సుజాత అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# చిత్తూరు జిల్లా నియోజకవర్గ సమీక్ష సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌ శ్రీ, గద్దల నాగభూషణం









**చిత్తూరు జిల్లా ప్రతినిధి ఆగస్టు 14 (రిపబ్లిక్ న్యూస్)** బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు చిత్తూరు జిల్లాలోని అన్ని నియోజకవర్గాలు సమీక్ష చేయడంలో బాగంగా ఈ రోజు 14-8-2025 న గురువారం చిత్తూరు నియోజకవర్గం బిఎస్పీ అసెంబ్లీ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి వి, ఉదయ్ కుమార్ %డ% చిత్తూరు జిల్లా నియోజకవర్గ ఇంచార్జ్ బ్రాహ్మణపల్లి లోకనాధం అధ్యక్షత వహించగా ముఖ్య అతిధిగా రాష్ట్ర కార్యదర్శి గద్దల నాగభూషణం గారు విచ్చేసి నియోజకవర్గం లో పార్టీ నిర్మాణంపై సమీక్ష చేశారు పార్టీ బలోపేతానికి అందరూ కలిసి కట్టుగా పనిచేసి రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఫలితాలు తేవాలి అని అన్నారు. ఈకార్యక్రమానికి అతిధులుగా చిత్తూరు జిల్లా అధ్యక్షులు పి, సురేంద్రబాబు,జిల్లా కోశాధికారి మద్దెల బాబు గార్లు మాట్లాడుతూ పార్టీ నిర్మాణంలో జిల్లా కమిటీ పూర్తి సహకారం అందిస్తామని కార్యకర్తలకు ఏలాంటి సమస్యలు వచ్చినా జిల్లా కమిటీకి తెలపలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో చిత్తూరు అసెంబ్లీ అధ్యక్షులు ముత్తు కుమార్, ఉపాధ్యక్షులు రవి, ప్రధాన కార్యదర్శి గురునాధం,జి డి నెల్లూరు అసెంబ్లీ అధ్యక్షులు హరిబాబు, అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాంపురం ఎంపీ. యుపి. స్కూల్ లో ఘనంగా79 స్వతంత్ర దినోత్సవం వేడుకలు







**కాకినాడ జిల్లా ప్రతినిధి ఆగస్టు 15(, రిపబ్లిక్ న్యూస్)** కాకినాడ జిల్లా యు కొత్తపల్లి మండలం, శ్రీరాంపురం ఎంపీ యూపీ స్కూల్లో, ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ ఆధ్వర్యంలో స్కూల్ చైర్మన్ మనుమల నాగలక్ష్మి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలర్పించిన మహానీయులు వారందరికీ హృదయపూర్వక 79వ స్వతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే విద్యార్థి విద్యార్థినీయులు ఏ స్థాయికి ఎదిగిన దేశభక్తిని తల్లితండ్రులను విద్యను నేర్పించే ఉపాధ్యాయులను మర్చిపోను రీతిలో క్రమశిక్షణతో ఉన్నతమైన స్థాయికి చేరుకోవాలని ఆయన కొనయాడారు ఈ కార్యక్రమంలో, తోటి ఉపాధ్యాయులు, జనసేన యువనాయకుడు, పీర్ల శివాజీ, తెలుగుదేశం పార్టీ నాయకుడు, నాగళ్ళశ్రీను తెలుగుదేశం పార్టీ నాయకుడు నాగళ్ళ రాజు ఉపసర్పంచ్ వెంకటలక్ష్మి శ్రీను కూటమి నాయకులు గ్రామ ప్రజలు యూత్ సభ్యులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

## నందిగామ జనసేన కార్యాలయంలో పంద్రాగస్టు వేడుకలు




**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, ఆగస్టు15 (రిపబ్లిక్ న్యూస్)** నందిగామ నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త తంబళ్ళపల్లి రమాదేవి ఆదేశాల మేరకు 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని నందిగామ నియోజకవర్గ జనసేన పార్టీ ప్రధాన కార్యాలయం నందు జుజ్జూరు సొసైటీ చైర్మన్ షేక్ రహీంతుల్లా చేతులమీదుగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా జనసేన నాయకులు ఎర్రబడి సురేష్, అడవిరావులపాడు సొసైటీ త్రిమెన్ కమిటీ మెంబెర్ రామిశెట్టి యలమందయ్యా, నందిగామ పట్టణ నాయకులు కొమ్మవరపు స్వామి, కుటుంబరావు, పెసరమేల్లి శ్రీను, కొట్టె బద్రి, బలిపోగు నాగేంద్ర, అడపా గోపి, శిరీష్ జనసైనికులు, జనసేన నాయకులు, వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మాపురం సచివాలయంలో స్వాతంత్ర దినోత్సవం వేడుకలు



**శాంతిపురం రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 15:** శాంతిపురం మండలం శివరా మాపురం పంచాయతీలో సచివాలయంలో స్వాతంత్ర దినోత్సవం వేడుకలు సర్పంచ్ వైస్ ఎంపీపీ, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడంజరిగినదిశివరామపురం గ్రామపంచాయతీ సచివాలయం నందు స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సర్పంచ్ వైస్ ఎంపీపీ మరియు ప్రజలందరి సమక్షంలో నిర్వహించడం జరిగినది గ్రామంలో ఉన్న ప్రజలు నాయకులు భారీ సంఖ్యలో పాల్గొంటూ ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగినది

# సమష్టి కృషితో జిల్లాను నెం.1గా నిలుపుదాం

- స్వర్ణాంధ్ర ఆశయాలకు అనుగుణంగా అడుగులేద్దాం
- జిల్లా ప్రజలందరికీ 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ





**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, ఆగస్టు15 (రిపబ్లిక్ న్యూస్)** ఎందరో మహనీయుల త్యాగాల ఫలితమే నేడు మనం అనుభ విస్తున్న స్వేచ్ఛా స్వాతంత్ర్యాలని. స్వర్ణాంధ్ర దార్శనికతకు అనుగుణంగా అడుగులేస్తూ జిల్లాను అభివృద్ధి, సంక్షేమంలో నెం.1గా నిలిపేందుకు సమష్టిగా అడుగులేద్దామని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ పేర్కొన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా శుక్రవారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ డా.లక్ష్మీశ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కలెక్టర్ లక్ష్మీశ జిల్లా ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయుల ధైర్యం, త్యాగాలను స్మరించుకుంటూ ముందడుగు వేస్తూ జిల్లా, రాష్ట్రం, దేశ ప్రగతికి కృషిచేద్దామని పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర కలను సాకారం చేయాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం పీ4 అనే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారంచుట్టిందని. ఈ కార్యక్రమం అమలుతో పాటు జిల్లాలో 18.5 శాతం వార్షిక వృద్ధి లక్ష్యాల సాధనకు విస్తృత ప్రజా భాగస్వామ్యంతో పనిచేయాల్సిన అవసరముంద న్నారు. ఆరోగ్య ఆంధ్ర సాకారానికి నిర్వహించిన యోగాంధ్రలో జిల్లాను ముందు వరుసలో నిలిపామని. ఇదే స్ఫూర్తితో అన్ని విధాలా ప్రగతికి చేయిచేయి కలపాల్సిన అవసరముందన్నారు. జిల్లా, నియోజకవర్గాల దార్శనిక ప్రణాళికల అమల్లో మెరుగైన ఫలితాలు సాధించడం ద్వారా జిల్లా జీడీడీపీ, తలసరి ఆదాయ లక్ష్యాలను చేరుకోవచ్చని. ఈ విషయాన్ని గుర్తెరిగి అధికారులు నిబద్ధతతో పనిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. వేడుకల్లో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, కలెక్టరేట్ వివిధ సెక్షన్ల సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# ఓర్వకల్లు గ్రామంలోని రోడ్లు నిర్మాణం చేపట్టాలి

## మధ్యలో ఆగిపోయిన సైడ్ కాల్వల నిర్మాణాన్ని పూర్తి చేయాలి,





**ఓర్వకల్లు ప్రతినిధి, ఆగస్టు 15, (రిపబ్లిక్ న్యూస్)** ఓర్వకల్లు గ్రామంలోని శుక్రవారం నాడు అస్తవ్యవస్థగా తయారైన ప్రధాన రోడ్లను మధ్యలో ఆగిపోయిన సైడ్ కాలువల నిర్మాణాన్ని స్థానికులతో కలిసి పరిశీలించడం జరిగింది, ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి నాగన్న కెవిపిఎస్ మండల నాయకులు రామకృష్ణ, సిఐటియు నాయకులు ఎల్లరాజు, కేశాలు, స్థానికులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి నాగన్న, మాట్లాడుతూ గత అనేక సంవత్సరాల నుండి ఓర్వకల్లు గ్రామంలోని ప్రధాన రహదారి అస్తవ్యస్తంగా తయారై వర్షపు నీరు ఆగి రైతుల వ్యవసాయ కార్మికులు వాహనదారులు ప్రయాణికులు విద్యార్థులు అటుగా వెళ్లాలంటే తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, ఓర్వకల్లు గ్రామంలోని సమస్యలు పరిష్కారం కావడం లేదని విమర్శించారు ఇప్పటికైనా తక్షణమే ప్రభుత్వం ఉన్నతాధికారులు స్పందించి ఈ గ్రామానికి వచ్చి పరిశీలన చేసి ప్రధాన రోడ్లు సైడ్ కాలువల నిర్మాణం ఇతర సమస్యలు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో గ్రామస్తులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో అయ స్వామి, కలందర్ ,అబ్దుల్లా, శీను, నాగార్జున తదితరులు పాల్గొన్నారు

## కుప్పం ఎమ్మెల్సీ క్యాంప్ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**కుప్పం నియోజకవర్గం రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 15** ఈరోజు 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా, కుప్పం %మీాజ% క్యాంపు కార్యాలయంలో ,స్వాతంత్ర దినోత్సవ వేడుకలను, ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమంలో కుప్పం నియోజకవర్గ ,వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ,చిత్తూరు జిల్లా ఎమ్మెల్సీ శ్రీ %నితీయ%.భరత్ అన్న గారు, మరియు కుప్పం మున్సిపల్ వైస్ చైర్మన్ కుప్పం%హా=జూ% మునిసిపల్ అధ్యక్షులు %ూణ% . హఫీజ్ గారు ,ఉపాధ్యక్షులు %వీ=%.మోహన్ రామ్ గారు, మునిరాజ్ గారు ,మరియు వైయస్సార్సీపి కౌన్సిలర్లు ,మనీ గారు ,రాజ్ కుమార్ గారు, నాగరాజు గారు ,మరియు మున్సిపల్ కమిటీ సభ్యులు వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాల్లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ ఘనంగా వేడుకలు






**రాయికల్ పట్టణ ఆగస్ట్ 15 (రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల్ జిల్లాలోని రాయికల్ పట్టణంలో మున్సిపల్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం,కరెంట్ కార్యాలయంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ మనందరికీ గర్వకారణం. మనం గర్వపడే భారతీయులమని ఈ రోజులు మనకు గుర్తు చేస్తాయి.ఆగస్టు పదిహేను అనేది మన సమిష్టి జ్ఞాపకాలలో నిలిచిపోయే తేదీ. వలస పాలన యొక్క సుదీర్ఘ సంవత్సరాలలో, భారతీయుల తరాల వారు స్వాతంత్ర్య దినోత్సవం గురించి కలలు కన్నారు. దేశంలోని అన్ని ప్రాంతాల నుండి వచ్చిన పురుషులు మరియు మహిళలు, వృద్ధులు మరియు యువకులు విదేశీ పాలన యొక్క కాడిని విసిరేయాలని కోరుకున్నారు. వారి పోరాటం బలమైన ఆశావాదంతో గుర్తించబడింది ఎందరో మహానుభావులు ప్రాణత్యాగం తో వచ్చిన స్వాతంత్ర్యం మరొకసారి పట్టణ ప్రజలందరికీ 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు పాల్గొన్నారు

# కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ విజయవాడ ప్రాంతీయ కార్యాలయంలో అంగరంగ వైభవంగా స్వాతంత్ర్య వేడుకలు



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, ఆగస్టు15 (రిపబ్లిక్ న్యూస్)** తొలుత మహాత్మా గాంధీ మరియు ఇతర జాతీయ నేతల చిత్రపటాలకు మాజీ మంత్రి, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్ గారు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం స్వాతంత్ర్య దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు.

చైర్మన్ నెట్టెం రఘురామ్ సందేశం “ఈ రోజు మనం గర్వంతో, ఉత్సాహంతో, మన హృదయాల్లో అగ్నిజ్వాలలతో స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. మన త్రివర్ణ పతాకం ఆకాశంలో ఎగురుతూ, ప్రతి గాలిలో మన పూర్వీకుల త్యాగ గాథలను వినిపిస్తోంది. స్వాతంత్ర్యం కోసం తమ యౌవనాన్ని, తమ రక్తాన్ని, తమ ప్రాణాలను అర్పించిన మహాను భావుల పుణ్యఫలమే ఈ రోజు. మహాత్మా గాంధీ ఇచ్చిన అహింసాదీక్ష, సుభాష్ చంద్రబోస్ అజేయ పోరాటం, అల్లూరి సీతారామ రాజు వీరత్వం ఇవి శాశ్వత స్ఫూర్తి స్తంభాలు. ప్రతి రైతు పొలంలో, ప్రతి కార్మికుని చెమటలో, ప్రతి విద్యార్థి కలల్లో, ప్రతి సైనికుడి ధైర్యంలో స్వాతంత్ర్యం జీవిస్తుంది. మన తరం సృష్టించే భారతదేశం అవినీతి రహితం, వెనుకబాటు లేని, సాంకేతికంగా శక్తివంతమైన, ప్రపంచానికి ఆదర్శంగా నిలిచే భారత్ కావాలి” అని అన్నారు. ఈ సందర్భంగా కేడీసీసీ బ్యాంకు ప్రగతిని రైతులకు అందిస్తున్న సేవలను సంక్షిప్తంగా వివరించారు. కేడీసీసీ బ్యాంక్ రైతు సంక్షేమం కోసం 57 బ్రాంచీలు, 425 సహకార పరపతి సంఘాలు బ్యాంకు సిబ్బంది ఇటీవలే కూటమి ప్రభుత్వం నూతనంగా నియమించిన పాలకవర్గాల ద్వారా రైతులకు విస్తృత సేవలు అందించడానికి సిద్ధంగా ఉందని తెలియజేశారు. రైతులు, చేతి వృత్తులవారు, డ్వాక్రా మహిళలు, వ్యాపారులు, విద్యార్థులు, పశుసంవర్ధక రంగానికి రుణాలు డిపాజిట్లపై అన్ని బ్యాంకుల కంటే ఎక్కువ వడ్డీ ం ఇన్సూరెన్స్ సౌకర్యం

రైతులకు రూ.1,00,000 వరకు వడ్డీలేని పంట రుణాలు చేపల చెరువుల నిర్వహణకు రూ. 40,00,000 వరకు బంగారు నగల హామీపై రూ. 40,00,000 వరకు స్వయం సహాయక గ్రూపులకు రూ. 20,00,000 వరకు రైతుమిత్ర %డ% కౌలుదారుల గ్రూపులకు ప్రత్యేక రుణాలుఉద్యోగ సహకార పరపతి సంఘాల ద్వారా ఉద్యోగులకు రూ.10,00,000 వరకు వ్యాపారస్తులకు క్యాష్ క్రెడిట్ సౌకర్యం వ్యవసాయ %డ% అనుబంధ దీర్ఘకాలిక రుణాలుగృహ నిర్మాణం, మరమ్మత్తులకు రుణం కోళ్లు, పాడి గేదెలు, గొర్రెలు/మేకల పెంపకానికి రుణం ఆర్టీజీయస్/నెఫ్ట్,ఎటిఎం సౌకర్యం ట్రాక్టర్లు,హార్వెస్టర్లు, పంపుసెట్లు కోసం రుణం రైతునేస్తం క్రింద రూ. 16,00,000 వరకు టర్మ్ రుణం

కర్షకమిత్ర పథకంలో రూ. 20,00,000 వరకు విద్యార్థుల ఉన్నత చదువులకు రూ. 40,00,000 వరకు సహకార గృహలక్ష్మి పథకం రూ. 2,00,000 వరకు పాలవెల్లువ స్కీమ్ మహిళా పాడి రైతులకు వర్కింగ్ క్యాపిటల్ %డ% టర్మ్ రుణం రైతులకు తక్కువ ప్రీమియంతో జీవిత భీమా

ప్రధాని ఆవాస్ యోజన (ఏపీ టిడ్కో) కింద రూ.3,65,000 వరకు గృహనిర్మాణ రుణం

సహకార గృహ హక్కుపథకంలో పట్టణంలో రూ.1,00,000, గ్రామంలో రూ.50,000 వరకు

అమూల్ పథకంలో పాడి గేదెల నిర్వహణ రుణం “పైన ఉదహరించిన వివరములతో, జిల్లాలోని అందరి సహకారంతో, సన్న, చిన్నకారు రైతాంగానికి బ్యాంకు మరింత సేవలు అందిస్తున్నది” అని రైతుల సంక్షేమం కోసం చంద్రబాబు నాయుడు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని ఈ సందర్భంగా చైర్మన్ నెట్టెం రఘురామ్ గర్వంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ డిజియం మిలిన్ సౌ లస్కర్ జనరల్ మేనేజర్ రంగబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎందరో మహనీయుల పోరాటం, త్యాగం ఫలితం మన స్వాతంత్ర్యం

## -సామినేని ఉదయభాను




**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, ఆగస్టు15 (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేట పట్టణం విజయవాడ రోడ్డులోని జనసేన పార్టీ కార్యాలయం నందు 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను వారి తనయులు సామినేని ప్రశాంత్ పాల్గొన్నారు. అనంతరం జాతిపిత మహాత్మాగాంధీ, రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళు లర్పించి, త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సామినేని ఉదయభాను మాట్లాడుతూ మనము ఈ రోజు ఇంత స్వేచ్ఛగా ఉన్నామంటే ఎందరో స్వాతంత్ర సమరయోధుల త్యాగాల ప్రతిఫలం అని, అందుకే వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ మనము స్వాతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకుంటున్నాము. అలాగే వారి త్యాగాలను వృధా కానివ్వకుండా మన దేశ ఉన్నతికి మన వంతు కృషి చేయాలి. వారు ఎలా అయితే మన దేశాన్ని గొప్పగా చూడాలని కలలు కన్నారో ఆ కలలను మనమందరం సాకారం చేయాలి. ప్రపంచవ్యాప్తంగా మన దేశ కీర్తి ప్రతిష్టలు పెంపొందేలా చేయడం మన బాధ్యత అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ (కాడా) కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




**కుప్పం రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 15** ం ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి కాడా పొలిటికల్ చైర్మన్ డా.శ్రీ.శ్రీకాంత్ , కాడా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ వికాస్ మార్మట్ గారు ఆర్డీవో శ్రీ శ్రీనివాసులు కాడా అడ్వైజరీ కమిటీ సభ్యులు, స్థానిక పార్టీ నాయకులు హాజరయ్యారు.కార్యక్రమం జాతీయ జెండా ఆవిష్కరణతో ప్రారంభమైంది. %చీజజ% బెటాలియన్ ఘనంగా గౌరవ వందనం ఇవ్వగా, విద్యార్థులు భరతనాట్యం ప్రదర్శన చేశారు.ఈ సందర్భంగా శ్రీ వికాస్ మార్మట్ గారు మాట్లాడుతూ %–% "మన పండుగులలాగే స్వాతంత్ర్య దినోత్సవం కూడా ఒక పండుగల దేశభక్తిని, స్వేచ్ఛా విలువలను అందరం కలసి జరుపుకోవాలి" అన్నారు.డా. శ్రీకాంత్ గారు మాట్లాడుతూ %–% "మన స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను స్మరించుకునే రోజు ఇది. ప్రతి పౌరుడూ దేశ అభివృద్ధికి తన వంతు బాధ్యతగా పనిచేయాలి" అన్నారు.

# ప్రతి ఒక్కరికీ అండగా నిలుస్తాం...

## ఎరుకల కాలనీ ప్రజలకు అనంత భరోసా...

**అనంతపురం సంక్షేమం, ఆగస్టు15,(రిపబ్లిక్ న్యూస్):**
ప్రతి ఒక్కరికీ అండగా ఉంటామని ఎరుకల కాలనీ వాసులకు అనంత వెంకటరామిరెడ్డి భరోసానిచ్చారు. శుక్రవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద 43వ డివిజన్ పరిధిలోని ఎరుకల కాలనీ వాసులు వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ను కలిశారు. గత యాభై సంవత్సరాలుగా ఇక్కడ నివాసం ఉంటున్నామని, ఇంటి పట్టాలతో పాటు, పన్ను లు కూడా కడుతున్నా కూడా నగర పాలక సంస్థ అధికారులు ఇళ్లను కాళీ చేసి వెళ్లిపోవాలంటూ వందకు పైగా ఇళ్లకు నోటీసులు ఇస్తున్నారంటూ కాలనీ ప్రజలు అనంత వద్ద వాపోయారు. అధికారులు జారీచేసిన నోటీసులను అనంత వెంకట్రామిరెడ్డికి చూపించారు. ఈ సందర్భంగా అనంత మాట్లాడుతూ ఎవ్వరూ అధైర్యపడకండి ప్రతి ఒక్కరికి అండగా నిలుస్తామని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఇషాక్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు




**అనంతపురం ప్రతినిధి, ఆగస్టు 15, (రిపబ్లిక్ న్యూస్):**
జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డీసీసీ అధ్యక్షులు వై.మధూ సుధన్ రెడ్డి ఆదేశాల మేరకు 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ జెండాను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాకేశంకర, కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి (కేకేసి) యం.యం.డి. ఇమామ్ మరియు సీనియర్ నాయకులు చేతుల మీదుగా జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది. అనంతరం కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు జాతీయగీతం జనగణమన ఆలపించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాకేశంకర్, కేకేసి రాష్ట్ర కార్యదర్శి యం.యం.డి.ఇమామ్, సీనియర్ నాయకులు గాజుల వాసు, జాన్ వెస్లీ, జిల్లా ఉపాధ్యక్షుడు కోరి నాగరాజ్, జిల్లా ఓబీసీ చైర్మన్ రామ్ చరణ్ యాదవ్, జిల్లా మైనార్టీ అధ్యక్షులు హనిగి శర్మస్ వలి, కేకేసి జిల్లా చైర్మన్ హనిగి అబ్బాస్ రెహమాన్, సీనియర్ నాయకులు కృష్ణ, హరి రాయల్, శివారెడ్డి, షఫీ, నరసింహారెడ్డి, మొహిద్దిన్ భాష, మహబూబ్ భాష తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్ అంగడి బజారులో ఆటోవాలా లు స్వతంత్ర దినోత్సవ వేడుకలు



**రాయికల్ పట్టణం. ఆగస్టు 15. ( రిపబ్లిక్ న్యూస్)**
రాయికల్ పట్టణ అటోల సంఘ ఆధ్వర్యంలో 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా పాత బస్టాండు అంగడి బజార్లు జెండాను ఆవిష్కరించి స్వీట్లు పంచుకున్నారు కులాలకు మతాలకు అతీతంగా ఆటో యూనియన్ల అధ్యక్షుడు సామాల్లా ప్రసాద్ జాతీయ పతాకాన్ని ఎగురవేసినాడు క్యాషియర్ సళ్ళు ప్రచార కార్యదర్శి మస్తాక్ మొసిన్ రఫీక్ అసోజు అమీర్ అలీమ్ సలీం అంజయ్య కచ్చ శ్రీనివాస్ సోములు తోకల కిరణ్ రాజం పెద్దోలూ సాబీర్ షకీల్ తోకల దయాకర్లు ప్రజలు పాల్గొన్నారు

# డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ అధికారిగా జి.ధనలక్ష్మి



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, ఆగస్టు15 (రిపబ్లిక్ న్యూస్)**
ఎన్టీఆర్ జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ అధికారిగా సీహెచ్ ఆశారాణిని పూర్తి అదనపు బాధ్యతలతో నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. విజయవాడలో కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న సిహెచ్ ఆషారాణి జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ గా పదోన్నతి పొంది రాష్ట్ర కార్యాలయానికి బదిలీపై వెళ్లారు. విజయవాడ కార్మిక శాఖ కార్యాలయంలో జి.ధనలక్ష్మి డిప్యూటీ కమిషన్ ఆఫ్ లేబర్ గా గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ గా విధులు నిర్వహిస్తున్న తనకు డిప్యూటీ కమిషనర్ గా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించడం సంతోషంగా ఉందన్నారు. కార్మికులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తనను కలిసి తెలప వచ్చునన్నారు. ఈ శ్రమ్ పోర్టల్లో ప్రతీ కార్మికుడు తమ పేర్లను నమోదు చేసుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

# 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**వికారాబాద్: ఆగస్ట్15 ( రిపబ్లిక్ న్యూస్)**
భారతదేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ ఆవరణలో జరిగిన ఉత్సవాలలో ముఖ్య అతిధిగా పాల్గొని జాతీయ జెండాను ఎగురవేసిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొనడం జరిగింది.

# సబ్ జైల్లో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, ఆగస్టు15 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ పట్టణంలోని సబ్ జైల్ నందు గురువారం నాడు ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జైలు సూపర్డెంట్ చదల సీతారామారావు త్రివర్ణ పతాకావిష్కరణ నిర్వహించారు. జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సూపర్డెంట్ మాట్లాడుతూ దేశం కోసం నిండు మనసుతో తపన పడిన లక్షలాదిమంది స్వతంత్ర సమరయోధుల త్యాగం ఫలం వలనే నేడు అఖండ భారతావని స్వతంత్రాన్ని అనుభవిస్తుందని తెలిపారు. స్వాతంత్ర సిద్ధించిన తర్వాతనే భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామిక దేశంగా అవతరించిందన్నారు. ప్రాణ త్యాగం చేసిన మహానీయులను స్మరించుకోవడంతో పాటు వారు చూపిన బాటలో నడుచుకోవా ల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. అనంతరం ఖైదీలకు సీట్లు, పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మండలానికి ఇందిరమ్మ ఇల్లు 915

## - రాయికల్ మండల ప్రజాపరిషత్ అధికారి బింగి చిరంజీవి



**రాయికల్ రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 15**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కి915 ఇందిరమ్మ ఇల్లు వచ్చాయని మండల ప్రజా పరిషత్ అధికారి బింగి చిరంజీవి తెలిపారు 915 మందికి ఇందిరమ్మ కమిటీలు సూచిం్చ విధంగా ప్రొసీడింగ్ ఇవ్వడం జరిగిందని కానీ ఇండ్లు 400 స్క్వేర్ ఫీట్ నుండి 600 స్క్వేర్ ఫీట్ల లోపు నిర్మించాలని చిరంజీవి తెలిపారు ఇప్పటివరకు ప్రజెంట్ ఇచ్చిన వాటిలో 137 మంది లబ్ధిదారులు ముగ్గులు పోసుకున్నారని వీటిని ఫోటోలు దించి ప్రభుత్వానికి అందించమని ఆయన చెప్పారు ప్రొసీడింగ్ ఇచ్చిన తేదీ నుండి 45 రోజులు మించకుండా ఉండాలని ముగ్గులు పోయాని లేనియెడల అట్టి ప్రొసీడింగ్ రద్దు కాగలదని చిరంజీవి తెలిపారు మండలంలోని నిరుపేదలు గ్రామస్తులు స్థలం ఉండి ఇల్లు లేని వారికి ప్రభుత్వం కు దరఖాస్తు చేసుకోవచ్చని మా మండల ప్రజా పరిషత్ లో ఇవ్వాలని అందుకు ఆధార్ కార్డు అప్లికేషన్ తోకలిపి మండల ప్రజా పరిషత్ ఇవ్వాలని ఆయన సూచించారు గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం అనుమతి పత్రాలు ఇచ్చిన వాటికి గుర్తింపు లేదని కొత్తగా ఇందిరమ్మ ఇల్లు మాత్రమే ముగ్గులు పోసి కొత్తగా నిర్మించాలి ఏలాంటి పొరపాటు జరిగిన అధికారులదె బాధ్యతఉంటుంది ఇదిలా ఉండగా జగిత్యాల నియోజకవర్గం లో టిఆర్ఎస్ నుండి కాంగ్రెస్లోకి వచ్చిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాజీ మంత్రి ఈ జీవన్ రెడ్డి మధ్యలో ఏర్పడ్డ గ్రూప్ తగాదల వల్ల నియోజకవర్గ ప్రజలు ఈ రెండు గ్రూపులలో ఎవరి వద్దకు పోయితే పని అవుతుందని స్థానిక కాంగ్రెస్ నాయకులను అడుగుతున్నారు ఏది ఏమైనా ప్రజలకు పనులు అవసరం అభివృద్ధి అవసరం ఈ పోట్లాటతోకాంగ్రెస్ పార్టీకి నష్టం జరిగే ప్రమాదం ఉంది

# సమరయోధుల స్ఫూర్తితో ప్రజలకు మెరుగైన సేవలు అందిద్దాం

## -జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐ టి ఎస్




**అనంతపురం క్రైమ్, ఆగస్టు 15, (రిపబ్లిక్ న్యూస్):**
దేశం కోసం పాటుపడిన స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను స్ఫూర్తిగా చేసుకుని విధుల్లో పునరంకితమై ప్రజలకు మెరుగైన సేవలు అందిద్దామని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐపీఎస్ పిలుపునిచ్చారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని ఆయన శుక్రవారం జిల్లా స్పెషల్ బ్రాంచి కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. సిబ్బందికి స్వీట్లు పంచి స్వాతంత్ర్య దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... బ్రిటీష్ దాస్యశృంఖలాల నుంచీ భారతావని స్వేచ్ఛావాయువులు పీల్చినప్పటి నుండీ నేటి వరకు ప్రపంచ దేశాలు మన దేశం వైపు చూసేలా అన్ని రంగాల్లో ఎదగడం జాతి యావత్తు గర్వించదగ్గ విషయమన్నారు. భిన్నత్వంలో ఏకత్వం సాధించిన ఘనత మనకే దక్కుతుందన్నారు. స్వాతంత్ర్యం కోసం ప్రాణ త్యాగం చేసిన అమరులను గుర్తు చేసుకుని... వారి ఆశయాలను ఆదర్శంగా చేసుకుని విధుల్లో నిర్వహిద్దామన్నారు. దేశభక్తి భావాన్ని చాటుతూ భావితరాలు ఆ దిశగా నడిచేలా సమిష్టి కృషి చేద్దామన్నారు. ఈకార్యక్రమంలో స్పెషల్ బ్రాంచి సి.ఐ లు ధరణీకిశోర్, క్రాంతికుమార్, ఎస్సైలు లోకనాథ్ చౌదరి, వెంకటక్రిష్ణ, షఫీ మరియు జిల్లా స్పెషల్ బ్రాంచి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల త్యాగ ఫలితమే మన స్వేచ్ఛ జీవితం

## జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయగిరిజమ్మ




**అనంతపురం ప్రతినిధి, ఆగస్టు 15, (రిపబ్లిక్ న్యూస్):** స్థానిక జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో ఘనంగా నిర్వహించిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలో ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ పాల్గొన్నారు. అనంతరం జెండా వందనం చేసి, జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ... మన స్వాతంత్ర్య భారతం, మన స్వేచ్ఛా జీవనం ఎందరో మహానుభావుల త్యాగ ఫలితమానీ జిల్లా పరిషత్ చైర్పర్సన్ కొనియాడారు. ప్రజలందరూ ఆ మహానీయుల అడుగుజాడల్లో, వారి ఆశయ సాధనలో భాగస్వాములు కావాలని, నిజమైన స్వేచ్ఛా భరతం కోసం, అభివృద్ధి చెందిన నవ భారతం కోసం పాటు పడాలని పిలుపునిచ్చారు.అనంతరం జిల్లా ప్రజా పరిషత్ యాజమాన్యం క్రింద సిబ్బంది సేవలు గుర్తించి, ఉత్తమ సేవలు అందించిన 37 మందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి శ్రీ శివశంకర్ గారు, పంచాయితీ రాజ్ డి.ఇ లు, కార్యాలయ పరిపాలనాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# త్రుటిలో తప్పిన ప్రమాదం ఘటన స్థలికి చేరుకున్న అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు.



**సిరికొండ 15 ఆగస్టు( ప్రజా రిపబ్లిక్ న్యూస్):**
సిరికొండ మండల కేంద్రంలోని బోయవాడలో గత రాత్రి కురిసిన భారీ వర్షానికి సంటి. లస్మన్న యొక్క ఇంటి వెనక భాగంలో ఉన్న మట్టిగోడ కూలిపోవడం జరిగింది. చిన్నచిన్న గాయాలతో ఎలాంటి ప్రాణహాని జరగకుండా బయటపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న సిరికొండ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్.ఇమామ్ స్థానిక తహసిల్దార్ గారికి సమాచారం అందించారు. వెంటనే గిర్దవారి రాజేశ్వర్ ఘటనాస్థలికి వెళ్లి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వెంటనే వివరాలు మొత్తం కలెక్టర్ గారికి పంపి తగిన ఆర్థిక సాయం అందే విధంగా చూస్తామని వారు అన్నారు. ఈ సందర్భంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్. ఇమామ్ మాట్లాడుతూ బోత్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే.గజేందర్ గారితో మాట్లాడి వెంటనే ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యేవిధంగా మంత్రి గారి దృష్టికి తీసుకు వెళ్తామని, ఇంకా ఇలాంటి పరిస్థితిలో ఎవరు ఉన్నా అందరికీ ఇందిరమ్మ ఇండ్లు వచ్చే విధంగా ఆడే గజేందర్ ద్వారా మంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లి ఇండ్లు మంజూరు అయ్యేవిధంగా చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్. ఇమామ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దుర్వ. ఆనంద్ రావు,మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు.నవీన్ మండల సీనియర్ నాయకులు షేక్.ఇమామ్ కంచం. లక్ష్మణ్ డిఎక్స్, జింక.మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



## ఎంతోమంది త్యాగమూర్తుల ఫలితంగానే స్వాతంత్ర్యం

### -నగర మేయర్ మహమ్మద్ వసీం




**అనంతపురం కార్పొరేషన్, ఆగస్టు 15, (రిపబ్లిక్ న్యూస్):** ఎంతోమంది త్యాగమూర్తుల ఫలితంగానే భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని నగర్ మేయర్ మహమ్మద్ వసీం పేర్కొన్నారు.స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా నగర పాలక సంస్థ కార్యాలయంలో మేయర్ మహమ్మద్ వసీం జాతీయ పతాకావిష్కరణ చేశారు.కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్,ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, కమిషనర్ బాలస్వామి, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య,కోగటం విజయ భాస్కర్ రెడ్డి లు పాల్గొన్నారు ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి నేటి వరకు ఎన్నో మైలు రాళ్లను దాటుకొని భారత్ ప్రపంచంలోనే ప్రఖ్యాతి గాంచిన దేశాల్లో ఒకటిగా నిలిచిందన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల జీవిత గాథలను భారతీయులంతా ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.నగర ప్రజలందరి సహకారంతో నగరాన్ని అభిరుద్ది పథంలో ఉంచుతున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.

## మెట్ పల్లి కోర్టు కాంప్లెక్స్ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.....




**మెట్టుపల్లి ఆగస్టు 15 (రిపబ్లిక్ న్యూస్)**మెట్ పల్లి కోర్టు కాంప్లెక్స్ లో శుక్రవారం 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎందరో త్యాగనీయుల కృషి ఫలితంగా ఈనాడు మనం స్వాతంత్ర్య ఫలాల్ని అనుభవిస్తున్నామన్నారు. అనంతరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఆయన బహుమతుల్ని అందజేశారు. ఈ వేడుకల్లో జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి, ఉపాధ్యక్షులు తోగిటి రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, జాయింట్ కార్యదర్శి గజెల్లి రామదాసు, క్రీడా కార్యదర్శి బిగుర్ల శంకర్, ఈసి కార్యవర్గ సభ్యులు, బార్ అసోసియేషన్ సభ్యులు, కోర్టు సిబ్బంది మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తమ వ్యవసాయ విస్తరణ అధికారిగా శెట్టి సౌమ్య

### కలెక్టర్, ఎమ్మెల్యేల ద్వారా అవార్డు ప్రధానం

### శుభాకాంక్షలు తెలిపిన ఉద్యోగులు, శ్రేయోభిలాషులు



**తాండూరు, ఆగస్టు 15 (రిపబ్లిక్ న్యూస్):** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల వ్యవసాయ విస్తరణ అధికారి శెట్టి సౌమ్యకు ఉత్తమ అవార్డు దక్కింది. శుక్రవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో అవార్డును అందుకున్నారు.వికారాబాద్ జిల్లా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిల చేతుల మీదుగా బషీరాబాద్ వ్యవసాయ అధికారిని శెట్టి సౌమ్య ఉత్తమ అవార్డును అందుకున్నారు.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ.. ఉత్తమ అవార్డు పొందడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. మరోవైపు కుటుంబ సభ్యులు తోటి ఉద్యోగులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## మండలంలో ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు.




**సిరికొండ ఆదిలాబాద్ జిల్లా బ్యూరో( ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):** సిరికొండ మండల కేంద్రంలో ఉన్న తాసిల్దార్ మరియు ఎంపీడీవో కార్యాలయాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు 79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎంపీడీవో రవీంద్ర ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ చేసి స్వతంత్ర పోరాటంలో మరణించిన స్వతంత్ర సమరయోధులను తలుచుకుంటూ మహనీయులు చూపిన బాటలో నడవాలని వారు అన్నారు. సిరికొండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్.ఇమామ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, రుణమాఫీ కాని ప్రజల్లోకి వెళుతున్నాయని రానున్న రోజుల్లో అనేక సంక్షేమ పథకాలు ప్రజల వద్దకే ప్రభుత్వం తీసుకు వస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు. నవీన్, సీనియర్ నాయకులు షేక్. ఇమామ్, కంచం లక్ష్మణ్, అమృత్ రావ్, జింక. మల్లేష్, సాజిత్, సతీష్, గురుమూర్తి, ఎల్లయ్య, రషీద్, ఇందల్, తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు రేంజ్ డిఐజి క్యాంపు కార్యాలయంలో ఘనంగా 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.

### జాతీయ పతాకాన్ని ఆవిష్కరణ చేసిన.కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 15)** కర్నూలు రేంజ్ డిఐజి క్యాంపు కార్యాలయంలో కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్ జాతీయ పతాక ఆవిష్కరణ చేసి, జెండా వందనం గావించి తదనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. పోలీసు సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మిఠాయిలు అందచేశారు.ఈ కార్యక్రమంలో డీఐజీ మేనేజర్ రత్న ప్రకాష్, డీఐజీ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## సిరికొండ మండలంలో ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు.




**సిరికొండ 15 ఆగస్టు( ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):** సిరికొండ మండల కేంద్రంలో ఉన్న తాసిల్దార్ మరియు ఎంపీడీవో కార్యాలయాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు 79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎంపీడీవో రవీంద్ర ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ చేసి స్వతంత్ర పోరాటంలో మరణించిన స్వతంత్ర సమరయోధులను తలుచుకుంటూ మహనీయులు చూపిన బాటలో నడవాలని వారు అన్నారు. సిరికొండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్.ఇమామ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, రుణమాఫీ కాని ప్రజల్లోకి వెళు తున్నాయని రానున్న రోజుల్లో అనేక సంక్షేమ పథకాలు ప్రజల వద్దకే ప్రభుత్వం తీసుకు వస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు. నవీన్, సీనియర్ నాయకులు షేక్. ఇమామ్, కంచం లక్ష్మణ్, అమృత్ రావ్, జింక. మల్లేష్, సాజిత్, సతీష్, గురుమూర్తి, ఎల్లయ్య, రషీద్, ఇందల్, తదితరులు పాల్గొన్నారు.

## పొన్న గ్రామంలో ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు.




**పొన్న 15 ఆగస్టు ( ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):** సిరికొండ మండలం పొన్నా గ్రామంలో 79వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. పొన్న గ్రామపంచాయతీ సెక్రటరీ షేక్ అజ్మత్ మాట్లాడుతూ, భారతదేశం స్వాతంత్రం పొందడానికి ఎందరో గొప్ప గొప్ప మహానుభావులు ప్రాణాలు ప్రాణంగా పెట్టి మనకు స్వాతంత్రాన్ని తీసుకువచ్చారు. కావున అలాంటి మహానుభావులను ఈరోజు స్మరించుకోవడం చాలా ఆనందంగానూ గర్వంగా ఉంది, కావున వారి బాటలోనే నడవాలని ఆయన మాట్లాడారు. ఈ సందర్భంలో గ్రామపంచాయతీ సెక్రటరీ షేక్.అజ్మత్, కారోబారి ఏరేకర్. అడెల్లు, ఫీల్డ్ అసిస్టెంట్ అత్తి. ధర్మన్న, అంగన్వాడి అనసూయ, మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది దాసరి జీవరత్నం, ఏరికార్.ప్రకాష్, బొమ్మెన. నరసయ్య, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం నుంచి ప్రశంసా పత్రం అందుకున్న ఎమ్మెల్యే దగ్గుపాటి కుమార్తె ఆశ్రిత

**పీ4 లో భాగంగా 25 కుటుంబాలను దత్తత తీసుకున్న దగ్గుపాటి అశ్రిత**

**మంత్రి పయ్యావుల, జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం**

**మున్సిపల్ కార్యాలయంలో దగ్గుపాటి అశ్రితకు ఘనంగా సన్మానం**

**అశ్రితను అభినందించిన ప్రజాప్రతినిధులు, అధికారులు**



**అనంతపురం ప్రతినిధి, ఆగస్టు 15, (రిపబ్లిక్ న్యూస్):** అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కుమార్తె దగ్గుపాటి అశ్రిత ప్రభుత్వం నుంచి ప్రశంసా పత్రం అందుకున్నారు. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీ4 కార్యక్రమంలో భాగంగా దగ్గుపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 25కుటుంబాలను దత్తత తీసుకునేందుకు ముందుకొచ్చారు. ఇప్పటికే 25 కుటుంబాలను కూడా ఎంపిక చేస్తున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలో అందరికంటే ముందుగా ఈ కార్యక్రమంపై స్పందించడమే కాకుండా 25 కుటుంబాలను దత్తతు తీసుకునేందుకు ముందుకురావడాన్ని ప్రభుత్వం గుర్తించింది. శుక్రవారం పోలీస్ పరేడ్ మైదానంలో జరిగిన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఆమెను ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ వేడుకల్లో మంత్రి పయ్యావుల కేశవ్, జాయింట్ కలెక్టర్ శివనారాయణ శర్మ చేతులో మీదుగా దగ్గుపాటి అశ్రితకు ప్రశంసా పత్రం అందజేశారు. మంత్రి పయ్యావుల కేశవ్ అశ్రితను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం జిల్లా ఎస్పీ జగదీష్ ఐపీఎస్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణ శ్రీ, టిడిపి జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, ఆర్టీసీ రీజనల్ ఛైర్మన్ పూల నాగరాజు, నియోజకవర్గ టిడిపి నాయకులు ఆమెను అభినందించారు. అంతకముందు మున్సిపల్ కార్యాలయంలో జరిగిన స్వాతంత్రదినోత్సవ వేడుకల సందర్భంగా దగ్గుపాటి అశ్రితకు సన్మానం చేశారు. నగరంలో పీ4 కార్యక్రమంపై మొట్టమొదటగా స్పందించినందుకు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, కమిషనర్ బాలా స్వామి ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు ఆమెను ఘనంగా సన్మానించారు. దగ్గుపాటి అశ్రిత ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచారని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ అన్నారు. చిన్న వయసులోనే గొప్ప నిర్ణయం తీసుకున్నారని ప్రసంశించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు స్ఫూర్తిగానే తాను 25 కుటుంబాలను దత్తతు తీసుకునేందుకు ముందుకు వచ్చానని దగ్గుపాటి ఆశ్రిత అన్నారు. పీ4 కార్యక్రమం మంచి ఫలితాలు ఇస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తన తండ్రి దగ్గుపాటి ప్రోత్సాహం వలనే ముందుకెళ్తున్నానని.. ఆయన సహకారం వలనే ఇదంతా సాధ్యమవుతోందని దగ్గుపాటి అశ్రిత తెలిపారు.

## శాసనసభ్యుని వారి కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




**ఎన్టీఆర్ జిల్లా మైలవరం ప్రతినిధి, ఆగస్టు15 (రిపబ్లిక్ న్యూస్)** విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. మువ్వన్నెల జాతీయజెండాను ఎగురవేశారు.ఈ వేడుకలకు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు, విజయవాడ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ నర్రా వాసు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.గొల్లపూడి తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు నూతలపాటి వెంకటేశ్వరరావు (నారద), బొర్రా తిరుపతిరావు, మార్కెట్ డైరెక్టర్లు తదితరులు పాల్గొని జాతీయ పతాకావిష్కరణలో పాల్గొని, స్వాతంత్ర్య యోధులను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా వారంతా దేశభక్తిని ప్రదర్శిస్తూ, దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకం అనే సందేశాన్ని ప్రజలకు తెలిపారు. ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## బహుజన సేన-కుప్పం నియోజకవర్గం క్రిస్టియన్స్ యువ విభాగ అధ్యక్షులుగా T.K యోనా



**కుప్పం ప్రతినిధి 15, ఆగస్టు (రిపబ్లిక్ న్యూస్)** కుప్పం నియోజకవర్గం క్రిస్టియన్స్ యువ విభాగ అధ్యక్షులుగా %T.K% యోనా గారిని నియమిస్తున్నట్లు బహుజన సేన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ చందు గారు నేడు ఒక ప్రకటన లో తెలియజేశారు. టీకే యోనా మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఇంతటి పదవిని ఇచ్చినందుకు బహుజన సేన లో శక్తి వంచన లేకుండా పనిచేస్తానని, బుద్ధ,పూలే అంబేద్కర్ ల భావజాలం పనిచేస్తానని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో బహుజన సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవిందప్ప,చిత్తూరు జిల్లా అధ్యక్షులు బుర్ర సతీష్, ఉపాధ్యక్షులు కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి %SSM% శివకుమార్ లకు సామాజిక ఉద్యమ జై భీములు తెలియజేశారు.

## ఉత్తమ పురస్కార అవార్డు




**ఓర్వకల్లు ప్రతినిధి, ఆగస్టు 15, (రిపబ్లిక్ న్యూస్)** ఓర్వకల్లు ఎస్సై సునీల్ కుమార్ కు 79వ స్వాతంత్ర్య వేడుకల్లో కలెక్టర్ రంజిత్ భాష, మంత్రి టీజీ భరత్, చేతుల మీదగా ఎస్సై సునీల్ కుమార్ కు ఉత్తమ పురస్కారం అవార్డు అందుకున్నారు ఇలాంటి మరెన్నో అవార్డులు అందుకోవాలని ఓర్వకల్లు మండల ప్రజలు కోరుకుంటున్నారు

## 79 వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు



**ఓర్వకల్లు ప్రతినిధి, ఆగస్టు 15, (రిపబ్లిక్ న్యూస్)** ఓర్వకల్లు నందు 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా జడ్పీ హైస్కూల్ ఓర్వకల్లు నందు హెచ్ ఎం పి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో స్కూల్ చైర్మన్ సి సంజీవ రాజు పతాకావిష్కరణ గావించారు, ఈ వేడుకలకు గ్రామ పెద్దలు జి గోవింద్ రెడ్డి,రామ భూపాల్ రెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి, అతిథులుగా హాజరయ్యారు వారి సందేశంలో మనము సమైక్యతతో దేశ ప్రతిష్ఠతను మరింత చేయాలని కోరడమైనది ఎస్ ఎస్ సి-2025లో టాపర్స్ కు బహుమతి ప్రధానము చేయబడినది



# విజలాపురం శ్రీ శారద ఇంగ్లీష్ మీడియం స్కూల్ -జూనియర్ కాలేజ్ లో ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

- డాక్టర్ మంజునాథ్ - కరస్పాండెంట్,
- జి. అముద - ప్రెసిడెంట్
- ఫారెస్ట్ డిపార్ట్మెంట్ బీట్ ఆఫీసర్ హరిబాబు







రామకుప్పం 15, ఆగస్ట్ (రిపబ్లిక్ న్యూస్)
స్థానిక రామకుప్పం మండలం విజలాపురం లో శ్రీ శారద ఇంగ్లీష్ మీడియం స్కూల్%ఊ%జూనియర్ కాలేజ్ లో ఘనంగా 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ వేడుకలకు పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఉపాధ్యాయులు మరియు తల్లితండ్రులు, అతిథిగా ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ హరిబాబు, కళాశాల ప్రిన్సిపల్ జి. అముద గారు పాల్గొన్నారు.%ణతీ%.మంజునాథ్ కరస్పాండెంట్ గారు మాట్లాడుతూ 79వ స్వతంత్ర దినోత్సవాన్ని (పర్యావరణం పరిరక్షణ ) గురించి విద్యార్థులకు తెలియజేస్తూ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ హరిబాబు ఆధ్వర్యంలో కళాశాల ఆవరణంలో చెట్లను నాటి విద్యార్థులకు చెట్లను బహుకరించడం జరిగింది అన్నారు. ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ హరి బాబు, కళాశాల ప్రిన్సిపాల్ అముద గారు మాట్లాడుతూ ఎంతోమంది త్యాగమూర్తుల ఫలితంగానే భారతదేశానికి స్వతంత్రం వచ్చిందని, మువ్వన్నెల జెండాకు వందన సమర్పణ చేసి, స్వాతంత్ర సమరయోధులు జాతిపిత మహాత్మా గాంధీ, గారి పటాలకు పుష్పాలు సమర్పించి ఘన నివాళులర్పించారు. త్యాగధనుల కృషి ఫలితమే స్వాతంత్ర దినోత్సవమని, జాతీ రత్నాల స్ఫూర్తితో ప్రజాసేవకు అంకితమై దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం అవుదాం అని తెలియజేశారు, అనంతరం విద్యార్థులు కల్చరల్ డాన్స్ పాటలతో హొరెత్తించారు. ఈ కార్యక్రమంలో శ్రీ శారద ఇంగ్లీష్ మీడియం స్కూల్ %ఊ% జూనియర్ కాలేజ్ కరస్పాండెంట్ డాక్టర్ మంజునాథ్, ప్రిన్సిపల్ జి అమ్ముదా, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ హరిబాబు, హెడ్మాస్టర్ యం. దౌలత్ మరియు అధ్యాపకులు %ఊ% విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేయాలి

- పాఠశాల అభివృద్ధిలో గ్రామస్తుల సహకారం అభినందనీయం - దాతల సహకారంతో పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తాం
- కొండాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోబ్యానాయక్





పెద్దేముల్, ఆగస్టు 15(రిపబ్లిక్ న్యూస్): విద్యార్థుల అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని హెచ్ఎం గోబ్యానాయక్ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కొండాపూర్ ప్రాథమిక పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా గ్రామానికి చెందిన రిటైర్డు ఎస్ఐ మహిపాల్ రెడ్డి పాఠశాలకు ఆహుజ కంపెనీ సౌండ్ సిస్టం, విద్యార్థులకు గ్రామానికి చెందిన హజర్, గఫార్ నోట్ బుక్స్, అంజిలయ్య బ్యాగులు, ముత్తాలిఫ్ ప్లేట్స్, గ్లాసులు అందజేశారు. అనంతరం హెచ్ఎం గోబ్యానాయక్ మాట్లాడుతూ.. పాఠశాల అభివృద్ధిలో గ్రామస్తుల సహకారం మరువలేనిదని తెలిపారు. గ్రామానికి చెందిన పలువురు పాఠశాలకు వివిధ రూపాల్లో సహాయ సహకారాలు అందించడం హర్షణీయమన్నారు. ఇదే స్ఫూర్తితో మరికొంతమంది దాతలు ముందుకు వచ్చి పాఠశాల అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్యాబోధన అందుతుందని తెలిపారు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలకే తమ పిల్లలను పంపించాలని కోరారు. అనంతరం దాతలందరిని శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంతోష్, సలీం, మాజీ సర్పంచ్ చంద్రయ్య, గ్రామస్తులు లాజర్, చందర్ నాయక్, మహిపాల్, వెంకటయ్య, ఇసాక్, రామకృష్ణ, అమృతయ్య, కిషన్, రూప్సింగ్, శివకుమార్, పండరి, పంచాయతీ కార్యదర్శి రమేష్ గుప్తా, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





కర్నూలు ప్రతినిధి ఆగస్టు 15 (రిపబ్లిక్ న్యూస్)
79వ స్వాతంత్రదినోత్సవాని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక మాధవనగర్ లోని నారాయణ పాఠశాలలో ప్రిన్సిపల్ మహమ్మద్ అల్తాఫ్ అధ్యర్యంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు. వేడుకలకు పాఠశాల ఏజిఎం అన్వర్ భాష ముఖ్య అతిధిగా హాజరై మువ్వన్నెల జెండా పతాకావిష్కరణ చేసి, జాతీయ జెండాకు గౌరవ వందనం గావించిన అనంతరం దేశం కోసం ప్రాణ త్యాగం చేసినత్యాగ మూర్తుల గురించి విద్యార్థులకు వివరించారు. భారత స్వాతంత్ర పోరాటం ఎందరో త్యాగాలకు ప్రతీక, అహింస సిద్ధాంతాన్ని ఏకతాటిపై నడిపించిన దేశ నాయకులు కోట్లాది మంది భారతీయుల్లో స్ఫూర్తిని నింపినందుకే మనం స్వేచ్ఛ ఫలాలు అనుభవిస్తున్నామని గుర్తుచేశారు. స్వాతంత్ర్యం కోసం పోరాడిన భగత్ సింగ్ ,సుభాష్ చంద్రబోస్, చంద్రశేఖర్ ఆజాద్, మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ,సర్దార్ వల్లభాయ్ పటేల్ ,ఝాన్సీ లక్ష్మీబాయి, జవహర్ లాల్ నెహ్రూ వేష ధారణ అందరిని ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థులు పిరమిడ్స్ దేశభక్తి గేయాలు గీతాలాపన, సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నాగేశ్వరి, రాధ,ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మారుమూల ప్రాంతానికి విద్యాలయాన్ని తీసుకొచ్చిన గొప్ప వ్యక్తి పరిటాల రవి

**పేదింట విద్యా వెలుగులు నింపిన సూర్యుడు.. పరిటాల రవి**

**స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే పరిటాల సునీత**

**పేరూరు ఎంజేపీ పాఠశాలలో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు**

**పాఠశాల అభివృద్ధికి లక్ష రూపాయలు అందజేసిన ఎమ్మెల్యే సునీత**

**ఎమ్మెల్యే స్ఫూర్తితో మరికొందరు ముందుకొచ్చి రూ.4.50లక్షల విరాళం**





అనంతపురం రాప్తాడు, ఆగస్టు 15, (రిపబ్లిక్ న్యూస్):
మారుమూల ప్రాంతానికి గురుకుల పాఠశాల తీసుకొచ్చిన గొప్ప వ్యక్తి పరిటాల రవి అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం పేరూరు ఎంజేపీ బాలుర గురుకుల పాఠశాలలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పాఠశాలకు వచ్చిన ఎమ్మెల్యేకు విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికారు. ముందుగా ఆమె స్వాతంత్ర సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ పతకాన్ని ఆవిష్కరించి వందనం చేశారు. అనంతరం చిన్నారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను ఆసక్తిగా తిలకించారు. స్వాతంత్ర సమరయోధుల వేషధారణలో ఉన్న చిన్నారులను ఎమ్మెల్యే సునీత ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతతో పాటు సీఐ శ్రీధర్ విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగారు. జెండా ఆవిష్కరణ ఎలా చేయాలి, జెండా రంగులు, ఎవరు రూపకల్పన చేశారు, అయన జన్మించిన రాష్ట్రం, జిల్లా గురించి, ఆగస్టు 15న జెండా ఎవరు ఎగురవేస్తారు వంటి ప్రశ్నలు అడిగారు. వీటిలో సరైన సమాధానాలు చెప్పిన వారికి సీఐ శ్రీధర్ ప్రశంసిస్తూ పెన్నులు బహుమతి ఇచ్చారు. అలాగే ఎమ్మెల్యే సునీత పాఠశాల అభివృద్ధికి లక్ష రూపాయలు విరాళం ప్రకటించారు. సీఐ శ్రీధర్ తో పాటు స్థానిక టీడీపీ నాయకులు, మండల నాయకులు 10 నుంచి 20వేల చొప్పున విరాళాలు ప్రకటించారు. ఇలా మొత్తం రూ.4.50లక్షలు విరాళంగా వచ్చింది. ఈ సందర్భంగా విరాళాలు ఇచ్చిన ప్రతి ఒక్కరికీ ఎమ్మెల్యే సునీత అభినందించారు. ఒకప్పుడు ఈప్రాంతం వారు చదువుకోవాలంటూ సుదూర ప్రాంతాలకు వెళ్ళాల్సి వచ్చేదన్నారు. అలాంటి సమయంలో ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అప్పటి మంత్రి పరిటాల రవీంద్ర చొరవ తీసుకుని గురుకుల పాఠశాల వచ్చేలా చేశారన్నారు. ఎంతో మంది పేదల ఇంట విద్యా వెలుగులు పంచిన వ్యక్తి పరిటాల రవి అన్నారు. ఆ రోజు ఈ పాఠశాల తీసుకురావడం వలనే వేల మంది విద్యార్థులకు భవిష్యత్ ను ఇచ్చినట్లైందన్నారు. రామగిరి ప్రాంతానికి తాను కూడా బాలికల గురుకుల పాఠశాల తీసుకొచ్చానన్నారు. ఈరెండు పాఠశాలల అభివృద్ధికి ఎంతో మంది సహకరించారన్నారు. స్వాతంత్ర దినోత్సవం రోజున మీ పాఠశాల అభివృద్ధికి దోహదపడిన వారిని గుర్తు చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. పిల్లలు చిన్నప్పటి నుంచి దేశ భక్తి, క్రమశిక్షణ అలవరుచుకోవాలని సూచించారు. సెల్ ఫోన్లకు దూరంగా ఉండి.. ఉన్నత లక్ష్యాలతో ముందుకెళ్లాలన్నారు. రేపు మీరు చదివిన పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే సునీత సూచించారు..

## రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ ప్రధాన కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేసిన చైర్మన్ మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్**



ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, ఆగస్టు15 (రిపబ్లిక్ న్యూస్)
నగరంలోని లబ్బీపేటలోని రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం రాష్ట్ర మైనారిటీస్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్ జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. ముందుగా అందరికీ స్వాతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ఎంతో మంది మహనీయులు తమ ప్రాణాలను త్యాగం చేశారని, వారి త్యాగాలను ప్రతీ ఒక్కరూ స్మరించు కావాల్సిన అవసరం ప్రతీ ఒక్కరి పైన ఉందన్నారు.కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ యాకుబ్ భాష, అకౌంట్ ఆఫీసర్ శాస్త్రి, రీజినల్ మేనేజర్ సుబ్బారావు, కార్యాలయ సిబ్బంది, టీడీపీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఫిరోజ్, మైనారిటీ నాయకులు మతీన్ హఫీజ్, విజయవాడ సెంట్రల్ నియోజక వర్గం మైనారిటీ సెల్ ఇంచార్జ్ గౌస్, టిడిపి ఎన్.ఆర్.ఐ కమిటీ సభ్యులు రఫీ, మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి దిల్షికర్, మైనారిటీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఖలీల్, సెంట్రల్ ఈస్ట్ ఉపాధ్యక్షులు అబ్దుల్ గఫ్ఫార్, మైనారిటీ నాయకులు సుభాని, హనీఫ్, రహీం, యం.డి చాంద్ బాషా, యం.డి నయీమ్ టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 15 ( రిపబ్లిక్ న్యూస్)
జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని అంబారీపేట గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు ఆరెల్లి మహేష్ ఆధ్వర్యంలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాటి స్వాతంత్రోద్యమ పోరాట ఫలితాలు, త్యాగాల వల్లే నేడు స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నామని ఆరెల్లి మహేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి దొమ్మాటి విజయ్ కుమార్, ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఆరెల్లి అనిల్, అంబేద్కర్ సంఘం గౌరవ అధ్యక్షుడు లింగంపల్లి లింగయ్య, నాయకులు ఆరెల్లి సదన్, బాపురాజు, ఆరెల్లి శ్రీహరి, ఆరెల్లి శంకరయ్య, లచ్చయ్య, గంగయ్య, మల్లేష్, కనుకయ్య,లింగంపల్లి స్వామి, మెడపట్ల శరీష్, చెప్యాల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# త్రుటిలో తప్పిన ప్రమాదం



సిరికొండ ఆదిలాబాద్ జిల్లా బ్యూరో (ప్రజా రిపబ్లిక్ న్యూస్):
సిరికొండ మండల కేంద్రంలోని బోయవాడలో గత రాత్రి కురిసిన భారీ వర్షానికి సంటి. లస్సన్న యొక్క ఇంటి వెనక భాగంలో ఉన్న మట్టిగోడ కూలిపోవడం జరిగింది. చిన్నచిన్న గాయాలతో ఎలాంటి ప్రాణహాని జరగకుండా బయటపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న సిరికొండ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్.ఇమామ్ స్థానిక తహసిల్దార్ కు సమాచారం అందించారు. వెంటనే గిర్దవారి రాజేశ్వర్ ఘటనాస్థలికి వెళ్లి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వెంటనే వివరాలు మొత్తం జిల్లా కలెక్టర్ వద్దకు పంపి తగిన ఆర్థిక సాయం అందే విధంగా చూస్తామని వారు అన్నారు. ఈ సందర్భంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్. ఇమామ్ మాట్లాడుతూ బోత్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే.గజేందర్ గారితో మాట్లాడి వెంటనే ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యేవిధంగా మంత్రి గారి దృష్టికి తీసుకు వెళ్తామని, ఇంకా ఇలాంటి పరిస్థితిలో ఎవరు ఉన్నా అందరికీ ఇందిరమ్మ ఇండ్లు వచ్చే విధంగా ఆడే గజేందర్ ద్వారా మంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లి ఇండ్లు మంజూరు అయ్యేవిధంగా చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్. ఇమామ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దుర్వ ఆనంద్ రావు,మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు.నవీన్ మండల సీనియర్ నాయకులు షేక్.ఇమామ్ కంచం. లక్ష్మణ్ డిఎక్స్, జంక.మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు పరేడ్ గ్రౌండ్ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో వేడుకలు ఉన్నత సేవలందించిన వారికీ పురస్కరాలు





ఆదిలాబాద్ జిల్లా బ్యూరో ( ప్రజా రిపబ్లిక్ న్యూస్) స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలో సందర్భంగా ఆదిలాబాద్ పట్టణంలో గల పోలీసు పరేడ్ గ్రౌండ్ లో అధికారికంగా నిర్వహించిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్సి,ఎస్టీ,బీసీ,మైనార్టీ ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ని సన్మానించారు. ఈ సందర్భంగా పలు విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అదేవిధంగా శాఖల వారిగా అవార్డులు అందజేసి పలు శాఖల ఏర్పాటు చేసిన స్టాల్ లను సందర్శించారు.

# వీరుల త్యాగ ఫలాలను స్మరించుకుందాం

**కులమతాలకు అతీతంగా కర్నూలులో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**



కర్నూలు ప్రతినిధి
ఆగస్టు 15(రిపబ్లిక్ న్యూస్)
కర్నూలు నగరంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవం దేశభక్తి ఉత్సాహంతో ఘనంగా నిర్వహించారు.నగరంలో కొత్తపేట ప్రాంతంలో వివిధ సంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రజలు కులమతాలకు అతీతంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జాతీయ గీతం ఆలపించగా, దేశభక్తి నినాదాలు మార్మోగాయి.మాజీ కార్పొరేటర్ నరసింహులు యాదవ్ మాట్లాడుతూ...."స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను మరువరాదు. వారి త్యాగఫలాన్ని కాపాడుకోవడం ప్రతి పౌరుడి కర్తవ్యం" అన్నారు.ఈ సందర్భంగా అడ్వకేట్ రవికుమార్, చంద్రశేఖర్ శర్మ, పాస్టర్ బాలరాజు, మౌలిసాబ్ ముస్తఫా దేశ ఐక్యత, సౌభ్రాతృత్వం అవసరాన్ని ప్రస్తావించారు.ఈ కార్యక్రమంలో పండు, హనీఫ్, జావీద్, ఉదయ్, షరీఫ్, శ్రీను, ఫరూక్, శివ, దేవరాజ్, సోహెల్, భాష, బతుకన్న, చిన్న, షేక్షా తదితరులు పాల్గొన్నారు. అనంతరం జాతీయ పతాకానికి వందనం చేసి, పిల్లలకు స్వీట్లు పంచారు.

# మహనీయుల త్యాగాలను మరవద్దు

**రాయలసీమ సాగునీటి సాధన సమితి కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు.**



**నంద్యాల ఆగస్టు 15 (రిపబ్లిక్ న్యూస్) :**
ఎందరో వీరులు, యోధులు నేలతల్లి రుణం తీర్చుకోవడానికి తమ ప్రాణాలను అర్పించారనీ ఆ మహనీయుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి ఉపాధ్యక్షులు వై.యన్.రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నంద్యాల సమితి కార్యాలయంలో 79 వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి స్వతంత్ర వేడుకలను సమితి కార్యవర్గ సభ్యులు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా వేడుకలలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ..కులమతాలకు అతీతంగా బీద గొప్ప తేడా లేకుండా భిన్నత్వంలో ఏకత్వముగా మన భరత జాతి ఖ్యాతిని నిలబెట్టే పండుగ ఇదని తెలిపారు. స్వతంత్రం వచ్చి 79 సంవత్సరాలు అవుతున్నా చాలా ప్రాంతాలలో త్రాగు, సాగు నీటికి ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పని చేసినప్పుడే స్వతంత్రం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుల త్యాగాలకు ఫలితం వుంటుందని స్పష్టం చేసారు.
ఈ జెండా పండుగ వేడుకలలో సమితి కార్యవర్గ సభ్యులు ఏరువ రామచంద్రారెడ్డి, చెరుకూరి వెంకటేశ్వర నాయుడు, మహమ్మద్ ఫర్వేజ్, మహేశ్వరరెడ్డి, సౌదాగర్ ఖాసీం మియా, నిట్టూరు సుధాకర్ రావు, కొమ్మా శ్రీహరి, భాస్కర్ రెడ్డి, పట్నం రాముడు, మహబూబ్ భాష, న్యాయవాది అసదుల్లా, కృష్ణమోహన్ రెడ్డి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## కళారాధన,దివ్యాంగుల సంక్షేమ సంఘం,క్రీడా సమాఖ్య కార్యాలయం స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**. జాతీయ పతాకం ఆవిష్కరణ చేసిన డాక్టర్ రవి కృష్ణ**



**నంద్యాల ఆగస్టు 15 (రిపబ్లిక్ న్యూస్) :**
నంద్యాల కళారాధన,జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం, క్రీడా సమాఖ్య కార్యాలయం వద్ద ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ 79వ దేశ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పతాక వందనం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తాము ఎంచుకున్న రంగంలో అంకితభావంతో పనిచేసి దేశఅభివృద్ధిలో పాలుపంచుకోవలసిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎం.పీ.వి. రమణయ్య,కార్యదర్శి రామలింగం, ఉపాధ్యక్షులు సుబ్బారెడ్డి ,వెంకటరావు, సంయుక్త కార్యదర్శి చలపతి, కార్యవర్గ సభ్యులు రంగస్వామి, వీర భరతుడు,దివ్యాంగ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు షాహీనూర్, జిల్లా చెస్ సంఘం కార్యదర్శి సుబ్బారెడ్డి, కళారాధన కార్యవర్గ సభ్యులు శివరామిరెడ్డి,రామయ్య, వాసు ,కార్యాలయ కార్యదర్శి మధు, వెంకటేశ్వర్లు, సూర్య తదితరులు పాల్గొన్నారు .

## సేవా స్ఫూర్తి తో పనిచేసిన మేప్మా సిబ్బందికి ప్రశంసా పత్రాల ప్రదానం



**కర్నూలు ప్రతినిధి ఆగస్టు 15(రిపబ్లిక్ న్యూస్)** 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని కర్నూలు మునిసిపల్ కార్పొరేషన్ యూపీఏ విభాగం ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమలలో స్ఫూర్తి తో పనిచేసిన మేప్మా సిబ్బందికి కమిషనర్ ప్రశంసా పత్రాలు అందజేశారు. పట్టణ మిషన్ సమన్వయకర్త హోదాలో పి. విజయభారతి, కో ఆర్డినేటర్ హోదాలో పి. అరునమ్మ తమ నిబద్ధతతో, సమయపాలనతో మేప్మా కార్యక్రమాల్లో విశేష ఫలితాలు సాధించినందుకు గౌరవించబడ్డారు. రిసోర్స్ పర్సన్స్ హోదాలో దండు ఉమాదేవి ,పి. సుజాత, బి. జయలక్ష్మి, పి. రసూల్ బీ, ఎ. రేణుక, టి. నర్మల, ఎం. శకుంతల, కె. లక్ష్మీదేవి, ఎ. సంగీత, ఎస్. శాలూ బీ, జి. మాధవి, కె. నందిని, బి. అరుణ, పి. రుద్రమ్మ, పి. పర్వీన్, ఎం. రాణి %–% వీరందరూ మహిళా సంఘాల అభివృద్ధి, ఆత్మవిశ్వాసం పెంపు, స్వయం ఉపాధి ప్రోత్సాహం వంటి సాసా నూతన సంఘాల సమూహం ఏర్పాటు రంగాల్లో కీలక పాత్ర పోషించారు. కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ మేయర్ బి వై రామయ్య కార్పొరేటర్లు మున్సిపల్ శాఖ అధికారులు సిబ్బందికి ప్రశంసలు తెలుపుతూ, భవిష్యత్తులో మరింత సేవాస్ఫూర్తితో పనిచేయాలని ఆకాంక్షించారు.

## ఉత్తమ సేవ పురస్కారాన్ని అందుకున్న నాగమణి



**కర్నూలు ప్రతినిధి ఆగస్టు 15(రిపబ్లిక్ న్యూస్)**
79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో వేడుకలు ఘనంగా నిర్వహించారు ఇందులో భాగంగా ఉత్తమ ప్రతిభ కనబరచిన పలు విభాగాల సిబ్బందికి ఆసుపత్రి సూపెరిండేంట్ మరియు నర్సింగ్ సూపెరిండేంట్ ప్రశంసా పత్రాలు అందజేశారు. ఎఫ్ ఎన్ ఓ హోదాలో ఎస్ .నాగమణి తమ నిబద్ధతతో, సమయపాలనతో విశేష ఫలితాలు సాధించినందుకు నర్సింగ్ సూపెరిండేంట్ సావిత్రిబాయి చేతుల మీదు గా ఉత్తమ ఉద్యోగిగా ప్రశంసాపత్రం అందుకొన్నారు. ఈ క్రమంలో నర్సింగ్ సూపెరిండేంట్ సావిత్రిబాయి ఎస్ .నాగమణి కి ప్రశంసలు తెలుపుతూ, భవిష్యత్తులో మరింత సేవాస్ఫూర్తితో పనిచేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వివిధ శాఖల ఉద్యోగులు డాక్టర్లు వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఇండస్ట్రియల్ హబ్ ను ప్రగతిరథంలో నడిపిస్తాం

**కర్నూలులో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు- జిల్లా అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది**

**రాష్ట్ర పరిశ్రమలు,ఫుడ్ ప్రాసెసింగ్, వాణిజ్యం శాఖ మంత్రి టీ.జీ భరత్**






**కర్నూలు ప్రతినిధి ఆగస్టు 15(రిపబ్లిక్ న్యూస్)**
కర్నూలు జిల్లా పారిశ్రామిక ప్రగతి శరవేగంగా కొనసాగుతోందని పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్, వాణిజ్య శాఖ మంత్రి టి.జి. భరత్ అన్నారు. కర్నూలు నగరంలోని జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా మంత్రి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. పతాకావిష్కరణ అనంతరం మంత్రి, కలెక్టర్, ఎస్పీ సాయుధ దళాల గౌరవ వందనాన్ని స్వీకరించారు. పోలీసు, ఎస్ఆర్డీఎఫ్, హోమ్‌గార్డ్స్, ఎన్సీసీ కేడెట్ల అద్భుత పరేడ్ ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.

### స్వాతంత్ర్య సమరయోధులకు గౌరవం

వేడుకల సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల వారసులకు శాలువాలు, పూలమాలతో సన్మానం చేశారు. మంత్రి టి.జి. భరత్ మాట్లాడుతూ, జిల్లా అభివృద్ధి దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఓర్వకల్ మెగా ఇండస్ట్రియల్ హబ్‌లో 9719 ఎకరాల విస్తీర్ణంలో పలు పరిశ్రమలు త్వరలో ఉత్పత్తి ప్రారంభించనున్నాయని, మరికొన్ని పరిశ్రమలు త్వరలో స్థాపించబడతాయని తెలిపారు. ఈ పరిశ్రమల ద్వారా జిల్లా యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కలుగుతాయని చెప్పారు.

### ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు దేశభక్తి గీతాలు, జానపద గేయాలు, నృత్యాలు, నాటికలతో ప్రేక్షకులను అలరించారు. ప్రధానంగా పాల్గొన్న పాఠశాలలు : ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల (బి క్యాంప్, కర్నూలు). డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకులం పాఠశాల (దిన్నెదేవరపాడు). కెజిబివి (కృష్ణగిరి). సిస్టర్ స్టానిస్లస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల



### మంత్రి ప్రకటించిన క్యాష్ ప్రైజ్ ఫలితాలు

–మొదటి బహుమతి : ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల %– ?25,000
– రెండవ బహుమతి : కెజిబివి (కృష్ణగిరి) %– ?20,000
– మూడవ బహుమతి : సిస్టర్ స్టానిస్లస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల %– ?15,000
నాలుగవ బహుమతి : డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకులం పాఠశాల %– ?10,000

### శకటాల ప్రదర్శనలో ఆకట్టుకున్న శాఖలు

జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖలు సాధించిన ప్రగతిని ప్రతిబింబిస్తూ శకటాల ప్రదర్శన జరిగింది.
**పాల్గొన్న శాఖలు:** పోలీస్ శాఖ %–% ఫాల్కన్ వాహనం. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డిఆర్డిఏ). ఉపాధి హామీ (డ్వామా). గృహ నిర్మాణ శాఖ. వ్యవసాయ శాఖ. జిల్లా వైద్య %ఢ% ఆరోగ్య శాఖ. విద్యా శాఖ (సర్వ శిక్ష అభియాన్). అగ్నిమాపక శాఖ. అటవీ శాఖ. పౌర సరఫరాల శాఖ. సహకార (కో–ఆపరేటివ్) శాఖ

**బహుమతులు:**
మొదటి బహుమతి : విద్యా శాఖ
రెండవ బహుమతి : డిఆర్డిఏ %ఢ% గృహ నిర్మాణ శాఖ
మూడవ బహుమతి : ఉపాధి హామీ శాఖ




### స్టాల్స్ ప్రదర్శన

79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వివిధ శాఖలు అభివృద్ధి ప్రగతిని ప్రతిబింబించే స్టాల్స్‌ను ఏర్పాటు చేశాయి : సమాచార %ఢ% పౌర సంబంధాల శాఖ,వైద్య మరియు ఆరోగ్య శాఖ,సమగ్ర శిక్ష %ఢ% పాఠశాల విద్యా శాఖ,జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (డిఆర్డిఏ),పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ %–% మెప్మా,జిల్లా స్త్రీ %ఢ% శిశు అభివృద్ధి సంస్థ,పౌర సరఫరాల శాఖ,పశుసంవర్ధక శాఖ,విభిన్న ప్రతిభావంతుల, హిజ్రాల మరియు వృద్ధుల సంక్షేమ శాఖ,ఎస్సీ కార్పొరేషన్,గిరిజన సంక్షేమ శాఖ,బిసి కార్పొరేషన్,మైనారిటీ సంక్షేమ శాఖ,రెడ్ క్రాస్ సొసైటీ,ఉద్యాన శాఖ,ఏపి మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ (ఏపిఎంఐపి)

### వేడుకల సమగ్ర ఏర్పాట్లు

జిల్లా పోలీసు శాఖ, రెవెన్యూ, మున్సిపల్, అగ్నిమాపక, ఆరోగ్య, విద్య, గ్రామీణాభివృద్ధి శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేశారు. పరేడ్ మైదానం జాతీయ జెండాలు, పూలతో అందంగా అలంకరించబడింది. ప్రజలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సాహంగా వేడుకలను వీక్షించారు. చివరగా, రాష్ట్ర మంత్రి టి.జి. భరత్, కలెక్టర్ పి. రంజిత్ బాషా, ఎస్పీ విక్రాంత్ పాటిల్, జాయింట్ కలెక్టర్ డా. బి. నవ్య తదితరులు స్టాల్స్ సందర్శించి, ఏర్పాట్లను అభినందించారు.

## కర్నూలు ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ఘనంగా 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.





**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 15)**
జాతీయ పతాకాన్ని ఆవిష్కరణ చేసిన .కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్.
కర్నూలు జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఎపిఎస్పీ 2 వ బెటాలియన్ కమాండెంట్ శ్రీమతి దీపికా పాటిల్ ఐపియస్ తో కలిసి జాతీయ పతాక ఆవిష్కరణ చేసి, జెండా వందనం గావించి తదనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు.
పోలీసు సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.
మిఠాయిలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సిఐ తేజ మూర్తి, స్పెషల్ బ్రాంచ్ ఎస్సైలు హనుమంతయ్య , ఖాజావలి, వేణుగోపాల రాజు, రంగయ్య, ఎస్పీ సిసి సాకేత్ మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## నగరపాలకలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**కర్నూలు ప్రతినిధి ఆగస్టు 15(రిపబ్లిక్ న్యూస్)**
నగరపాలక సంస్థ కార్యాలయంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నగర మేయర్ బి.వై. రామయ్య, కమిషనర్ పి.విశ్వనాథ్‌తో కలిసి జాతీయ జెండాను ఎగురవేశారు. పిల్లలు జాతీయ గీతాలు, ప్రసంగాలు చేసి వేడుకకు విశేష ఆకర్షణగా నిలిచారు. ఆయా విభాగాల్లో ప్రతిభ కనబరిచిన అధికారులకు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. మున్సిపల్ కార్యాలయం ప్రాంగణం జాతీయ జెండా రంగులతో అలంకరించారు. చివరిగా జాతీయ సమగ్రత, సామరస్యానికి ప్రతీకగా జాతీయ గీతంతో కార్యక్రమం ముగిసింది. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం మనకు సులభంగా రాలేదని, అనేకమంది స్వాతంత్ర్య సమరయోధుల త్యాగఫలమే మనం ఈ రోజు స్వేచ్ఛా జీవనం



పొందుతున్నామన్నారు. మనందరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కమిషనర్ మాట్లాడుతూ.. పరిశుభ్ర కర్నూలు, పచ్చని కర్నూలు సాధనలో ప్రతి పౌరుడి భాగస్వామ్యం కీలకమని, ప్రభుత్వం అమలు చేస్తున్న స్వచ్ఛ భారత్, హరితహారం, ప్లాస్టిక్ నిషేధం వంటి కార్యక్రమాలను ప్రజలు సక్రమంగా అమలు చేస్తే మన నగరం రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయాల సాధనకు ప్రతి పౌరుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, ఆర్ఓలు జునైద్, ఇశ్రాయేల్, అకౌంట్స్ ఆఫీసర్ చుండి, ఎంఈ మనోహర్ రెడ్డి, టిపిఆర్ఓ శ్రీనివాసులు, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, కార్పొరేటర్లు లక్ష్మీకాంత్ రెడ్డి, క్రిష్ణకాంత్, అర్షియా ఫర్హీన్, నిలోఫర్, షాజహాన్, సూపరింటెండెంట్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# జిల్లాను స్వర్ణ అనంతపురముగా అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తాం

## సంక్షేమం,అభివృద్ధిని నెరవేర్చేందుకు రాత్రి పగలు కష్టపడి పని చేస్తున్నాం

## సంక్షేమ ఫలాలను ప్రజలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలి -రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్








**అనంతపురం ప్రతినిధి, ఆగస్టు 15,(రిపబ్లిక్ న్యూస్):** నగరంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో శుక్రవారం ఉదయం 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ జాతీయ పతాకావిష్కరణ చేసి జాతీయ గీతాలాపన చేశారు. అనంతరం పెరేడ్ కమాండర్ చే రాష్ట్రీయ సెల్యూట్ ను మంత్రి స్వీకరించారు. తదనంతరం మంత్రి పెరేడ్ సందర్శన చేశారు. ఆ తర్వాత పెరేడ్ బృందం చే మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు. అనంతరం మంత్రి స్వాతంత్ర్య దినోత్సవ సందేశం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అనంతపురం, హిందూపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, పార్థసారథి, ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, జిల్లా పరిషత్ చైర్పర్సన్ బోయ గిరిజమ్మ, జిల్లా ఎస్పీ పి.జగదీష్, ఎమ్మెల్యేలు దగ్గుపాటి ప్రసాద్, బండారు శ్రావణి శ్రీ, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్, నగరపాలక సంస్థ మేయర్ వసీం, జిల్లా జడ్జి భీమారావు, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, ఎఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి, డిఎఫ్ఓ విగ్నేష్ అప్పావు, డిఆర్ఓ ఏ.మలోల, ఏడిసిసి బ్యాంక్ చైర్మన్ కేశవరెడ్డి, ఆర్టీసీ జోనల్ చైర్పర్సన్ పూల నాగరాజు, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ సభ్యులు గంగారామ్, కార్పొరేషన్ డైరెక్టర్లు పిఎల్ఎన్ మూర్తి, కే.కొండన్న, పరమేశ్వర్, ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి.రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అందరికీ హృదయ పూర్వక స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనేక మంది స్వాతంత్ర్య సమరయోధుల పోరాట ఫలం, అమర వీరులు చేసిన ఎనలేని త్యాగాల ఫలితంగా మన దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు.జిల్లా నుండి పప్పూరు రామాచార్యులు, కైప సుబ్రమణ్య శర్మ, గుత్తి కేశవ పిళ్ళై, ఐదుకల్లు సదాశివన్, గుత్తి రామకృష్ణ, పెద్దగొంది కొండప్ప శ్రేష్టి, జీవరత్నమ్మ, ఆదిశేషయ్య, హంపన్న వంటి ఎందరో మహానుభావులు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారు. అలాంటి త్యాగమూర్తులకు ఈ సందర్భంగా నమస్సుమాంజలి ఘటిస్తున్నాను.ఆజాదికా అమృత్ మహోత్సవ్ లో భాగంగా స్వాతంత్ర్యాన్ని సాధించి 78 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు "హర్ ఘర్ తిరంగ" పేరుతో ఆగష్టు 5వ తేదీ నుండి 15వ తేదీ వరకు వివిధ కార్యక్రమాలు విజయవంతంగా చేపట్టామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో కులం, మతం, పార్టీలకతీతంగా, రాగ ద్వేషాలు లేకుండా, ప్రజల అభివృద్ధే ధ్యేయంగా, విజన్ 2047తో స్వర్ణ అనంతపురం లక్ష్యంగా అర్హులైన ప్రతి కుటుంబానికి సూపర్ 6 పథకాలతో పాటు మరెన్నో సంక్షేమ ఫలాలను అందిస్తూ.. అభివృద్ధి కార్యక్రమాలు వాయువేగంతో చేపడుతూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకుంటున్నాం.గత 2024 ఎన్నికల్లో మన రాష్ట్రంలో ఎన్డీఏ కూటమికి చారిత్రక విజయం అందించి మహెూన్నతమైన బాధ్యతలు అప్పగించిన విధంగా అభివృద్ధిలో మనమందరం ముఖ్యమంత్రికి అండగా నిలవాలని సవినయంగా కోరుకుంటున్నాను. రాష్ట్రం పునర్నిర్మాణానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నాం. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు ఇప్పటికే దాదాపు 99 శాతం అమలు చేయడమే కాకుండా మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్నా సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా భావించి ప్రజల ఆశలను, ఆకాంక్షలను నెరవేర్చేందుకు ఎప్పటికప్పుడు లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకోసం రాత్రి పగలు కష్టపడి పని చేస్తూ 2047 నాటికి ప్రపంచంలోనే మనం నంబర్ వన్ గా ఉండేలా కార్యాచరణ అమలు చేస్తున్నాం.పారదర్శకమైన పరిపాలనను సాగించడంలో జిల్లా కలెక్టర్, ప్రజా ప్రతినిధులు, అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి జిల్లాను "స్వర్ణ అనంతపురము"గా అగ్రస్థానంలో నిలిపేందుకు అంకితభావంతో కృషి చేద్దామన్నారు.

### హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టు

చరిత్రలో ఎన్నడు లేని విధంగా హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టు అభివృద్ధి పనులను 3,850 కోట్ల రూపాయలతో చేపట్టాం. రికార్డు స్థాయిలో ఈ సీజన్లోనే కేవలం 100 రోజుల్లోనే కాలువ వెడల్పు పనులను పూర్తి చేసి, మొదటి దశలో గుంతకల్లు మండలం కసాపురం నుంచి జీడిపల్లి వరకు నీటి సామర్థ్యం 2,200 క్యూసెక్కుల నుంచి 3,850 క్యూసెక్కుల రెట్టింపు సామర్థ్యంతో తీసుకొస్తున్నాము. రాగులపాడు పంప్ హౌస్ వద్ద 10 పంపుల ద్వారా నీటి పంపింగ్ చేస్తున్నాం. దానివల్ల జీడిపల్లి రిజర్వాయర్ కేవలం మూడు రోజుల్లోనే నిండింది. ప్రస్తుతం పీఏబీఆర్ డ్యాంను నింపుతున్నాం. కాలువలకు తూములు కడుతూ అన్ని చెరువులకు హంద్రీనీవా ద్వారా రెండు పంటలకు నీరందిస్తాం. జిల్లాలో 1,52,417 ఎకరాల ఆయకట్టును అభివృద్ధి చేసే లక్ష్యంతో పని చేస్తున్నాం. హెచ్.ఎన్.ఎస్.ఎస్. నీటితో భైరవానితిప్ప ప్రాజెక్ట్ , అప్పర్ పెన్నార్, పేరూరుప్రాజెక్టులకు మరియు ఇతర చెరువులు నింపేందుకు సంబంధించిన పనులు పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నాం. రెండవ దశలో జీడిపల్లి నుంచి శ్రీ సత్యసాయి జిల్లా సరిహద్దు వరకు కాలువ లైనింగ్ పనులను ఇప్పటివరకు 80 శాతం పూర్తి చేశాం. మిగిలిన పనులు త్వరలో పూర్తి చేస్తాం.
తుంగభద్ర ఎగువ కాలువకు ఈ ఏడాది 18.396 టీఎంసీల నీటిని కేటాయించడం జరిగింది. హెచ్.ఎల్.సి కాలువకు సంబంధించి 33 కోట్ల 89 లక్షల రూపాయలతో 11 అత్యవసర పనులను చేపట్టాం.. పనులు పురోగతిలో ఉన్నాయి.

### ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం - స్త్రీశక్తి పథకం

సూపర్ సిక్స్ హామీల్లో ఒకటైన "ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం" అమలు కోసం "స్త్రీశక్తి పథకం"ను ఈ రోజు (ఆగస్టు 15) నుంచి ప్రారంభిస్తున్నామని తెలియచేయుటకు సంతోషిస్తున్నాను. పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్ ప్రెస్ మరియు ఎక్స్ ప్రెస్ లాంటి ఐదు రకాల బస్సుల్లో రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా మహిళలు ఉచితంగా ప్రయాణించేలా చర్యలు చేపట్టాం.

### మనమిత్ర %-% వాట్సాప్ గవర్నెన్స్

ఈ నెల 15వ తేదీ నుంచి మనమిత్ర - వాట్సాప్ గవర్నెన్స్ (9552300009) ద్వారా ఇప్పటికే అందిస్తున్న సేవలతో పాటు మొత్తం 700 రకాల ప్రభుత్వ సేవలను ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా పౌరులు వాట్సాప్ ద్వారానే సేవలు పొందవచ్చు.
రాబోవు 5 సంవత్సరాలలో పేదరిక నిర్మూలనకు పి 4 పథకాన్ని ప్రారంభించి అమలు చేస్తున్నాము, ఇప్పటివరకు జిల్లాలో 4,800 మంది మార్గదర్శులు 31,000 బంగారు కుటుంబాలను దత్తత తీసుకొన్నారు.

### రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్

రాష్ట్రంలో ఆవిష్కరణలు, స్టార్టప్లు, నైపుణ్య అభివృద్ధి, ఉపాధి సృష్టిని ప్రోత్సహించే లక్ష్యంతో, సిలికాన్ వ్యాలీ తరహా ఎకోసిస్టంను సృష్టించడానికి రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ లను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో రాజమండ్రి, విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి వంటి నగరాలతో పాటు అనంతపురం ఒక కీలక కేంద్రంగా ఎంపికైంది. ఈ హబ్ను త్వరలో ప్రారంభించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు.

### అన్నదాత సుఖీభవ -పిఎం కిసాన్ పథకం

రైతే దేశానికి వెన్నెముక అని నమ్మిన మన రాష్ట్ర ముఖ్యమంత్రి గారు రైతు సంక్షేమమే ధ్యేయంగా "అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్ పథకం" క్రింద 2025-26వ ఏడాదిలో మొదటి విడతగా 2,75,642 మంది రైతులకు 193 కోట్ల రూపాయలను నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు.సాగులో అధునాతన సాంకేతికతలో భాగంగా వ్యవసాయ రంగంలో డ్రోన్ టెక్నాలజీతో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టాం. వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా జిల్లాలో 80 శాతం రాయితీతో 24 కిసాన్ డ్రోన్లను, 50 శాతం రాయితీతో 1,071 మంది రైతులకు 2 కోట్ల 29 లక్షల రూపాయల వ్యక్తిగత వ్యవసాయ పనిముట్లను పంపిణీ చేసాం. జిల్లాలో 451 రైతు సేవా కేంద్రాల ద్వారా ఈ ఏడాది ఖరీఫ్ సీజన్లో 40 శాతం రాయితీపై 54,563 మంది రైతులకు 17 కోట్ల 79 లక్షల రూపాయల విలువైన 47,863 క్వింటాళ్ల వేరుశనగ విత్తనాలను పంపిణీ చేసాం. "జాతీయ ఆహార భద్రత పథకం" క్రింద 100 శాతం రాయితీపై 34,484 మంది రైతులకు 1,673 క్వింటాళ్ల కంది విత్తనాలను అందజేశాం.రాష్ట్రంలోనే అత్యధిక విస్తీర్ణంలో ఉద్యానవన పంటలు పండించి మన రైతులు జిల్లాను హార్టికల్చర్ హబ్ గా మార్చారు. దీనిని మరింతగా ప్రోత్సహిస్తూ క్లస్టర్స్ ఏర్పాటు చేశాం. రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచేలా నగరంలో ఈ ఏడాది ఫిబ్రవరి 5వ తేదీన అనంత ఉద్యాన సమ్మేళనం నిర్వహించాం. ఈ కార్యక్రమంలో 13 రకాల జాతీయ, అంతర్జాతీయ సంస్థల భాగస్వామ్యంతో ఉత్పత్తిదారులు, కొనుగోలుదారులు మరియు ఎగుమతి దారుల మధ్య ఒప్పందాలు చేసుకునేలా చేసి జిల్లా రైతులకు పెద్ద ఎత్తున లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకున్నాం. 2024-25వ ఆర్థిక సంవత్సరంలో సూక్ష్మ సేద్య పరికరాల మంజూరులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే అనంతపురం జిల్లా మొదటి స్థానంలో నిలిచింది మరియు జాతీయస్థాయిలో మన జిల్లా రెండవ స్థానంలో ఉందని తెలియజేసేందుకు గర్విస్తున్నాం. 100 శాతం బిందు సేద్యం వాడుతున్న జిల్లాగా మార్చే దిశగా ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నాం. గత ప్రభుత్వం కన్నా మిన్నగా ఈ ఆర్థిక సంవత్సరంలో 5 ఎకరాలలోపు ఉన్న యస్.సి, యస్.టి రైతులకు 100 శాతం రాయితీతో మరియు 10 ఎకరాలలోపు ఉన్న ఇతర రైతులకు 90 శాతం రాయితీతో స్ప్రింక్లర్లను అందించేందుకు చర్యలు తీసుకున్నాం. చిన్న, సన్న కారు, పెద్దకారు రైతులకు 50 శాతం రాయితీతో స్ప్రింక్లర్లను అందిస్తున్నామన్నారు.
సమగ్ర ఉద్యాన అభివృద్ధి మిషన్ ద్వారా ఈ ఆర్థిక సంవత్సరం 13 కోట్ల రూపాయలతో 12,482 యూనిట్లలో నూతన పండ్ల సాగు విస్తరణ, రక్షిత సాగు పథకం, ఫారంపాండ్స్, ఇతర ప్రోత్సాహకాలు అందించేందుకు ప్రతిపాదించామన్నారు.జిల్లాలో గతంలో ఎన్నడూలేని విధంగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 1,514 మంది రైతుల నుండి 17,780 మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని మద్దతు ధరతో కొనుగోలు చేసి 41 కోట్ల 24 లక్షల రూపాయలను రైతుల బ్యాంకు ఖాతాలకు గరిష్టంగా 48 గంటలలోపు జమ చేశాం.

### "ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం"

- ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన 14 నెలల కాలంలోనే అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశాం. అందులో భాగంగా పేదరిక నిర్మూలన కోసం "ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం" కింద 26 క్యాటగిరీలలో పింఛన్ మొత్తాన్ని ఒకేసారి పెంచి ప్రతినెలా 1వ తేదీనే ఉదయం 7 గంటలకే పింఛన్ దారుల ఇంటి వద్దకే వెళ్లి పంపిణీ చేస్తున్నాం. జిల్లాలో ప్రతినెల 2 లక్షల 80 వేల మంది పింఛన్ దారులకు సుమారు 125 కోట్ల రూపాయల పింఛన్లు అందిస్తున్నాం. ఇప్పటివరకు 1,694 కోట్ల 55 లక్షల రూపాయల పింఛన్ మొత్తాన్ని పంపిణీ చేశాం. మనం అందిస్తున్న విధంగా పెంచిన పింఛన్లను పెద్ద మొత్తంలో భారతదేశంలోనే ఎక్కడా అందించడం లేదని తెలిపేందుకు గర్వపడుతున్నాను. వరుసగా ఒకటి, రెండు నెలల పింఛన్ ఏదైనాకారణం చేత తీసుకోలేకపోతే మూడు నెలల పింఛన్ ఒకేసారి అందించే సౌలభ్యం కల్పించాం. పింఛన్ తీసుకుంటూ చనిపోయిన భర్త స్థానంలో అతని భార్యకు వెంటనే పింఛన్ ఇచ్చే వెసులుబాటును కల్పించి అమలు చేస్తున్నాం. చేనేతల కుటుంబాలకు అండగా ఉండేందుకు ఏడాదికి 25,000 రూపాయల సహాయం మరియు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిచనున్నాము.

జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణలో అహర్నిశలు కృషి చేస్తున్న పోలీసు యంత్రాంగానికి కృతజ్ఞతలు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా మహిళల భద్రత కోసం అమలు చేస్తున్న శక్తి యాప్ %ఃఽ% శక్తి బృందాల సేవలు... గంజాయి కట్టడి, సైబర్ నేరాల నియంత్రణ, రోడ్డు ప్రమాదాల కట్టడి, తదితర అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్న పోలీసు యంత్రాంగానికి నా ప్రత్యేక అభినందనలు.స్వాతంత్ర్య దినోత్సవ శుభదినాన జిల్లా అభివృద్ధికి శాయశక్తులా కృషిచేస్తున్న పార్లమెంటు సభ్యులు, ప్రభుత్వ విప్, శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులకు నా హృదయ పూర్వక ధన్యవాదాలు.జిల్లా కలెక్టరు, జిల్లా ఎస్పీ, న్యాయకోవిదులు, ప్రభుత్వ అధికారులు, రాజకీయ ప్రతినిధులు, స్వచ్ఛంద సేవాసంస్థలు, బ్యాంకర్లు, మీడియా ప్రతినిధులు, జిల్లా ప్రజలందరికీ నా అభినందనలు.కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల ఫలాలను ప్రజలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి పథంలో అనంత జిల్లాను అగ్రస్థానంలో నిలబెట్టడానికి కృషి చేయాలని, మీ అందరికీ విజ్ఞప్తి చేస్తూ..అందరికీ మరోసారి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆయా శాఖల ఆధ్వర్యంలో శకటాల ప్రదర్శన నిర్వహించారు. తదనంతరం విద్యార్థిని విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఆ తర్వాత విశిష్ట సేవలకు ప్రశంసా పత్రాలను మంత్రి అందజేశారు. అనంతరం స్టాల్స్ ని సందర్శించారు. చివరిగా జాతీయ గీతాలాపనతో కార్యక్రమాన్ని ముగించారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓలు కేశవ నాయుడు, వసంత బాబు, శ్రీనివాస్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు రామ్మోహన్, మల్లికార్జునుడు, సిపిఓ అశోక్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, బీసీ వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, జిల్లా సైనిక్ సంక్షేమ అధికారి తిమ్మప్ప, ఐ.అండ్.పి.ఆర్ డిఐపిఆర్ఓ బాలకొండయ్య, జిల్లా ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసరెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ జడ్ఎం శ్రీనివాస్ యాదవ్, ఆయా శాఖల జిల్లా, నియోజకవర్గ, మండల అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, తహసీల్దార్లు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.













# పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకున్నాను.



**సుంకిడి15ఆగస్టు(ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):** సిరికొండ మండలం సుంకిడి గ్రామానికి చెందిన రైతు రాథోడ్ గణపత్ రావ్ గారి కుమారుడు రాథోడ్ ఆనంద్ కిషోర్ పట్టుదలతో 2019లో జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో 205 ర్యాంక్ సాధించి, దేశప్రసిద్ధ విద్యాసంస్థ అయిన ఐఐటీ మద్రాస్ లో చేరాడు. అక్కడ తన విద్యా ప్రావీణ్యాన్ని చాటుతూ ఉన్నత ప్రమాణాలతో బీటెక్ పూర్తి చేశాడు.తాజాగా, టాటా ప్రాజెక్ట్స్‌లో మేనేజర్ పదవిలో ఎంపికై, ఏకంగా రూ. 22 లక్షల వార్షిక ప్యాకేజీతో ఉద్యోగానికి చేరారు. రాథోడ్ ఆనంద్ పొన్న [illegible] రోడ్ లో సిరికొండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువా తో సన్మానించి మిఠాయి తినిపించి మరెన్నో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని యువత కు స్ఫూర్తిగా నిలవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ బాగునూరే మాధవ్ పటేల్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్. ఇమామ్, కంచం.లక్ష్మణ్ [illegible], కిషన్ పటేల్, సీనియర్ నాయకులు షేక్ ఇమామ్, సాజిత్, రాజేశ్వర్, ఈశ్వర్,పొన్న గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవ పురస్కారాన్ని అందుకున్న అవినాష్







**కర్నూలు ప్రతినిధి ఆగస్టు 15(రిపబ్లిక్ న్యూస్ )**79 వ భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఉత్తమ యోగ సేవా పురస్కారాన్ని ప్రముఖ యోగ మాస్టర్ అవినాష్, రాష్ట్ర మంత్రి టీజీ భరత్ చేతుల మీదుగా అందుకున్నారు.యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా 30 రోజులపాటు జిల్లాలో యోగా క్యాంపులు నిర్వహించి విజయవంతానికి కీలకంగా పనిచేసారు.అవినాష్ సేవలను గుర్తించి ఉత్తమ యోగ సేవా పురస్కారాన్ని అందజేశారు.అవినాష్ తో పాటు శ్రీనివాసులు,విజయ్ కుమార్ యోగా మాస్టర్లకు కూడా పురస్కారాలు దక్కాయి.

### స్వాతంత్య్రం కోసం ప్రాణ త్యాగం చేసిన

# అమరులను గుర్తు చేసుకుందాం

### డిజిఎం కప్పర్తి శ్రీనివాస్

**అనంతపురం ప్రతినిధి, ఆగస్టు 15,(రిపబ్లిక్ న్యూస్):** మేఘ ఇంజనీరింగ్ మౌలిక సదుపాయాల సంస్థ నిర్మాణ ఆధ్వర్యంలో 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం సజ్జలదిన్నె కార్యాలయంలో తొలుత జాతీయ జెండాను ఎగరవేసి వందనం చేశారు. ఈ సందర్భంగా డిజిఎం కప్పర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ బ్రిటీష్ దాస్యశృంఖలాల నుంచి భారతావని స్వేచ్ఛావాయువులు పీల్చినప్పటి నుండీ నేటి వరకు ప్రపంచ దేశాలు మన దేశం



వైపు చూసేలా అన్ని రంగాల్లో ఎదగడం జాతి యావత్తు గర్వించదగ్గ విషయమన్నారు. భిన్నత్వంలో ఏకత్వం సాధించిన ఘనత మనకే దక్కుతుందన్నారు. స్వాతంత్య్రం కోసం ప్రాణ త్యాగం చేసిన అమరులను గుర్తు చేసుకుని... వారి ఆశయాలను ఆదర్శంగా తీసుకుని నిర్విఘ్నమన్నారు.కార్యక్రమంలో ప్రాజెక్ట్ బృందం, సైట్ ఇంజనీర్లు, ఉద్యోగులు, సహాయక సిబ్బంది, సెక్యూరిటీ ఎగ్జిక్యూటివ్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

### చౌడేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 79వ స్వాతంత్య్ర దినోత్సవం వేడుకలు

### -కళాశాల ప్రిన్సిపాల్ జయప్రకాశ్

చౌడేపల్లి ప్రతినిధి రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 15 ఈ కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మన దేశానికి స్వాతంత్ర సాధించిన మహనీయుల పోరాటాలను, త్యాగాలను విద్యార్థులకు తెలియజేసి, విద్యార్థులను కూడా బాగా చదువుకొని దేశానికి మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. మరియు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొని విద్యార్థుల కొరకు యూనిఫామ్, ల్యాబ్ పరికరాలను ఉచితంగా ప్రిన్సిపాల్ సమక్షంలో అందించారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులు, అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం పాల్గొని జండా వందనం చేసి తమ దేశభక్తిని చాటుకున్నారు.



## రాయికల్ మండల్ పలు గ్రామాల్లో 79వ స్వతంత్ర దినోత్సవం ఘనంగా వేడుకలు



**రాయికల్ రూరల్ ఆగస్టు 15 (రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా రాయికల్ మండల్ పలు గ్రామాల్లో పాఠశాలలో గ్రామ పంచాయతీల వద్ద గ్రామాలలో ప్రధాన కూడలి వద్ద జెండా పండుగ జరుపుకున్నారు కొన్ని గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు బహుమతులు కూడా ఇచ్చారు అలాగే చర్ల కొండాపూర్ గ్రామంలో జెండా వందనం తర్వాత ఆ పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయులను దేవుని రవి సన్మానించారు గ్రామస్తులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



## చౌడేపల్లిలో వేడుకగా కల్యాణోత్సవం



**చౌడేపల్లి ప్రతినిధి( రిపబ్లిక్ న్యూస్ ) ఆగస్టు 15**
చౌడేపల్లిలో అభీష్టద మృత్యుంజయేశ్వర స్వామి ఆలయంలో వల్లీ దేవసేన సమేత షణ్ముఖ సుబ్రమణ్యస్వామి ఆడికృతిక ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం భక్తులు కావిళ్ళు చెల్లించారు. ఆలయంలో ఉత్సవమూర్తులకు వేద పండితుల ఆధ్వర్యంలో కల్యాణోత్సవం జరిపారు.

## విద్యుత్ షాక్కు గురై వ్యక్తి మృతి



**చౌడేపల్లి ప్రతినిధి ( రిపబ్లిక్ న్యూస్ ) ఆగస్టు 15**
విద్యుత్ షాక్కు గురై వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం చౌడేపల్లి మండలంలో చోటుచేసుకుంది. ఎస్ఐ నాగేశ్వరరావు కథ మేరకు... బోయకొండ పుంగనూరు ప్రధాన రహదారిలో కొలింపల్లి కల్లంవారి పల్లి మీదుగా జెసిబిని లారీ ద్వారా తరలిస్తుండగా కరణం వారి పల్లి వద్ద విద్యుత్ తీగలు తగలాయి దీంతో జెసిబి లో ఉన్న సుబ్రహ్మణ్యం రెడ్డి (30) విద్యుత్ షాక్కు గురై కిందకి పడ్డాడు ఈ ప్రమాదంలో అతను అక్కడికక్కడే మృతి చెందాడు రామసముద్రం మండలం టీ గొల్లపల్లికి చెందిన సుబ్రహ్మణ్యం రెడ్డి విద్యుత్ షాక్ తో మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

### శ్రీ బోయకొండ గంగమ్మ దేవస్థానం నందు ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**పుంగనూరుఆగస్టు 15 (రిపబ్లిక్ న్యూస్).**
79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ బోయకొండ గంగమ్మ దేవస్థానం నందు జాతీయ పతాకాన్ని దేవస్థాన ఉప కమిషనర్ కార్యనిర్వహణాధికారి [illegible] ఏకాంబరం భక్తి భావంతో ఎగరవేశారు. ఆయన మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగ ఫలితం ఈ స్వాతంత్రం అని, స్వాతంత్ర సమరయోధుల అడుగుజాడల్లో మనమందరం నడుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాలలో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా.





**యాలాల ఆగస్టు 15 (రిపబ్లిక్ న్యూస్)**
79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని యాలాల మండల కేంద్రం లో జాతీయ పతాకాన్ని భక్తి భావం తో ఎగురవేశారు. యాలాల మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్, యాలాల తహసీల్దార్ కార్యాలయం లో తహసీల్దార్ వెంకట స్వామి, పోలీస్ స్టేషన్ లో ఎస్. ఐ. విట్టల్, ఎంపీడీఓ కార్యాలయం లో ఎంపీడీఓ పుష్పలీల, యాలాల సహకార సంఘ చైర్మన్ సురేందర్ రెడ్డి, ఏం. ఈ. ఓ. కార్యాలయం లో విద్యాధికారి రమేష్, యాలాల ప్రత్యేకాధికారి ప్రభాకర్ రావు, కాగ్నా జల కార్యాలయం లో చైర్మన్ శివయ్య, మాజీ సర్పంచ్ రవీందర్, బీజేపి మండల అధ్యక్షులు శివ కుమార్, రాపోల్ రాములు, కమ్మరి శేఖర్, నాగారం పాండు, ఆకుల బస్వరాజ్, అక్బర్ బాబా, భాస్కరచారి, సంగేమ్ హన్మంతు, డిప్యూటీ తహసీల్దార్ కిరణ్ కుమార్, ఆర్. ఐ. లు వేణు, శివ చరణ్, గ్రామస్తులు తదితరులు జాతీయ జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా యాలాల తహసీల్దార్ మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగ ఫలితమే ఈ స్వాతంత్య్రం అని స్వాతంత్ర సమరయోధుల అడుగు జాడల్లో మనందరం నడుచుకోవాలని అన్నారు.

### బస్సు కండెక్టర్ అవతారమెత్తిన

# ఎంపీ బస్తిపాటి నాగరాజు





**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 15)**కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు బస్సు కండెక్టర్ అవతారమెత్తారు... ఆలూరు లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం స్త్రీ శక్తిని ప్రారంభించిన ఆయన, మేడలో టికెట్ మిషన్ ను వేసుకొని స్వయంగా జీరో టికెట్లను కొట్టి మహిళలకు అందించారు... అనంతరం మహిళల తో కలిసి బస్సులో ప్రయాణించారు.. ఈ సందర్భంగా ఎంపీ నాగరాజు మాట్లాడుతూ గత వైసీపీ ఐదేళ్ళ పాలన అంధకారంలో నడిచిందని, గత ముఖ్యమంత్రి కేంద్ర నుంచే అందే అనేక పథకాలకు తూట్లు పొడిచారన్నారు.. కూటమి ప్రభుత్వం కేంద్ర పథకాలతో పాటు రాష్ట్రంలో అనేక పథకాలను అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పరుస్తున్నారు.. మహిళా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు... మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు దీపం పథకంతో పాటు, స్త్రీ శక్తి పథకాన్ని అమలు చేస్తుందని ఎంపీ తెలిపారు..

## వైద్య ఆరోగ్య శాఖ శకటం కు అవార్డు

**అనంతపురం సాంస్కృతికం, ఆగస్టు 15, (రిపబ్లిక్ న్యూస్ ):** నగరంలో 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక పెరేడ్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైద్య శాఖ ఏర్పాటు చేసిన శకటం కు మూడవ అవార్డు లభించింది ఈ అవార్డును జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి , మరియు డెమో త్యాగరాజు, గంగాధర్ ఇతర సిబ్బంది అందుకున్నారు .శకటం ద్వారా పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు అందించే వైద్య సేవలు గూర్చి అవగాహన



కలిగించింది ,ప్రధానంగా ప్రభుత్వం ఇటీవల చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమం, గూర్చి అవగాహనతో పాటు గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం గూర్చి అవగాహన , ప్రస్తుత వర్షాకాలంలో పరిసరాల పరిశుభ్రత,దోమలు నిర్మూలన వాటి వల్ల వచ్చే వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు గూర్చి అవగాహన అలాగే తల్లిపాల ప్రాముఖ్యత , సంక్రమిత,అసంక్రమిత వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేక అవగాహన శకటం ద్వారా కల్పించడం జరిగింది.

### పాములపాడు మండలంలో 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా

# రెపరెపలాడిన మువ్వన్నెల జాతీయ జెండా

**పాములపాడు ఆగస్టు 15 రిపబ్లిక్ న్యూస్:-** పాములపాడు మండలంలోని, రెవెన్యూ కార్యాలయం దగ్గర తహసీల్దార్-జి.సుభద్రమ్మ, డిటి-పఠాన్ బాబు, మండల ప్రజా పరిషత్ కార్యాలయం దగ్గర ఎంపీపీ- టీ.సరోజినీ వర్ధినియా, ఎంపీడీవో- ఎస్.చంద్రశేఖర్, పోలీస్ స్టేషన్ దగ్గర ఎస్సై- కే.సురేష్ బాబు, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం దగ్గర చైర్మన్-జి.విజయమ్మ, స్పెషల్ ఆఫీసర్-ఎం.రాజ్యలక్ష్మి, వేంపెంట గ్రామ సచివాలయం దగ్గర సర్పంచ్ వై.మాణిక్యమ్మ, పాములపాడు గ్రామ సచివాలయం దగ్గర మేకల.భాగ్యమ్మ, మండలంలోని తదితర అన్ని ప్రభుత్వ-ప్రైవేటు కార్యాలయం దగ్గర, స్కూల్, కాలేజీల దగ్గర అందరికీ 79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి, తాడు లాగి మువ్వన్నెల జాతీయ జెండాను ఎగుర వేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ-టి.సరోజినీ వర్ధినియా, తహసీల్దార్-జి సుభద్రమ్మ, డిటి-పఠాన్ బాబు, ఎంపీడీవో- ఎస్.చంద్రశేఖర్, ఎస్సై- కే.సురేష్ బాబు, ఎస్ఎంసి చైర్మన్-జి. విజయమ్మ,ఎస్ఓ-ఎం.రాజ్యలక్ష్మి, గ్రామ సర్పంచులు వై.మాణిక్యమ్మ, ఎం. భాగ్యమ్మ, తదితర వక్తలు మాట్లాడుతూ "మన దేశానికి స్వాతంత్య్రం రావడానికి అనేక మంది మహానుభావులు తమ ప్రాణాలను













అర్పించారు. వారి త్యాగాల వల్లనే ఈ రోజు మనం స్వేచ్ఛాయుతమైన దేశంలో జీవిస్తున్నామన్నారు. స్వాతంత్య్రం కేవలం మన హక్కుల గుర్తు మాత్రమే కాదు ఇది మన బాధ్యతల గుర్తు కూడా.. ప్రతి భారతీయుడు తన దేశం పట్ల గౌరవం, సమాజం పట్ల నిబద్ధత, ప్రజాసేవ పట్ల తపన కలిగి ఉండాలి. అభివృద్ధి, ఐక్యత, న్యాయం ఇవి మన దేశాన్ని ముందుకు నడిపే మూడు స్తంభాలు అని అన్నారు. భారత మాతకు సేవ చేయడం నా గర్వకారణం అన్నారు.ఈ రోజు మనం ప్రతిజ్ఞ చేద్దాం మన దేశం కోసం, మన ప్రజల కోసం, మన భవిష్యత్తు కోసం నిరంతరం శ్రమిద్దాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ మెంబర్ సయ్యద్.ముర్తుజాఅలీ, మండల రీ భూసర్వే డిటి-వి.సుప్రియ, రెవెన్యూ ఇన్స్పెక్టర్- డి.భాజాబీ, ఎంఎస్ఎంఆర్ఇజిఎస్ ఏపీవో-జయంతి, ఈఓఆర్డి- ఎం.సులోచన, ఎంపీడీవో కార్యాలయ సీనియర్ అకౌంటెంట్-సి.రామ సుబ్బయ్య, స్వచ్ఛభారత్ ఎంసీ-కే.చెంచయ్య, పోలీస్ సిబ్బంది ఏఎస్ఐ-యేసయ్య, హెడ్ కానిస్టేబుల్ లు ఎం.వి.రమణ, షేక్.అల్లాబకాష్, కానిస్టేబుళ్లు టచేశ్వర్, హోంగార్డ్ పవన్ కుమార్ రెడ్డి, వీఆర్వోలు-శివన్న, ముంర్ల జావలి, శలివుల్ల, రాముడు,మక్బుల్, అటెండర్ సలీశ్వేర్, వీఆర్ఏలు-ఎస్ అహమ్మద్ హుస్సేన్, పరమేష్, ముర్తుజా, బాషా, తదితర సిబ్బంది, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఇస్కాల చంద్రబాబు, అన్ని ప్రభుత్వ-ప్రైవేటు కార్యాలయాల సిబ్బంది,వేంపెంట గ్రామ ఎంపీటీసీ- బి.నాగ లక్ష్మమ్మ, మరియు గ్రామ సొసైటీ అధ్యక్షుడు జె.లక్ష్మీకాంతరెడ్డి, జడ్పీ స్కూల్ చైర్మన్-ఎస్.సోశీల్యా, రిటైర్డ్ గవర్నమెంట్ టీచర్ వై.దానమయ్య, బీసీ సంఘం యువ నాయకుడు రాయపాటి మురలీమోహన్, మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కటబంది.అంకన్న, గ్రామ సచివాలయాల సిబ్బంది, అంగన్వాడీల సిబ్బంది, హరిత రాయబారులు మరియు గ్రామ పెద్దలు, అందరూ పాల్గొన్నారు.

# దేశాభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి : తహసిల్దార్ శ్రీనివాసులు.

## సమరయోధుల పోరాట బలం... అమరవీరుల త్యాగఫలం మన స్వాతంత్రం.. సర్పంచ్ వేల్పుల జైపాల్.

## మహనీయుల త్యాగ ఫలితమే మన స్వేచ్ఛ జీవితం ..ఎం ఎఫ్ ఇమాన్యుల్.

**వెలుగోడు ఆగస్టు 15 రిపబ్లిక్ న్యూస్**

దేశ అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని తాసిల్దార్ శ్రీనివాసులు గౌడ్ అన్నారు. సమరయోధులు పోరాటబలం ...అమరవీరుల త్యాగఫలం మన స్వాతంత్రం అని సర్పంచ్ జయపాల్ అన్నారు. ఎందరో మహనీయుల త్యాగ ఫలితమే మన స్వేచ్ఛ జీవితం ఎం. ఎఫ్ ఇమాన్యుల్ అన్నారు. శుక్రవారం నాడు వెలుగోడు పట్టణంలో 79 వ స్వాతంత్ర వేడుకలు అంబరాన్ని అంటాయి. ఉదయం నుండి వివిధ పాఠశాలల విద్యార్థులు త్రివర్ణ జండా చేపట్టి పాఠశాల లకు పరుగు తీశారు. చిన్నారుల ఆనందానికి హద్దు లేకుండా పోయింది. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీనివాస్ గౌడ్, ఎంపీడీవో కార్యాలయంలో



ఎంపీపీ లాలం రమేష్ ,గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ వేల్పుల జైపాల్ ,పోలీస్ స్టేషన్లో ఎస్ఎస్ సురేష్ వెలుగోడు ప్రెస్ క్లబ్ లో అధ్యక్షులు అభిమన్యుడు జెండా ఆవిష్కరించారు. లిటిల్ ఏంజెల్స్ పాఠశాలలో సర్పంచ్ వేల్పుల జైపాల్ ,గ్రంథాలయంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అభిమన్యుడు, విద్యుత్ కార్యాలయం ఏఈ రవీంద్ర నాయక్ లు జెండావిష్కరించారు అదేవిధంగా తెరిసా పాఠశాలలో హెచ్ఎం అతావుల్లా భాష, బృందావనం పాఠశాలలో కరస్పాండెంట్ ఫయాజ్ అలీ ఖాన్ ,టిడిపి కార్యాలయంల నియోజకవర్గ సమన్వయకర్త అన్నారపు శేశి రెడ్డి, ఎస్ డి పి ఐ కార్యాలయంలో షఫీ జెండా ఆవిష్కరించారు. లిటిల్ ఇంగ్లీష్ పాఠశాలలో విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు అందరిని అలరించాయి. మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, కార్యాలయాల్లో స్వాతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# జాతీయ జెండాను ఆవిష్కరించిన సైదు గంగాధర్





**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 15 (రిపబ్లిక్ న్యూస్)** 79,వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా కోరుట్ల మండలం జోగన్ పల్లి గ్రామ బస్టాండ్ దగ్గర ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఆవిష్కరించిన సైదు గంగాధర్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ఎండి అకీమ్, దుంపల రాజనర్సయ్య, ఇంద్రాల హరీష్, బిటుకు సహదేవ్, తేలు శ్రీనివాస్, సైదు రాజేశం, తేలు రాజకుమార్, భూమి గంగాధర్, పోతవేణి మధు, ముత్తెపు రాజశేఖర్, అంబేద్కర్, సైదు వివేక్, పోతవేణి శేఖర్, తేలు రంజిత్, సట్ట మహేష్, తునికి రతీష్, సామ నాగేశ్వర్ రెడ్డి, తేలు కిషన్, రాజేశం, జి.అరుణ్, భూమి స్వామి, నక్క నరసయ్య, సట్ట రాజేష్, అశోక్, యూత్ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వపు ఉద్యోగులకు ఘన సన్మానం



**కుప్పం రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 15**

కుప్పం పోస్ట్ ఆఫీస్ నందు పదవి విరమణ పొందిన ఉద్యోగులను శుక్రవారం నాడు ఘనంగా సన్మానించారు. స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పోస్ట్ ఆఫీస్ నందు పతాక ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇదివరకు ఇక్కడే విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన ఉద్యోగులను ఆహ్వానించారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులు చంద్రశేఖర్, జనార్ధన్, నాగరాజు, సత్యం, దయాసాగర్, వీరయ్య లను ఇంచార్జీ పోస్టుమాస్టర్ విజయ కుమార్, రవీంద్ర, జయలక్ష్మి, ఏజెంట్ రమేష్ , బిపిఎంలు, ఏబిపిఎం లు ఘనంగా సన్మానించారు.

# అవార్డు గ్రహీతఎస్ ఐ సురేష్ కు ప్రశంసల వెల్లువ.



**వెలుగోడు ఆగస్టు 15 రిపబ్లిక్ న్యూస్** వెలుగోడు మండల సబ్ ఇన్స్పెక్టర్ సురేష్ శుక్రవారం నాడు రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ సేవల అవార్డును స్వీకరించారు. ఆయన ప్రజలకు అందించిన సేవలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఉత్తమ సేవ అవార్డు ఇవ్వడం హర్షించదగ్గ విషయమని ,మండల ప్రజలు ఆయనకు అభినందనలు ,ప్రశంసల తో కొనియాడారు.

# తెలంగాణ అమరవీరుడు శ్రీకాంతచారి జయంతి వేడుకల్లో పాల్గొన్న జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శేట్కర్, నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**సంగారెడ్డి జిల్లా ఆగస్టు 16రిపబ్లిక్ న్యూస్**



నారాయణఖేడ్ నియోజకవర్గంనారాయణఖేడ్ మున్సిపల్ పట్టణం లోని బస్టాండ్ ఎదురుగా ఉన్న తెలంగాణ రాష్ట్ర సాధనకై ప్రాణాలను అర్పించిన తెలంగాణ అమరవీరుడు శ్రీకాంతచారి జయంతి సందర్భంగా ఈరోజు వారి విగ్రహానికి పూల మాల వేసి నివాళు లర్పించిన లిజహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శేట్కర్ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు వారితో పాటు తదితర ముక్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు, మిషన్ భగీరథ పైప్ లైన్ బాగు చేయండి

## మహాప్రభో అంటూ అధికారులకు విన్నపం



**చెన్నూర్, ఆగస్టు 15. (ప్రజా రిపబ్లిక్ న్యూస్) :** చెన్నూర్ మండలం లోని కిష్టంపేట గ్రామ హనుమాన్ టెంపుల్ 9వ వాడలో మిషన్ భగీరథ పైప్ లైన్ పగిలి రోడ్డుకు ఇరువైపులా నాల లేక రోడ్డుపైకి నీరు వచ్చి, రోడ్డు పాడై ఉండడంతో రహదారంతా బురదమయంగా అవుతుంది. కిష్టంపేట గ్రామం లో గ్రామ పంచాయతీ కార్యలయం కి మెయిన్ రహదారి అయిన బస్టాండ్ నుండి కార్యాలయం వరకు రోడ్డు ఇరువైపులా, మీషిన్ భగీరథ పైప్ లైన్ వేయడం తో రోడ్డు ఇరుకుగా ఉండడంతో దారి పూర్తిగా పాడుయపోయింది. గ్రామ కార్యదర్శికి చెప్పిన పట్టించుకోవడం లేదు, రోడ్డు పై రెండు వాహనాలు ఒక్కేసారి వెళ్లలేక వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సమస్య ఏంటి అంటే మిషన్ భగీరథ పైప్ లైన్ పలిగి రెండు నెలలా నుండి నీరు వృధా గా రోడ్డు పై పరుతున్నాయి, వృద్దులు జారిపడే అవకాశం ఉంది. కనుక పై అధికారులు వెంటనే స్పందించి, పైప్ లైన్ క్లియర్ చేసి కొత్త రోడ్డు సాంక్షన్ చేయాలి. అని వాడ ప్రజలు కోరుకుంటున్నారు..

# మహనీయుల ప్రాణ త్యాగాల ఫలితమే నేటి భారత దేశ స్వాతంత్ర్యం

- వెల్గటూర్ ఏఎంసీ చైర్మన్ గుండాటి గోపిక- జితేందర్ రెడ్డి
- వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 15 ( రిపబ్లిక్ న్యూస్ )**



నాటి భారత స్వాతంత్రోద్యమంలో బ్రిటిష్ వాళ్ళ తూటాలకు ఎదురొడ్డి పోరాటాలు చేసిన ఎందరో మహనీయుల ప్రాణ త్యాగాల ఫలితంగా భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని, ఆ త్యాగధనుల ఆశయాల సాధన కోసం ప్రతి ఒకరం కృషి చేయాలని వెల్గటూర్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక – జితేందర్ రెడ్డి అన్నారు. 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ కార్యదర్శి, సిబ్బంది, ఏఎంసీ వైస్ చైర్మన్ గోల్ల తిరుపతి, డైరెక్టర్ లు పోలోజు శ్రీనివాస్, ద్యావ మహిపాల్ రెడ్డి, పోరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఫ్యాక్స్ చైర్మన్ గోలి రత్నాకర్, మాచర్ల సంజీవ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

## సాధన ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో ఉల్లాసభరితంగా





**రాయికల్ పట్టణం. ఆగస్టు 15.( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని సాధన ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తుగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఉల్లాసభరితంగా నిర్వహించారు. దీనిలో విద్యార్థిని విద్యార్థులు చిన్ని గోపికృష్ణ వేషధారణలతో అందరికీ చూడముచ్చట గొలిపాయి. ఈ సందర్భంగా ఉట్టికొట్టే కార్యక్రమం అందరిని ఆకట్టుకుంది దీనిలో గోపిక కృష్ణులు ఆటపాటలతో ఆనందంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రిన్సిపల్ జరీనా మేడం మాట్లాడుతూ కృష్ణం వందే జగద్గురుం మహా విష్ణు బ్రహ్మాండాన్ని ఉద్ధరించడానికి శ్రీకృష్ణుడిగా అవతరించారని జీవిత సత్యాలను కర్మ సిద్ధాంతాన్ని భక్తి మార్గాన్ని తన భగవద్గీత ద్వారా సమాజానికి అందించిన మహాపురుషుడు శ్రీకృష్ణుడు అని అన్నారు. ఈ వేడుకల్లో సాదిక్ పాషా. శిరీష. మానస. రోషిని. శ్వేత. సదిహ. విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రాయికల్లో డీజిల్ దొంగతనం





**రాయికల్ పట్టణం. ఆగస్టు 15.( రిపబ్లిక్ న్యూస్)**

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం సమీపంలో మార్బల్ షాపు వద్ద నిలిపి ఉంచిన రెండు టిప్పర్ లారీల నుంచి డీజిల్ న్ బుధవారం రాత్రి చోరీ చేశారు. రెండు వాహనాల నుంచి సుమారు 150 లీటర్ల డీజీలు దొంగతనం చేసినట్లు యజమాని బొసెట్టి సంపత్ తెలిపారు. ఇండ్లలో చోరీ పాల్పడ్డ దొంగలు తాజాగా వాహనాల్లో ఇంధనాలను చోరీ చేయడం ప్రజలను ఆందోళనకు గురిచేస్తుంది .

# విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో జాతీయ పతకావిష్కరణ

**జగిత్యాల జిల్లా ప్రతినిధి,**
**ఆగస్టు 15 ( రిపబ్లిక్ న్యూస్)**



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రం లో విశ్వహిందూ పరిషత్(వి హెచ్ పి) ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ గొల్లపల్లి మండల శాఖ అధ్యక్షుడు కుంభార్ కార్ అరుణ్ జాతీయ జెండాను ఆవిష్కరించి, సీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులును స్మరించుకుని, వారి స్ఫూర్తితో ముందుకు సాగాలని, రాబోయే రోజుల్లో దేశాన్ని స్వచ్ఛభారత్ గా తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో గొ రక్షక్ సమితి జిల్లా అధ్యక్షులు ఆడెపు నరేష్, మండల ప్రధాన కార్యదర్శి ఆవుల వెంకటేష్, ప్రకాండ ప్రముఖ్ సాతల్ల లక్ష్మణ్, అంకం సతీష్, అవుల చందు, అజయ్, మణిచరణ్ తదితరులు పాల్గొన్నారు

# స్త్రీ శక్తి పథకంపై ప్రతి మహిళ మోములో సంతోషం కనిపిస్తోందన్న దగ్గుపాటి

## సాటి ప్రయాణికుడిలా ఆర్టీసీ బస్టాండులో కలియ తిరిగిన దగ్గుపాటి







**అనంతపురం సంక్షేమం, ఆగస్టు 15,(రిపబ్లిక్ న్యూస్):**

అర్బన్ నియోజకవర్గంలో స్త్రీ శక్తి పథకం అట్టహాసంగా ప్రారంభమైంది. రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఆర్టీసీ రీజినల్ చైర్మన్ పూల నాగరాజు, టిడిపి జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ లతో కలిసి ఆయన స్త్రీ శక్తి పథకం ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మంత్రి పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యే దగ్గుపాటి, పూల నాగరాజులు మహిళలతో కలిసి ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేశారు. ఎమ్మెల్యే దగ్గుపాటి, చైర్మన్ నాగరాజుతో కలిసి మరికొన్ని బస్సుల్లో ప్రయాణం చేశారు. బస్సులో ప్రయాణిస్తున్న ప్రతి మహిళను పలుకలుస్తూ స్త్రీ శక్తి పథకం గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరూ ఈ పథకంపై సంతోషం వ్యక్తం చేశారు. ఒక మహిళ తాను ఇటీవల డీఎస్సీ రాసానని... ఎన్నో ఏళ్లుగా దీనికోసం ఎదురు చూస్తున్నట్లు చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చారని.. ఇప్పుడు ఆర్టీసీ బస్సుల్లో కూడా ఉచితంగా ప్రయాణిస్తున్నానని చెప్పారు. అలాగే కడప జిల్లాకు చెందిన ఒక మహిళను మీరు ఎక్కడికి వెళ్తున్నారని.. పలకరించగా కడప అని సమాధానం చెప్పారు. మీకు స్త్రీ శక్తి పథకం గురించి తెలుసా అని ఎమ్మెల్యే దగ్గుపాటి ఆరా తీయగా... కడపోళ్లం సార్ మాకెందుకు తెలియదు అంటూ ఆమె సమాధానం ఇచ్చారు. చంద్రబాబు ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలు నెరవేరుస్తున్నారంటూ ఆమె సంతోషం వ్యక్తం చేశారు. ఆ తర్వాత ఎమ్మెల్యే దగ్గుపాటి బస్టాండ్ ఆవరణంలో కలియతిరిగారు. ప్రయాణికులకు అందుతున్న సౌకర్యాల గురించి ఆరా తీశారు. అక్కడే ఒక టీ స్టాల్ లో ప్రయాణికులతో టీ తాగుతూ... స్త్రీ శక్తి పథకం గురించి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. సుమారు మూడు గంటల పాటు ఆయన ఇలా ప్రయాణికులతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ... ఈ పథకం అమలు చేయడం వలన ప్రతి మహిళ మోములో సంతోషం కనిపిస్తోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మొదటి నుంచి మహిళల ఆర్థిక స్వాలంబన కోసం, వారిని సమాజంలో పురుషులతో సమానంగా రాణించేలా ఎన్నో కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఇప్పటికే ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం పథకాన్ని అమలు చేశారన్నారు. మహిళలకు పెద్ద ఎత్తున రుణాలు ఇచ్చి ఆర్థికంగా చేయూతనందిస్తున్నారన్నారు. ఇప్పుడు స్త్రీ శక్తి పథకం ద్వారా రాష్ట్రంలో మహిళలు ఎక్కడి నుంచి ఎక్కడికైనా ప్రయాణించవచ్చని అన్నారు. ముఖ్యంగా అర్బన్ నియోజకవర్గంలో ఉన్న మహిళలకు ఇది ఎక్కువగా ఉపయోగపడుతుందన్నారు. ఇక్కడ ఎంతో మంది పేద మధ్యతరగతి వర్గాల వారు ప్రతినిత్యం ఆర్టిసి బస్సులో ప్రయాణిస్తుంటారని దీనివలన వారికి ఆర్థిక భారం కూడా పడుతోందన్నారు. ఇప్పటినుంచి వారికి నెలకు 1500 నుంచి 3వేల రూపాయల వరకు మిగిలే అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. అందుకే ప్రతి మహిళ ఈ పథకం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

# జగ్గయ్యపేటలో 'స్త్రీశక్తి' ఉచిత బస్సు ప్రయాణ పథకం ఘన ప్రారంభం







**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, ఆగస్టు15 (రిపబ్లిక్ న్యూస్)** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్త్రీశక్తి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకంలో భాగంగా, జగ్గయ్యపేట పట్టణ ఆర్టీసీ బస్టాండ్‌లో ఉచిత బస్సు సేవలను కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురామ్, శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు పాల్గొని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధి, భద్రత, సౌకర్యం కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోంది. ఈ స్త్రీశక్తి ఉచిత బస్సు ప్రయాణ పథకం వలన ఉద్యోగాలు, విద్య, వైద్యం వంటి అవసరాల కోసం ప్రయాణించే మహిళలకు ఆర్థిక భారం తగ్గుతుంది. మహిళలు స్వయం సమృద్ధి సాధించడానికి ఇది ఒక కీలక అడుగు. మన సమాజం ముందుకు సాగాలంటే మహిళలు శక్తివంతం కావాలి" అని అన్నారు. కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురామ్ మాట్లాడుతూ స్త్రీశక్తి పథకం మహిళల రవాణా సౌలభ్యం మాత్రమే కాక, వారి ఆర్థిక, సామాజిక స్థితి మెరుగుపడ టానికి దోహదపడుతుంది. ఈ అవకాశాన్ని సమర్థవంతంగా వినియోగించుకుని తమ కలలను నెరవేర్చుకోవాలని ప్రతి మహిళకు అభిలషిస్తున్నాను. మహిళల శక్తి సమాజ ప్రగతికి మూలస్తంభం" అని అభిప్రాయపడ్డారు. తెలుగునాడు అంగన్వాడి, డ్వాక్రా సాధికార సంస్థ అధ్యక్షురాలు ఆచంట సునీత మాట్లాడుతూ స్త్రీశక్తి ఉచిత బస్సు ప్రయాణ పథకం మహిళలకు ఎంతో ఉపయోగ కరంగా ఉంటుంది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని మహిళలు తమ పనులు, ఉద్యోగాలు, వ్యాపారాలు, పిల్లల విద్య కోసం సులభంగా ప్రయాణించగలుగు తారు. ఈ పథకం వలన సమయం, డబ్బు రెండూ ఆదా అవుతాయి. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ మంచినిర్ణయానికి మహిళల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నాను" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్స్, ఆర్టీసీ సిబ్బంది కూటమి నాయకులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మైనార్టీ స్కూల్ అండ్ కాలేజ్ లో విద్యార్థులకు మెడల్స్ ప్రదానం



**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 15 (రిపబ్లిక్ న్యూస్)** కోరుట్ల పట్టణంలోని మైనార్టీ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ లో 79,వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మైనార్టీ స్కూల్ అండ్ కాలేజ్ ప్రిన్సిపల్ జి.శంకర్ ఆధ్వర్యంలో కోరుట్ల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యండి రిజ్వాన్ పాషా, యండి.హాఫిజ్, ముజహీద్ సాబ్ ల చేతుల మీదుగా శుక్రవారం విద్యార్థులకు ఫస్ట్, సెకండ్ మెడల్ బహుమతులు అందించడం జరిగింది. ఈ సందర్భంగా కోరుట్ల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యండి రిజ్వాన్ పాషా మాట్లాడుతూ 15 ఆగస్టు రోజున హిందుస్థాన్ లో హిందూ, ముస్లిం, సిక్, క్రైస్తవులకు ప్రతి మతానికి, కులానికి ప్రతి భారతీయ పౌరుడికి చాలా ముఖ్యమైన రోజు అని అన్నారు. మనం ఈరోజు ఇంత స్వేచ్ఛగా ఉన్నామంటే ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ప్రతిఫలం అందుకే వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ మనము స్వాతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకోవాలని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా మన దేశ కీర్తి ప్రతిపలు పెంపొందేలా చేయడం మన అందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జి శంకర్, స్కూల్ కోఆర్డినేటర్ నరేష్, ఇంగ్లీష్ టీచింగ్ బోధకులు ఖాజా మోహినిద్దీన్, ఆర్ట్ బోధకులు హమీద్, అభిద్, పిఈటి రాజేష్, యూత్ కాంగ్రెస్ సభ్యులు సలాం, నవీద్, నజీబ్, భారీ, షాహిద్, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా 79 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## - జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా





**నంద్యాల క్రైం, ఆగస్టు 15, (రిపబ్లిక్ న్యూస్):** పట్టణంలోని బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ మెదటగా పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించి అనంతరం జాతీయజెండాను జాతీయ జెండాను ఆవిష్కరించారు. సిబ్బందికి మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం స్వాతంత్ర సమరయోధులు చేసిన త్యాగాలను గుర్తు చేస్తూ స్వాతంత్ర్యం సాధించడం కోసం వారు పడిన శ్రమలను, అర్పించిన ప్రాణ త్యాగాలను గురించి వివరించారు. వారి ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని దేశభక్తిని భావితరాలకు అందించే దిశగా సమిష్టిగా కృషి చేయాలని తెలియజేశారు. పోలీసు శాఖలో ఉత్తమ సేవలు అందించిన పోలీసు సిబ్బందికి సేవ పతకాలు అందజేసి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ ఎం.జావళి, అడిషనల్ ఎస్పీ యుగంధర్ బాబు, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, పోలీసు కార్యాలయ సిబ్బంది టౌన్ అదికారులు పాల్గొన్నారు.

# స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్



**కుప్పం రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 15**

కుప్పం ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో స్త్రీ శక్తి పథకాన్ని ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ చేతుల మీదుగా ప్రారంభించారు. డిపో ఇంచార్జ్ మేనేజర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్సీ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ముందుగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజయవాడ లో ప్రారంభించిన స్త్రీ శక్తి కార్యక్రమాన్ని బస్టాండ్ ఆవరణలో ప్రజలతో కలిసి ఎమ్మెల్సీ వీక్షించారు. అనంతరం పూజా కార్యక్రమాన్ని నిర్వహించి స్త్రీ శక్తి పథకాన్ని కుప్పం మహిళలకు అందుబాటులోనికి తీసుకువచ్చిన ఆయన మహిళలను ఉద్దేశించి ప్రసంగించారు. ఎన్నికల ప్రచారంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తోందన్నారు. ఇందులో భాగంగానే రాష్ట్రంలోని మహిళలకు, ట్రాన్స్ జెండర్ లకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పిస్తున్నట్టు తెలిపారు. ఈ పథకం ద్వారా సుమారు 3 కోట్ల మందికి లబ్ధి చేకూరనున్నట్టు తెలిపారు. ఇది ప్రభుత్వానికి ఆర్థిక భారమే అయినా రాష్ట్రంలోని సోదరీమణులకు ఇచ్చిన హామీని నెరవేర్చడానికి ప్రభుత్వం ఆర్థిక భారాన్ని భరించడానికి సిద్ధమైనట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కోరుట్లలో ఘనంగా 79,వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 15 (రిపబ్లిక్ న్యూస్)** 79,వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు కోరుట్ల పట్టణంలో శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. కోరుట్ల మైనార్టీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, మా ప్రెస్ క్లబ్ ల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేసి, స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాలలో అధ్యక్షులు అన్వర్ సిద్ధికి, చిలువేరి లక్ష్మీరాజంలు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మైనార్టీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అన్వర్ సిద్ధికి, చిలువేరి లక్ష్మీరాజంలు మాట్లాడుతూ ఈ 15 ఆగస్టు రోజున హిందుస్థాన్ లో హిందూ, ముస్లిం, సిక్, క్రైస్తవులకు ప్రతి మతనికి ప్రతి కులానికి ప్రతి భారతీయ పౌరుడికి చాలా ముఖ్యమైన రోజు అని అన్నారు. మనం ఈరోజు ఇంత స్వేచ్ఛగా ఉన్నామంటే ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ప్రతిఫలం అందుకే వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ మనము స్వాతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకోవాలని, ప్రపం చవ్యాప్తంగా మన దేశ కీర్తి ప్రతిష్టలు పెంపొందేలా చేయడం మన అందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# త్రిశక్తి ఆలయంలో దుర్గా మాత అమ్మవారికి అభిషేకం





**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 15 (రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని ఝాన్సీ రోడ్ త్రిశక్తి మాత ఆలయంలో గణేశ నవదుర్గా మండలి ఆధ్వర్యంలో శ్రావణమాసం నాలుగవ శుక్రవారం సందర్భంగా అమ్మవారికి విశేష ద్రవ్యాలతో అభిషేకం, చండీ హెూమం, అనంతరం శివపార్వతుల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని, అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణేశ నవదుర్గా మండలి అధ్యక్షులు కటుకం గణేష్ మాట్లాడుతూ శ్రావణమాసం మహిళలకు అతి పవిత్రమైన మాసంగా పిలవబడుతుందని, అందులో భాగంగానే శ్రావణమాసం నాలుగవ శుక్రవారం సందర్భంగా ఆలయంలో లలిత సహస్రనామ పారాయణం నిర్వహించి, అనంతరం శివపార్వతుల కళ్యాణం చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు.ప్రతి శ్రావణమాసంలో మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో అమ్మవారికి నోములను నోచుకోవడం ఆనవాయితీగా వస్తుందని ఆయన అన్నారు.

దేవతలకు అత్యంత ప్రీతికరమైన మాసం. లక్ష్మీదేవి ఎంతో ఇష్టమైన ఈ మాసంలో ప్రతిరోజు ఉదయం, సాయంత్రం దీపారాధన చేయడం వల్ల దీర్ఘ సుమంగళి ప్రాప్తంతో పాటు అష్ట ఐశ్వర్యాలు కలుగుతాయని పెద్దల ఉవాచ. తిథిలతో కూడా సంబంధం లేకుండా అష్టమి, నవమి, అమావాస్య రోజుల్లో కూడా పూజలు, పండుగలు చేసే మాసం ఈ శ్రావణమాసం మాత్రమే.

అందుకే దీన్ని అత్యంత శుభప్రదమైన మాసంగా భావిస్తారు.ఈ శ్రావణమాసంలో శివకేశవులను నిష్టతో అత్యంత భక్తి శ్రద్ధలతో పూజిస్తారని ఆయన అన్నారు.

శ్రావణ సోమవారం, శ్రావణ మంగళవారం, శ్రావణ శుక్రవారం, శ్రావణ శనివారం ఇలా ఈ మాసంలో ప్రతిరోజు విశిష్టతతో కూడుకున్నదే.ఈ మాసంలో చేసే పూజలు విశేషమైన ఫలితాలు ఇస్తాయని భక్తుల నమ్మకం.ఈ శ్రావణమాసంలోనే వ్రతాలు, నోములు, ఉపవాసాలు పూజలు ఆచరిస్తారు.అందుకే ఈ మాసాన్ని ఆధ్యాత్మిక మాసం అని కూడా అంటారని కటుకం గణేష్ వివరించారు.అంతేకాకుండా శ్రావణమాసం మహిళలకు ఎంతో ప్రీతికరమైన పవిత్రమైన మాసం.ఎందుకంటే మహిళలు చేసే వ్రతాలు ఈ నెలలో ఎక్కువగా ఉంటాయి. అందుకే ఈ నెలను వ్రతాల మాసం అని, సౌభాగ్యాన్ని అందించే మాసమని పెద్దలు చెబుతారని కటుకం గణేష్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గణేశ నవదుర్గా మండలి అధ్యక్షులు కటుకం గణేష్, ఉపాధ్యక్షులు ఎలిగేటి సుమన్, ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్, సహాయ కార్యదర్శి మామిడిపల్లి రమేష్, కోశాధికారి అదువాల ప్రభాకర్, గజ్జల శంకర్, గాజుల రమేష్, చింతకింది సత్యనారాయణ, ముల్క గంగాధర్ కార్తీక్, అర్చకులు శివ, అధిక సంఖ్యలో మహిళా భక్తులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో 79వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు





**ఓర్వకల్లు ప్రతినిధి, ఆగస్టు 15, (రిపబ్లిక్ న్యూస్)**

ఓర్వకల్లు మండలం శకునాల గ్రామంలో ఆగస్టు 15 తేదీ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో ఉపాధ్యాయులు కే సునీత పాఠశాల ఉపాధ్యక్షులు గ్రామ ఎంపీటీసీ ప్రవీణ్ కుమార్ రెడ్డి పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గొల్ల మదన మోహను, సోలారుగ్రీనుకో తరపున సింహాచలం సిద్దు, శివ ప్రసాద్, పాఠశాల పూర్వ విద్యార్థులు హాజరయ్యారు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులను ఉద్దేశించి భారత స్వాతంత్ర్యం పోరాటం గురించి, స్వాతంత్రంసమరయోధులు చేసిన త్యాగాల గురించి ప్రసంగించారు వారు విద్యార్థులు ఉన్నత చదువులు చదివి గొప్ప ప్రయోజకులు కావాలని ఆశీర్వదించారు, గత విద్యార్థులు-2024-2025 పదవ తరగతిలో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు గ్రీన్కో సంస్థ తరపున 5000 ,రూపాయలు ప్రతి విద్యార్థికి నగదు రూపంలో పరిష్కరించారు, ఉమా మహేశ్వరయ్య ,పాఠశాల ఉపాధ్యాయులు, కానుగల చిన్నయ్య మీరు కూడా ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాల్లో ఉత్తీర్ణమైన విద్యార్థులకు నగదు రూపంలో విద్యార్థులకు బహిష్కరించి ప్రస్తుతం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్ఫూర్తినిచ్చారు పాఠశాల పూర్వ విద్యార్థులు అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందించారు, ఈ కార్యక్రమంలో విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శన పిరమిడ్ విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి

# సంఘటితం, ఐకమత్యం తోనే జర్నలిస్టుల సమస్యలకు పరిష్కారం

## - టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాసరావు - జిల్లా కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**జగిత్యాల ఆగస్టు 15( రిపబ్లిక్ న్యూస్)**

జర్నలిస్టులంతా ఐకమత్యంగా, సంఘటితంగా ఉంటేనే సమస్యలు పరిష్కారమవుతాయని టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాసరావు పేర్కొన్నారు. 79 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రం ధరూర్ క్యాంపులో గల టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ చేశారు . ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ బ్రిటిష్ వారి పాలన నుండి దేశ విముక్తి కోసం ఆనాడు ఎందరో మహానుబావులు ఐకమత్యంగా పోరాడటం, ప్రాణత్యాగాలకు సైతం వెనుకాడకపోవడం వల్లనే మన దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. అదేవిధంగా జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఐకమత్యంగా కలిసి కట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణ చారి,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగుల గోపాల చారి, దాడుల కమిటీ సభ్యులు ఆదిల్, జిల్లా ఉపాధ్యక్షులు గడ్డల హరికృష్ణ, హైదర్ అలీ, కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్, సహాయ కార్యదర్శులు గుర్రం చంద్రశేఖర్, కోరేపు రాజ్ కుమార్, చింత నరేష్, కార్యవర్గ సభ్యులు మనోజ్ కుమార్, శ్రీకాంత్, జమీర్ అలీ, తాండ్ర శంకర్ గౌడ్, సీనియర్ పాత్రికేయులు బొడ్డుపల్లి అంజయ్య, కొడిపెల్లి పురుషోత్తం రెడ్డి, అలిషెట్టి మదన్ మోహన్, కమలాకర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, ఆరీఫ్, ఎల్లాల రాజేందర్ రెడ్డి, దేవేందర్, సిరిసిల్ల రాజేందర్ శర్మ, సత్యనారాయణ, తోట హన్మంతు పటేల్, బైరీ రాజేష్, నారాయణ రెడ్డి, ఆనంద్, మారుతి, గంగాధర్, ఎండి జహీరొద్దీన్, షఫీ, ఫజల్, ఇక్రామొద్దీన్, సల్మాన్, సాబీర్, జిల్లా పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సుల పంపిణీ



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, ధర్మారం ఆగష్టు 15 (రిపబ్లిక్ న్యూస్)**

ధర్మారం మండలం మల్లాపూర్ గ్రామపంచాయితీ పరిధిలోని ప్రాథమిక పాఠశాల ప్రకాష్ నగర్ లో స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో దాతలు గాజంగి జ్యోతి రవీందర్ గార్లు తొమ్మిది వేల రూపాయల విలువైన 22 జతల స్పోర్ట్స్ డ్రెస్సులను మండల విద్యాధికారి పోతు ప్రభాకర్ చేతుల మీదుగా శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు దాతలు ముందుకు వచ్చి డ్రెస్సులు అందివ్వటం అభినందనీయమన్నారు. దాతలను శాలువా, మెమోంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిదురాల భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయులు స్వరూప, కృష్ణహరి, దాతలు గాజంగి జ్యోతి, రవీందర్, అంగన్వాడీ టీచర్ విజయనిర్మల, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# నిజాం యూత్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 15 (రిపబ్లిక్ న్యూస్)** కోరుట్ల పట్టణంలో నిజాం యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 79,వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం యూత్ సభ్యులు, యూత్ అధ్యక్షులు అతిఫ్ అస్లాం జాతీయ జెండా ఆవిష్కరణ చేపట్టారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అతిఫ్ అస్లాం మాట్లాడుతూ ఎందరో త్యాగదనుల బలిదానం వల్లనే మనకు ఈ స్వాతంత్రం సిద్ధించిందని, కావున ప్రతి ఒక్కరు ఆ త్యాగధనుల అడుగుజాడల్లో నడిచి దేశానికి సేవ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ సలీమ్ ఫారోకీ, మిట్టపల్లి రమణ, సుజాయిత్ అలీ, రియాజ్, ఇమ్రాన్, ఇర్ఫాన్, జుబైర్, ఖాలీద్, అబిద్ తదితరులు పాల్గొన్నారు.

# ఈర్నపాడులో డ్రైనేజీ అడ్డంకుల తొలగింపు



**బండి ఆత్మకూరు, ఆగస్టు 15, (రిపబ్లిక్ న్యూస్)** – మండలంలోని ఈర్నపాడు గ్రామంలో మురుగునీటి కాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారంతో పాటు అడ్డంకులను తొలగించారు. ఏ.కోడూరు నుండి ఓంకారం వెళ్లే ప్రధాన రహదారిలో వర్షపు నీరు ప్రవహించి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో గ్రామ సర్పంచ్ వెంకట లక్ష్మమ్మ, పంచాయతీ కార్యదర్శి సుజాతలు శుక్రవారం జేసీబి సాయంతో డ్రైనేజీకి అడ్డంకులుగా ఉన్న పైపులను గృహ యజమానులతో చర్చించి పోలీసు బందోబస్తు నడుమ తొలగించడం జరిగింది.వర్షపు నీరు డ్రైనేజీ కాలువల మీదుగా ప్రవహించే విధంగా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. సుదీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న ఈ రోడ్డును గ్రామ పెద్దల సహకారంతో పూర్తి చేయడం జరిగిందని పంచాయతీ సెక్రెటరీ తెలిపారు.ప్రజలందరి సహకారంతో గ్రామంలో ఇలాంటి సమస్యలకు పరిష్కారం చూపుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పిట్టం రామకృష్ణారెడ్డి,బండి శ్రీనివాసులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

## అలరించిన చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, ధర్మారం ఆగస్టు 15 (రిపబ్లిక్ న్యూస్)** ధర్మారం మండల వ్యాప్తంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి పత్తిపాక ప్రాథమిక పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతుల్ని అలరించాయి. పలు దేశభక్తి గీతాల పైన విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు కార్యక్రమానికి హాజరైన విద్యార్థుల తల్లిదండ్రుల్ని, ప్రజాప్రతినిధులను, అధికారులను అబ్బురపరిచాయి.విద్యార్థుల ఉపన్యాసాలు, దేశభక్తి పాటలు ఆకట్టుకున్నాయి వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు బహుమతులను అతిథులనుండి అందుకొని ఆనందం వ్యక్తం చేశారు తహసీల్దార్ కార్యాలయంలో ఇంచార్జ్ తహసీల్దార్, ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడివో ప్రవీణ్ మండల విద్యాలయంలో ఎంఈఓ ప్రభాకర్ పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ ప్రవీణ్ వ్యవసాయ మార్కెట్ ఆవరణలో చైర్మన్ రూప్లా నాయక్ కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి,టిడిపి ఆధ్వర్యంలో ఆయా పార్టీల అధ్యక్షులు జెండా ను ఎగురావేశారు పత్తిపాక పాఠశాల లో ప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్న జెండాను ఆవిష్కరించారు తల్లిదండ్రులు, విద్యార్థులు అధికారులు పాల్గొన్నారు.

# నిర్మల్ జిల్లా ఉత్తమ అధికారిగా గట్టు రాజనర్సయ్య



**రాయికల్ పట్టణం. ఆగస్ట్ 15. ( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం కు చెందిన శ్రీ గట్టు రాజనర్సయ్య నిర్మల్ జిల్లాలో చాపల పెంపక అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ గట్టు రాజనర్సయ్య జిల్లా ఉత్తమ అధికారిగా ఎంపికయ్యారు 79 స్వతంత్ర వేడుకలలో ఉత్తమ జిల్లా అధికారిగా ప్రశంసా పత్రాన్ని స్టేట్ ఫైనాంస్ కమిషన్ చైర్మేన్ సిరిసిల్ల రాజయ్య మరియు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా తీసుకున్నందుకు రాజనర్సయ్య నూ రాయికలు చెందిన మాజీ సర్పంచ్ ఎద్దండి భూమిరెడ్డి మాజీ సింగల్ విండో అధ్యక్షులు గన్నవరం ప్రభాకర్ పరిగెల రవీందర్ రెడ్డి మైనార్టీ నాయకులు మహమ్మద్ షంషేర్. సులకంటి రాజిరెడ్డి.గట్టు వెంకట నరసయ్య.లక్ష్మీ నరసయ్య.తిరుమల. శాంతారాం. నిరంజన్.నరేష్. గంగాధర్. ప్రశాంతి. మామిళ్ల గోపాల్.శ్రీనివస్.ఆన గళ్ళ రాములు బత్తిని బాబు గౌడ్. బొద్దుల శివకుమార్. రాజేష్. అభినందనలు తెలిపారు

# శాంతిపురం మండలం నందు ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ ఉత్సవాలు







**శాంతిపురం (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 15)**శాంతిపురం మండలం శాంతిపురం లోని శ్రీ వివేకానంద ఇంగ్లీష్ మీడియం స్కూల్ వారు తమ పిల్లలతో స్వతంత్ర దినోత్సవాన్ని చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది పిల్లలను దేశం కోసం పోరాడినటువంటి స్వాతంత్రం కోసం ప్రాణాలకు తెగించి పోరాడినటువంటి ఉద్యమకారుల వేశదరలై వారి యొక్క చిత్రపటాలను చేత పట్టి శాంతిపురం టౌన్ నందు పెద్దగా ర్యాలీ నిర్వహించారు పిల్లలతో దేశం యొక్క భక్తి పాటలు కు డాన్స్ వేస్తూ రాలిని ఉత్సాహంగా కొనసాగించారు చూసిన ప్రజలు చాలా సంతోషంతో ప్రతి ఒక్కరిని అభినందించడం జరిగింది ఈ కార్యక్రమంలో వివేకానంద స్కూల్ ఉపాధ్యాయుల బృందం అందరూ పాల్గొనడం జరిగింది

# మన ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

## జెండా ఆవిష్కరించిన కాంగ్రెస్ నాయకులు జువ్వాడి నర్సింగరావు



**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 15 (రిపబ్లిక్ న్యూస్)** ఎందరో మహానుభావులు దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మన ప్రెస్ క్లబ్ కోరుట్ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్ కుమార్, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మానుక ప్రవీణ్ కుమార్, తెలంగాణ స్టేట్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు టైగర్ అలీ నవాబ్, హాజరయ్యారు. కాంగ్రెస్ జువ్వాడి నరసింగరావు జెండా ఆవిష్కరణ చేసి మన ప్రెస్ క్లబ్ పాత్రికేయులకు 79 వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జాతీయ గీతాలాపన చేసి, ప్రభుత్వ గడి పాఠశాల చిన్నారులకు జువ్వాడి నరసింగ రావు మన ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ఉరుమడ్ల శ్రీనివాస్, కత్తిరాజ్ శంకర్ లు బహుమతి ప్రధానం చేశారు. అనంతరం పిలవగానే వచ్చిన నాయకులకు పాత్రికేయులకు ఆత్మీయులు అందరికీ మన ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మిఠాయిలు తినిపించి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి ఆకుల మల్లికార్జున్, సీనియర్ పాత్రికేయులు గోడికే రాజు, చవుల నవీన్, వంగ ప్రభాకర్, మిట్టపల్లి వెంకటరమణ, మా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చిలువేరి లక్ష్మీరాజమ్, ప్రధాన కార్యదర్శి పెడిమల్ల రాజు, అలీ, మన ప్రెస్ క్లబ్ సలహాదారులు శోభన్ రావు, ఉపాధ్యక్షులు సైదు గంగాధర్, గిన్నెల శ్రీకాంత్, బద్రి సుజన్ కుమార్, బచ్చు వంశీకృష్ణ, వనతరపుల సంజీవ్, చిట్యాల గంగాధర్, జంగిలి గంగ నరసయ్య, జాగిలం కరుణాకర్, దయామదన్, రాధాకృష్ణ, గుడిసె కోటేష్, కట్టెకోల సురేష్, కోడూరి ప్రేమ్, వెంకట్ రెడ్డి భార్గవ్, శేఖర్, పోలీస్ నజర్ న్యూస్ సీఈఓ షేక్ రహీమ్ పర్వేజ్ తదితరులున్నారు.

# ప్రతీ ఇంటా జాతీయ జెండా ఎగరాలి

## - దుర్గం అశోక్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి



**చెన్నూర్, ఆగష్టు 15. (ప్రజా రిపబ్లిక్ న్యూస్) :** భారతదేశ ఖ్యాతిని ప్రపంచం అంతా చాటి చెప్పేలా ప్రతీ ఒక్కరూ భాధ్యతగా వారి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలని బీజేపీ మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్ అన్నారు. ఈ సందర్భంగా కోటపల్లి మండల పరిధిలోని సర్వాయిపేట, ఎసన్వాయి, ఎడగట్ట మీదుగా పారుపల్లి గ్రామం వరకు బీజేపీ కోటపల్లి మండల నాయకుడు పెద్దింటి పున్నం అధ్యక్షతన నిర్వహించిన బైక్ ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. అనంతరం అశోక్ మాట్లాడుతూ, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల పాలనలో నేటికీ మారుమూల గ్రామాలు అభివృద్ధికి దూరంగానే ఉన్నాయని, రానున్న ప్రాంతీయ ఎన్నికల్లో ప్రజలు తమ నాయకులను ఒక్క అవకాశం ఇస్తే దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రతీ ఇంట్లో ఎగిరే జెండా వలే దేశంలో ప్రవేశ పెట్టిన అభివృద్ధి పథకాలను చేరేలా కృషి చేస్తామన్నారు. కావున రానున్న ప్రాంతీయ ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి ప్రజలను దోచుకునే నాయకులకు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదనే విషయాన్ని గ్రహించి బీజేపీ పార్టీకి మద్దతుగా నిలవాలని దుర్గం అశోక్ కోరారు.

# జాతీయ జెండాను అవమానించిన పశువైద్యశాల అధికారులు

## నేను జాతీయ జెండా ఎగురవేయను




**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, ఆగస్టు15 (రిపబ్లిక్ న్యూస్)** ఎన్టీఆర్ జిల్లా జిల్లా నందిగామ నియోజకవర్గంతో పాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. కాని మాగల్లు పశు వైద్యశాల కార్యాలయం ముందు జెండా ఎగురవేయకపోవటంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మాగల్లు పశు వైద్యశాలలో జండా ఎగర వేయడంలో ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శించారు. మాగల్లు ప్రజలు పలువురు జెండాను అవమానిం చారని పేర్కొన్నారు. ఉదయం నుంచి సాయంత్రం అయినా ఏ ఒక్క అధికారి వచ్చి కూడా జెండాను ఎగరవేయకుండా అవమానించారని మాగల్లు ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు.

# వాడ వాడల మువ్వన్నెల జెండాలు రెపరెపలు



జాతీయ జెండా ఎగర వేస్తున్న తహశీల్దార్ పద్మావతి



జాతీయ జెండా ఆవిష్కరణ చేస్తున్న ఎంపీపీ దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి.

**బండి ఆత్మకూరు, ఆగస్టు 15, (రిపబ్లిక్ న్యూస్ )-.** బండి ఆత్మకూరు మండలంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.శుక్రవారం 79 వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలో తహాసిల్దార్ కార్యాలయంలో తహాసిల్దార్ పద్మావతి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి, మోడల్ స్కూల్లో పేరెంట్స్ కమిటీ చైర్మన్ అకుమల్ల రమేష్, పోలీస్ స్టేషన్లో ఎస్సై జగన్మోహన్ లు జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది. అదే విధంగా మండలంలోని ప్రాథమిక పాఠశాలలు జిల్లా పరిషత్ పాఠశాలలో ఆయా పేరెంట్స్ కమిటీ చైర్మన్లు జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది. 79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని గురించి దేశభక్తుల త్యాగాలతో ప్రస్తుతం మనం స్వేచ్ఛగా జీవిస్తున్నామని అంటే ఎంతో మంది త్యాగజనుల నిస్వార్థ సేవలు వల్ల మనము స్వాతంత్రం పొంది జీవిస్తున్నామని తెలిపారు. 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మండలంలో ఉత్తమ సేవలు అందించిన అధికారులకు జిల్లా కలెక్టర్ రాజకుమారి, రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి చేతుల మీదుగా అవార్డులు ప్రదానం చేశారు.ఇందులో బండి ఆత్మకూరు మండలం లోని పలువురు అధికారులు ప్రశంసా పత్రాలు అందుకోవడం పట్ల మండలంలోనీ అధికార యంత్రాంగం,మండల ప్రజలు, రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఉత్తమ సేవా అవార్డులు పొందిన అధికారుల వివరాలు ఈ విధంగా ఉన్నాయి మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ ,మండల డిప్యూటీ తహాసిల్దార్ గురునాథం,మండల ఏఎస్ఓ అరుణాదేవి , ఏఎన్ఎం దుర్గమ్మ, ఉపాధి హామీ ఏపీవో వసుధ, ఫీల్డ్ అసిస్టెంట్ నాగ రాజులు డ్వామా పీడీ చేతుల మీదుగా ఉత్తమ సేవా అవార్డులు అందుకోవడం జరిగింది. పలువురు అధికారులకు ఉత్తమ సేవా అవార్డులు రావడం పట్ల మండలంలోని అధికారులు ప్రజాప్రతినిధులు వర్షం వ్యక్తం చేశారు.

# స్వాతంత్ర్య వేడుకలు వైభవంగా

## జాతీయ పథకాన్ని ఆవిష్కరించిన జిఎంఆర్ టీం




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 16రిపబ్లిక్ న్యూస్** నారాయణఖేడ్ పట్టణంలోని జిఎంఆర్ ఆఫీస్లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ పథకాన్ని ఆవిష్కరించి, జెండా ఆవిష్కరణతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఈ వేడుకల్లో కంగ్టి మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గంగారం,నాగల్గిదా మండల తాజా మాజీ వైస్ ఎంపీపీ పండరి యాదవ్, సీతారాం తండా తాజా మాజీ సర్పంచ్ రాజు నాయక్, తాజా మాజీ సర్పంచ్ పుండ్లిక్,4వ వార్డ్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్, 8వ వార్డ్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తుకారం, జిఎంఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు హర్షవర్ధన్ రెడ్డి, జనార్ధన్, శ్రీనివాస్ సాగర్,అభి పవర్ తదితరులు పాల్గొని స్వాతంత్ర్య స్ఫూర్తిని నింపారు.

# ఉత్తమ ఎంపిడిఓ అవార్డు అందుకున్న రాజేంద్ర బాలాజీ



**బైరెడ్డిపల్లి మండల ప్రతినిధి,ఆగస్టు 15 రిపబ్లిక్ న్యూస్!** బైరెడ్డి పల్లి మండల ఎంపిడిఓ రాజేంద్ర బాలాజీ ఆయన చేసిన సేవలు విధి నిర్వహణలో తను నియమ నిబద్ధతో అంకిత భావంతో, ఉత్తమ పనితీరు ఆధారంగా ఉత్తమ ఎంపిడిఓ అవార్డుకు ఎంపికైనారు. చిత్తూరు జిల్లాలో ఈ రోజు జరిగిన స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలో భాగంగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్,మంత్రి సత్యకుమార్ మరియు చిత్తూరు ఎంఎల్ఏ గురజాల జగన్మోహన్ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు.మండల ప్రజలు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఉత్తమ పురస్కారం అందుకున్న మండల పరిషత్ అభివృద్ధి అధికారి, ఎం శ్రీనివాసులు



**ఓర్వకల్లు ప్రతినిధి, ఆగస్టు 15, (రిపబ్లిక్ న్యూస్)** ఓర్వకల్లు మండలం నందు 79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద లక్ష సాధనలో విశిష్ట సేవలు అందించినటువంటి మండల పరిషత్ అభివృద్ధి అధికారి, ఎం శ్రీనివాసులు వారి ఉత్తమ పురస్కారం ప్రదానం జరిగింది

# 79 స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కర్ నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి












**.సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 16రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గం
నారాయణాఖేడ్ మున్సిపల్ పట్టణం లోని పలు కార్యాలయాలలో పట్టణం లోనిపలు ప్రాంతాలలో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం లో పాల్గొని ప్రతి సంవత్సరం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వహించి స్వతంత్ర వేడుకలు జీవన్ ఫంక్షన్ హాల్ లో పాల్గొన్న జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షేట్కర్ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ ముందుగా నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రజలకు 79 వ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం మున్సిపల్ పట్టణంలోని పలు పాఠశాల యొక్క విద్యార్థులు మరియు విద్యార్థినిలు నృత్య ప్రదర్శనను ప్రదర్శించారు ఈ ప్రదర్శనలో విజేతలుగా నిలిచిన పాఠశాల యొక్క బృందానికి మరియు విద్యార్థులకు ఎమ్మెల్యే బహుమతులను ప్రధానం చేశారు పలు ప్రభుత్వ అధికారులకు ఎమ్మెల్యే గారు శాలువాతో సన్మానం చేయడం జరిగింది

ఈ కార్యక్రమంలో వారితోపాటు నియోజకవర్గానికి సంబంధించిన ప్రభుత్వ ఉన్నతాధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి

### జాతీయ పతాకాన్ని ఎగురవేసిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల, ఆగస్టు 15( రిపబ్లిక్ న్యూస్):-**
దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. గురువారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా కలెక్టరేట్ లో జాతీయ పతాకాన్ని ఎగురవేసి సాయుధ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, డిఆర్ఓ రామునాయక్, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ....స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు తమ ప్రాణాలను పణంగా పెట్టారని వారి త్యాగ ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యమన్నారు. మనమందరం వారిని ఆదర్శంగా తీసుకొని వారి ఆశయ సాధనకు ముందుకు వెళ్లాలన్నారు.అధికారులు అందరూ సమన్వయంతో పని చేసి జిల్లాను అభివృద్ధి పదంలో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలన్నారు.
నిర్వాహకులను అభినందించిన జిల్లా కలెక్టర్తక్కువ సమయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు సంబంధించిన అన్ని కార్యక్రమాలను ఏర్పాటు చేసినందుకు కాంట్రాక్టర్ కళాంజలి రమేష్ ను జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ వేడుకల అనంతరం ప్రత్యేకంగా అభినందించారు

## అవయవదానం చేసిన మొట్టమొదటి మహిళా బొప్పన సుజాతకు స్మారక ప్రశంసా పత్రం అందజేసిన మంత్రి, కలెక్టర్



**నంద్యాల ఆగస్టు 15 (రిపబ్లిక్ న్యూస్) :** 79వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయులను స్మరిస్తూ విశిష్ట సేవలు అందజేసిన వారికి ప్రశంస పత్రాలు అందజేయడంలో భాగంగా నంద్యాల ప్రభుత్వ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లాలోనే అవయవదానం చేసిన మొట్టమొదటి మహిళ బొప్పన సుజాత సేవలను స్మరిస్తూ జిల్లా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి జిల్లా కలెక్టర్ రాజకుమారి గన్య సుజాత తల్లిదండ్రులకు కమెండేషన్ సర్టిఫికెట్ను అందజేశారు ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ప్రతినిధులు దస్తగిరి పర్ల నాగేశ్వరరావు ఉస్మాన్ భాష మద్దిలేటి డిఎఫ్ఓ అబ్దుల్ సమీ సుజాత తల్లిదండ్రులు పుల్లమ్మ నాగేంద్ర గౌడ్ సోదరుడు సునీల్ సోదరి విజయ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఏడు మంది జీవితాలలో వెలుగు నింపిన సుజాత అవయవదానానికి సహకరించిన వారి కుటుంబ సభ్యులకు రెడ్ క్రాస్ వారు ధన్యవాదాలు తెలియజేశారు

## జండా ఆవిష్కరణలో అపశృతి...

### జెండా మధ్యలోనే జెండా వందనం నిర్వహించిన్న ప్రిన్సిపల్...



**బనగానపల్లె ఆగస్టు 15 రిపబ్లిక్ న్యూస్**
నంద్యాల జిల్లా బనగానపల్లె పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ జెండా ఆవిష్కరణలో అపశృతి చోటుచేసుకుంది.నేడు ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా కళాశాలలో జాతీయ జెండా ఎగురవేసే క్రమంలో మధ్యలోనే ఎగురవేశారు.అక్కడే ఉన్న అధ్యాపకులు గమనించి చెప్పడంతో మళ్ళీ పైకి లాగి ఆవిష్కరించారుజాతీయ జెండా ఆవిష్కరణలో నిర్లక్ష్యం ఉన్న ప్రిన్సిపాల్ లలిత పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి

## రక్తదాన శిబిరానికి విశేష స్పందన

### - ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ లలిత





**బనగానపల్లె ఆగస్టు 15 రిపబ్లిక్ న్యూస్**
స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని యూత్ బ్లడ్ గ్రూప్ సహకారంతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల బనగానపల్లె యందు తలసేమియా వ్యాధిగ్రస్తుల కొరకు రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. రక్తదాన శిబిరాన్ని కళాశాల ప్రిన్సిపాల్ లలిత ప్రారంభించారు. ప్రిన్సిపాల్ లలిత పిలుపుమేరకు ఈ కార్యక్రమంలో 60 మంది యువత విద్యార్థులు పాల్గొని రక్త దానం చేశారు. ఈ కార్యక్రమం విజయవంతం చేసినందుకు ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు యూత్ బ్లడ్ గ్రూప్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బాబునాథ్ , బడే సాహెబ్ ,వసుంధరమ్మ , ఉమామహేశ్వర్ రెడ్డి , రామకృష్ణ , కౌశల్యాదేవి సూర్యనారాయణ సుధాకర్ రెడ్డి, నీతమ్మ , రవి, వరలక్ష్మి , ఆంజనేయులు మరియు విద్యార్థులు అందరూ పాల్గొన్నారు .

# హస్తం గూటికి బీఆర్ఎస్ నేతలు

### - ఫలించిన మంత్రి వివేక్ వెంకటస్వామి ప్రయత్నం

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 15. (ప్రజా రిపబ్లిక్ న్యూస్) :**
స్థానిక ఎన్నికలే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసుకోవాలనే మంత్రి గడ్డం వివేక్ వివేక్ వెంకటస్వామి ప్రయత్నం ఫలించింది. గత కొంతకాలంగా ప్రతిపక్ష నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు గానూ గేట్లు తెరవగా, శుక్రవారం రోజున చెన్నూరు పట్టణానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ గూటికి చేరారు. చెన్నూరు మాజీ సర్పంచ్ సాధనబోయిన కృష్ణ, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నవాజోద్దీన్, మాజీ కౌన్సిలర్ తుమ్మ రమేష్, యువ నాయకుడు కారెంగుల శ్రావణ్ వారి అనుచర వర్గాలతో కలిసి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోగా, చెన్నూరు క్యాంపు కార్యాలయంలో మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ... నిష్పక్షపాతంగా ప్రజాసేవ చేయాలనుకునే ప్రతి ఒక్కరినీ పార్టీలోకి తీసుకుంటామని, నియోజకవర్గంలో అక్రమాలకు తావు లేకుండా అన్ని వర్గాల ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యమని మంత్రి గడ్డం వివేక్ పేర్కొన్నారు.



## ఎందరో పోరాడి గెలిచినా త్యాగ ఫలం, నేటికి 79వ స్వాతంత్ర్య దినోత్సవం

### జాతీయ జెండాను ఎగరవేసిన ఎస్సై, ఎంపీడీవో, ఎమ్మార్వో







**రామసముద్రం (రిపబ్లిక్ న్యూస్) ఆగస్టు 15**
బ్రిటిష్ పాలన కి వ్యతిరేకం గా పోరాడి గెలిచి భారతదేశానికి,ప్రజలకు పూర్తి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టిన సమరయోధుల చిత్రపటాలకు పూలమాలవేసి పూజలు చేసి వారి గురించి విద్యార్థులకు తెలియజేశారు.మండల పరిధిలోని గ్రామాలలో వివిధ ప్రభుత్వ కార్యాలయాలు,స్కూల్స్, ప్రైవేటు సంస్థలు ఆధ్వర్యంలో శు క్రవారం 79వ భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.వివిధ హెూదాలో ఉన్న అధికారులు,రాజకీయ నాయకులు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహానీయులు త్యాగాలను మరువలేము అని ఎందరో మహనీయుల త్యాగ ఫలంతో స్వాతంత్ర్యం సిద్ధించి స్వేచ్ఛాయుత వాతావరణంలో ఉన్నామని పేర్కొన్నారు. అలాగే ఆయా కార్యాలయం వద్ద త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి,ఉత్తమ విద్యార్థులకు స్వీట్లు,ప్రశంస పత్రాలు అందించి వ్యాసరచనలు రాసిన వారికి బహుమతులు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలను రంగురంగుల జెండాలతో శోభాయమానంగా తీర్చిదిద్దుకున్నారు.జాతీయ గీతాన్ని ఆలపించి త్రివర్ణ పథకానికి గౌరవ వందనం చేశారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం మండల ఎంపిడిఓ కార్యాలయ అవరణలో ఎంపిడిఓ గపూర్,ఎంపిపి కుసుమ కుమారి,వైస్ ఎంపిపి రమణా రెడ్డి,తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో తహసశీల్దార్ మహ్మద్ అజారుద్దీన్,ఆర్ ఐ వసీం,రెడ్డెప్ప వి ఆర్ ఓ లు,ఎంఈవో హేమలత,ఏపీమోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మునిస్వామినాయక్,స్కూల్ చైర్మన్ బాలాజీ అరికెల రామాంజులు జెడ్పిహెచ్ఎస్ పాఠశాలల్లో చిట్టిబాబు, వెంకట రమణరెడ్డి,స్కూల్ చైర్మన్ కృష్ణప్ప,ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ చిట్టి బాబు, స్కూల్ చైర్మన్ చాంద్ బాష,పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్ ఐ.డి రమేష్ బాబు,తూర్పు పాఠశాలలో హెచ్ ఎం హేమలత, మోడరన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ హెడ్ మాస్టర్ యు వి ఉషా విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏ ఈ మస్తాన్ గవర్నమెంట్ హాస్పిటల్ లో డాక్టర్ ప్రత్యూష,నర్సులు, ఆశా వర్కర్లు సచివాలయ సిబ్బంది జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.అలాగే మండలం చెందిన కోలా హరినాథ్,పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో వచ్చిన ప్రథమ,ద్వితీయ స్థానాల విద్యార్తులకు 16 మంది విద్యార్థులకు 2000-1500 చొప్పున ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. రిటైర్డ్ వి ఆర్ ఓ గండ్రాజు పల్లె ముని వెంకటరమణ స్వామి మట్లవారిపల్లె జడ్పీ హైస్కూల్ లో అభ్యసించిన ప్రథమ,ద్వితీయ పదవ తరగతి ఫలితాలు సాధించిన విద్యార్థులకు 5000-3000చొప్పవ ప్రోత్సాహకాలు అందించారు.

# ప్లాస్టిక్ రహిత సమాజం నిర్మిద్దాం....

### మదనపల్లె సమీపంలోని చంద్రమాకులపల్లె గ్రామంలో ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల %చీూ% యూనిట్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ ఫ్రీ క్యాంపెయిన్....




**మదనపల్లి (రిపబ్లిక్ న్యూస్) ఆగస్టు 15**
విద్యార్థులు గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి ప్లాస్టిక్ వాడకాన్ని మానుకోవాలని అవగాహన కల్పించారు."ప్లాస్టిక్‌కు నో %-% పర్యావరణానికి యెస్", "శుభ్ర గ్రామం %-% ఆరోగ్య భవిష్యత్తు" వంటి నినాదాలతో ప్రజల్లో చైతన్యం పెంచారు.తరువాత విద్యార్థులు గ్రామంలో చెల్లాచెదురుగా ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, విద్యార్థులు, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు కలిసి ప్లాస్టిక్ రహిత జీవన విధానాన్ని అనుసరిస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగ రెడ్డి,ప్రిన్సిపాల్ డాక్టర్. పి.రాయుడు పాల్గొని విద్యార్థుల సేవా కార్యక్రమాన్ని అభినందించారు. ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ అధికారి వై అరుణ్ కుమార్ రెడ్డి,ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే హానులను వివరిస్తూ,పర్యావరణహిత ప్రత్యామ్నాయాలను ఉపయోగించమని సూచించారు.గ్రామ పెద్దలు మరియు ప్రజలు ఈ కార్యక్రమాన్ని అభినందించి, ప్లాస్టిక్ రహిత గ్రామంగా మారేందుకు సహకరించేందుకు మాటిచ్చారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకుడు బి.దర్శన్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు...

## గౌడ సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 15 ( రిపబ్లిక్ న్యూస్)**



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రం లోని గౌడ సంఘం కార్యాలయంలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా గౌడ సంఘం అధ్యక్షులు గుండ గంగాధర్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించి, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం గంగాధర్ గౌడ్ మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న మహానీయుల త్యాగాలను స్మరించుకుంటూ, నేటి తరాల వారు బాధ్యతగా దేశభక్తితో ముందుకు సాగాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు గుండ సాయిలు గౌడ్, లక్ష్మిరాజం గౌడ్, పల్లె యాదగిరి గౌడ్, కొండ రాంచంద్రం గౌడ్, ముద్దం లచ్చన్న గౌడ్, మునిగాల స్వామి గౌడ్, చింతల కోట మల్లేష్ గౌడ్ లతోపాటు గౌడ సంఘం యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## డీఎస్పీ కార్యాలయంలో 79 వ భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.





**మెట్టుపల్లి ఆగస్టు 15: (రిపబ్లిక్ న్యూస్)**



జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని డిఎస్పీ కార్యాలయంలో 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు డిఎస్పి ఏ రాములు జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా డిఎస్పి రాములు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు స్వతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు ప్రతి ఒక్కరిలో దేశభక్తి కలిగి ఉండాలని స్వతంత్ర సమరయోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని యువత సన్మార్గంలో నడవాలని కోరారు విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు పంపిణీ చేశారు కార్యక్రమంలో సీఐ ఎస్సై ఏఎస్ఐ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## స్వాతంత్ర 79 వ దినోత్సవం





**ఓర్వకల్లు ప్రతినిధి, ఆగస్టు 15, (రిపబ్లిక్ న్యూస్)** ఓర్వకల్లు మండల పరిధిలో పంచాయతీ కార్యదర్శులుగా పని చేయుచున్న శ్రీమతి బస్సు బషీరు నుంచి బి ఎల్ సురేష్ కుమార్, గార్లకు కూడా గ్రామపంచాయతీ అభివృద్ధి పనులలో విశిష్ట సేవలందించినందుకు గాను వారికి 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పురస్కారాలు అందజేయడం జరిగింది

## నారాయణఖేడ్ నియోజకవర్గం లో స్థానిక సంస్థల ఎన్నికల ముందు కాంగ్రెస్ కు బిగ్ షాక్..

### మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్ష పదవికి రాజీనామా చేసిన ఆవుసుల భవాని..

### కాంగ్రెస్ లో మహిళలకు గుర్తింపు లేదు ..




**.సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 16రిపబ్లిక్ న్యూస్** నారాయణఖేడ్ నియోజకవర్గం పెద్ద శంకరంపేట్ కేంద్రంలోస్థానిక సంస్థల ఎన్నికల ముందు కాంగ్రెస్ కు షాక్ తగిలింది.. మెదక్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి అవుసుల భవాని రాజీనామా చేసింది.. శుక్రవారం పెద్ద శంకరంపేట లో ఉన్న మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించింది.. సమావేశంలో మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలిగా ఎన్నికైనప్పటి నుంచి పార్టీ సరియైన గుర్తింపు ఇవ్వడం లేదని పార్టీ నిర్వహించే కార్యక్రమాలకు సమాచారం ఇవ్వకపోవడం వివక్ష కాదా అని ప్రశ్నించారు..ఎన్నికలకు ముందు ఎమ్మెల్యే సంజీవరెడ్డి, ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్ గెలుపు కోసం ఒక మహిళగా ప్రతి ఇంటికి వెళ్లి బొట్టు పెట్టి ఓట్లు అడిగానని ఆ సందర్భంలో ఎంతోమంది పెద మహిళలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చాను కాని కనీసం ఇందిరమ్మ కమిటీలో కూడా శంకరంపేట మండలంలో నా పేరు లేకపోవడం కాంగ్రెస్ పార్టీలో మహిళలకు ఏ విధమైన వివక్ష ఉందో నాయకులు నా రాజీనామాతో ఇప్పుడైనా గుర్తించా

## చౌడేపల్లి మండలంలో జాతీయ జెండా రేపరెపలాడుతుంది

**పుంగనూరు ప్రతినిధి 15 ఆగస్టు (రిపబ్లిక్ న్యూస్)**




చౌడేపల్లి మండలంలో జాతీయ జెండా రెపరెపలాడింది. అన్ని పాఠశాలలు, కళాశాలలు, దుకాణాలలో, కార్యాలయాల వద్ద స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగరేసి ఇంత మంది దేశభక్తి చాటుకున్నారు. ఉదయాన్నే తాసిల్దార్ కార్యాలయంలో పార్వతి, ఎంపీడీవో కార్యాలయంలో వైస్ఎంపీపీ సుధాకర్ రెడ్డి, ఎంపీడీవోలీల మాధవి, పోలీస్ స్టేషన్ ఎదుట ఎస్ఐ నాగేశ్వరరావు, తెలుగు కార్యాలయం వద్ద ఏపీఎం సుబ్రహ్మణ్యం తదితర కార్యాలయాలు ప్రైవేట్ సంస్థల వల్ల జాతీయ జెండా ఎగరేసి పిల్లల స్వాతంత్ర పోరాట సమయోధులకు సమాజంలో నువ్వుల సాధించాలి అన్న అంశాలపై విద్యార్థులకు తెలియజేశారు ముఖ్యంగా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు రెడ్డి ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలను నిర్వహించారు విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు.

# త్యాగధనుల నిస్వార్థ సేవకు ఫలితం భారత స్వాతంత్ర్యం

### ఎమ్మెల్యే షాజహాన్ బాషా వెల్లడి

**మదనపల్లి( రిపబ్లిక్ న్యూస్) ఆగస్టు 15**






మదనపల్లె నియోజకవర్గంలో నిర్వహించిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే షాజహాన్ బాషా...ఈ సందర్భంగా పట్టణ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.మహాత్మ గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ భాష మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం అమరులైన ఎందరో మహానుభావులను స్మరించు కోవడం ప్రతి ఒక్కరి విధి అన్నారు.ప్రతి ఒక్కరిలోనూ జాతీయ భావం పెరిగే విధంగా నడుచు కోవాలని సూచించారు.దేశం పట్ల గౌరవం,స్వాతంత్రం కోసం అమరులైన ఎందరో మహానుభావులు తలుచు కోవడం మన విధి అన్నారు. స్వాతంత్ర్య కోసం ప్రాణాలు అర్పించిన స్వాతంత్ర్య సమరయోధుల గురించి భావితరాలకు తెలియజేయడం,వారిని ఆదర్శంగా తీసుకొని దేశం కోసం పాటు పడాలని తెలియజేశారు.79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మదనపల్లె పట్టణంలో ఎంపీడీవో కార్యాలయం,మున్సిపల్ కార్యాలయం,ఉర్దూ మున్సిపల్ స్కూల్,నక్కలదిన్నె ఈద్గా,టిప్పు సుల్తాన్ మైదానం,వివేకానంద హైస్కూల్,జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి,మహిళా డిగ్రీ కళాశాల,ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాల,జూనియర్ ప్రభుత్వ కళాశాల మరియు ప్రభుత్వ బీటీ కళాశాలలో ఏర్పాటు చేసిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా పాల్గొన్నారు.

## పవిత్ర శుక్రవారం మదనపల్లె మండలం డ్రైవర్స్ కాలనీ అరాఫత్ మసీదులో ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్న మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్

**మదనపల్లి (రిపబ్లిక్ న్యూస్) ఆగస్టు 15**





ప్రతి శుక్రవారం పవిత్రతకు,ముస్లింల మత ప్రార్థనలకు ఎంతో ప్రాముఖ్యత ఇచ్చే పండుగ రోజు లాంటిదని,పండుగ రోజున ప్రార్థనలు నిర్వహించిన విధంగా ప్రతి శుక్రవారం ప్రార్థనలు చేయడం ప్రతి ముస్లిం విధానమని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు.డ్రైవర్స్ కాలనీ ముస్లింల ఆహ్వానం మేరకు మస్జిద్ ఈ అరాఫత్ లో మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పవిత్ర శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ సందర్భంగా మసీదులో ప్రార్థనలు చేయడానికి విచ్చేసిన వారందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.ముస్లింలతో కలిసి ప్రార్థనలు చేశారు.ప్రార్థనల అనంతరం స్దానిక ముస్లింలతో సమావేశమై యోగక్షేమాలను తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో నిస్సార్ అహమ్మద్ తోపాటు యూనస్,ఇర్ఫాన్,హబీబ్, అబిద్,నూర్ మొహిద్దీన్, నాసిర్,షానవాజ్,ఫక్రుద్దీన్, సాదిక్,జబివుల్లా, యాసిన్,అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణం ఘనంగా ప్రారంభం

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, ఆగస్టు15 (రిపబ్లిక్ న్యూస్)**






ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళల సాధికారత కోసం ప్రవేశపెట్టిన 'స్త్రీ శక్తి' ఉచిత బస్సు ప్రయాణం నందిగామ పట్టణంలోని కొత్త బస్టాండ్ సెంటర్లో లాంఛనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమా నికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ముఖ్య అతిథిగా హాజరై, ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మహిళలతో కలిసి ఆర్టీసీ బస్సులో నందిగామ నుండి కంచికచర్ల వరకు ప్రయాణించి, ఈ పథకం యొక్క ప్రాముఖ్యతనుఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో భాగంగా, తంగిరాల సౌమ్యమాట్లాడుతూ, "మహిళల ఆర్థిక స్వావలంబన సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ స్త్రీ శక్తి పథకం ఒక మైలురాయి. ఈ పథకం ద్వారా మహిళలు, బాలికలు ట్రాన్స్‌జెండర్లు రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చు. ఇది వారి విద్య, ఉద్యోగం వ్యాపార అవకాశాలను మెరుగు పరుస్తుంది," అని పేర్కొన్నారు.ఈ పథకం కింద, రాష్ట్రంలోని మహిళలు పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్,సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఆధార్ కార్డు, ఓటర్ ఐడీ, లేదా రేషన్ కార్డు వంటి గుర్తింపు కార్డులను చూపించి ఉచితంగా ప్రయాణించవచ్చు. ఈ సౌకర్యం కోసం ప్రభుత్వం 6,700 బస్సులను కేటాయిం చింది ఈ పథకం అమలుకు సుమారు 1,950 కోట్ల రూపాయ లను వెచ్చిస్తోంది. కార్యక్రమంలో భాగంగా తంగిరాల సౌమ్య స్థానిక మహిళలతో కలిసి బస్సులో ప్రయాణించారు, ఈ సందర్భంగా వారు మహిళలతో సంభాషించి, ఈ పథకం వారి జీవనోపాధికి ఎలా ఉపయోగ పడుతుందనే దానిపై చర్చించారు. "ఈ పథకం ద్వారా మహిళలు ఆర్థిక భారం లేకుండా తమ లక్ష్యాలను సాధించడానికి అవకాశం లభిస్తుంది. ఇది మహిళల స్వేచ్ఛ స్వాతంత్ర్యానికి ఒక గొప్ప అడుగు," అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు బచ్చుల సుబ్రహ్మణ్యం బోస్, లాల్ బహుదూర్ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోటా వీరబాబు, కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ (బాబు), మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన రాష్ట్ర మహిళా కార్యదర్శి నందిరాజు కల్పన, నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య, మహిళ వార్డు కౌన్సిలర్లు, కూటమి నేతలు, స్థానిక ఆర్టీసీ అధికారులు, ప్రజాప్రతినిధులు, అనేక మంది మహిళలు పాల్గొన్నారు. ఈ పథకం అమలుతో రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని వినియోగించుకునేందుకు ఉత్సాహంగా ఉన్నారు. ఈ సందర్భంగా, నందిగామలోని కొత్త బస్టాండ్ సెంటర్ ఉత్సవ వాతావరణంతో కళకళ లాడింది.ఈ పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి ఒక గొప్ప అడుగు వేసిందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# 79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్న చిత్తూర్ పట్టణం







**చిత్తూర్ జిల్లా ప్రతినిధి 15 ఆగస్టు ( రిపబ్లిక్ న్యూస్):** పోలీస్ గ్రౌండ్స్ : ఈ రోజు చిత్తూరు పట్టణంలోని పోలీస్ గ్రౌండ్స్ లో జరిగిన 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్య కుమార్ యాదవ్, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఐ.ఏ.ఎస్, జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ శ్రీ వి.ఎన్ మణికంఠ చందోల ఐపీఎస్, చిత్తూరు జిల్లా శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ మరియు గంగాధర నెల్లూరు నియోజకవర్గ శాసనసభ్యులు తామస్ తో పాటు ఎక్కువ సంఖ్యలో సీనియర్ ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

/పి. సి. ఆర్. కాలేజీ :చిత్తూర్ జిల్లా కేంద్రంలోని పట్టణ పి. సి. ఆర్. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు కళాశాల ప్రిన్సిపాల్ అబ్దుల్ మజీద్ ఆధ్వరియంలో నిర్వంచబడింది .ఈ కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మన దేశానికి స్వాతంత్ర సాధించిన మహనీయుల పోరాటాలను, త్యాగాలను విద్యార్థులకు తెలియజేసి, విద్యార్థులను కూడా బాగా చదువుకొని దేశానికి మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. మరియు ఈ కార్యక్రమంలో (%ణఎజుూ%)జిల్లా ఒకేషనల్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ రగుపతీ మరియు సీనియర్ అధ్యాపకులు కృష్ణ జ్యోతి పాల్గొన్నారు,ఈ కార్యక్రమం లో ప్రభుత్వ కళాశాల విద్యార్థులను దేశ భక్తులుగా తీర్చి తీద్దడంలో ప్రధాన పాత్ర వహించే నేషనల్ సర్వీస్ స్కీం ఇంచార్జి అధ్యాపకులు డాక్టర్ చిట్టిబాబు , అధ్యాపాకుల బృందం తో పాల్గొని జండా ఎగరేయ్యడంతో,జండా వందనం చేసి తమ దేశభక్తిని చాటుకున్నారు.

/ ఈ. ఎస్. ఐ. హాస్పిటల్: చిత్తూర్ పట్టణంలోని ఈ. ఎస్. ఐ హాస్పిటల్ నందు డాక్టర్ ఇలియాస్ అహ్మద్ ఆధ్వరియంలో ఘనంగా 79 స్వాతంత్ర దినోత్సవాన్ని జరుపుకున్నారు,ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ వెంకటరమణ తో బాటు హాస్పిటల్ స్టాఫ్ అందరూ పాల్గొన్నారు.